Published from Eluru PRGI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలి

ఏలూరు ELURU
సంపుటి:01 సంచిక:237 గురువారం సెప్టెంబరు 11, 2025 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :12 వెల: 3 రూ
Vol.No.01 Issue No.237 Thursday 11,September 2025 Editor: Ankireddypalle Ramamohan Reddy Pages 12 Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana







# ధృతరాష్ట్ర కౌగిలి నుంచి 2024లో విముక్తి లభించింది

**○రాయలసీమను రతనాల సీమగా మార్చడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు○గత వైసీపీ పాలనను ధృతరాష్ట్ర కౌగిలితో పోల్చిన ముఖ్యమంత్రి ○100 రోజుల పాలనలోనే కుప్పానికి కృష్ణా జలాలను అందించామని వెల్లడి ○సీమలో డిఫెన్స్, సెమీ కండక్టర్, ఏరోస్పేస్ వంటి భారీ పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళిక○ఎన్నికల్లో 45 సీట్లు గెలిపించి ప్రజలు తమపై నమ్మకం ఉంచారని వ్యాఖ్య ○ఎవరు అడ్డుపడినా రాయలసీమ అభివృద్ధి ఆగదని స్పష్టం○మనం పాలకులు కాదు, ప్రజలకు సేవకులం○సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు, కామన్ మ్యాన్○అహంకారం, అవినీతి, అలసత్వం దరికి రానివ్వొద్దు○నాది, పవన్ కల్యాణ్ ఆలోచన ఒక్కటే○రాష్ట్రానికి ప్రధాని మోదీ అన్ని విధాలా అండగా ఉన్నారు○సంక్షేమం, అభివృద్ధి రెండూ సూపర్ హిట్ చేస్తాం○'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సభలో చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అనంతపురం:-

రాయలసీమను 'రాళ్ల సీమ' నుంచి 'రతనాల సీమ'గా మార్చి, ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సభలో ఆయన మాట్లాడుతూ, సీమ అభివృద్ధికి తమ వద్ద స్పష్టమైన బ్లూ ప్రింట్ ఉందని, దానిని అమలు చేసి తీరుతామని భరోసా ఇచ్చారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.వారి పాలనను 'ధృతరాష్ట్ర కౌగిలి'గా అభివర్ణించిన ఆయన, ఆ కౌగిలిలో చిక్కుకున్న ప్రజలకు 2024 ఎన్నికల్లో విముక్తి లభించిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రూ.3,850 కోట్లతో హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పం వరకు తీసుకువచ్చి, గత ప్రభుత్వం ఐదేళ్లలో చేయలేని పనిని చేసి చూపించామని తెలిపారు. సమర్థవంతమైన నీటి నిర్వహణ ద్వారా ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ సీమలోని అన్ని చెరువులను నింపుతున్నామని వివరించారు.రాయలసీమ అభివృద్ధి ప్రణాళికను వివరిస్తూ, ఈ ప్రాంతంలో డిఫెన్స్, స్పేస్, ఏరోస్పేస్, సెమీ కండక్టర్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ వంటి భారీ పరిశ్రమలను స్థాపించనున్నట్లు ప్రకటించారు. సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులతో పాటు రహదారులు, విమానాశ్రయాలు, రైల్వే లైన్ల నిర్మాణంతో సీమ రూపురేఖలు మారుస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే రాయలసీమ అభివృద్ధికి పాటుపడిందని, ఎన్టీఆర్ హయాంలోనే హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాయలసీమలోని 52 అసెంబ్లీ స్థానాలకు గాను 45 చోట్ల కూటమిని గెలిపించి ప్రజలు తమపై అపారమైన నమ్మకం ఉంచారని చంద్రబాబు పేర్కొన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, భవిష్యత్తులో 52కి 52 స్థానాలు గెలిచేలా పాలన అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాయలసీమ అభివృద్ధి ఆగదని, ఇది తన హామీ అని ఆయన స్పష్టం చేశారు. ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైసీపీ చూస్తోందని ఆరోపించారు. వైసీపీ క్రమంగా ఉనికిని కోల్పోతోందని అన్నారు. పార్టీ కార్యాలయాలు మూసుకొని సామాజిక మాధ్యమ కార్యాలయాలు తెరిచారని ఎద్దేవా చేశారు. రఫా రఫా అంటూ రంకెలు వేస్తున్నారని.. అలా అంటుంటే చూస్తూ ఊరుకుంటామా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రతిపక్ష హోదా అడుగుతోందని, కానీ ఆ హోదా ఇచ్చేది ప్రజలు అని గుర్తుంచుకోవాలని అన్నారు. ఇక్కడ ఉన్నది సీబీఎన్ అని, సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెడితే 10 నిమిషాల్లో పోలీసులు వస్తారని ఆయన అన్నారు."మనం పాలకులం కాదు, ప్రజలకు సేవకులం. ముఖ్యమంత్రి అంటే చీఫ్ మినిస్టర్ కాదు, కామన్ మ్యాన్" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులకు, కార్యకర్తలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. దర్జాలు, ఆర్భాటాలు ప్రదర్శించడం కుదరదని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అహంకారం, అవినీతి, అలసత్వం వంటివి దరిచేరనివ్వొద్దని గట్టిగా సూచించారు.తన ఆలోచన, మిత్రపక్ష నేత పవన్ కల్యాణ్ ఆలోచన ఒక్కటేనని, రాష్ట్ర పునర్నిర్మాణం, ప్రజలకు న్యాయం చేయడమే తమ ఏకైక ధ్యేయమని స్పష్టం చేశారు. "మాకు ఈ ధ్యాస తప్ప వేరే ధ్యాస లేదు. ప్రజల భవిష్యత్తే మాకు ముఖ్యం" అని ఆయన అన్నారు. ఒక ఎమ్మెల్యే, కార్యకర్త లేదా అధికారి తప్పు చేసినా, ఆ చెడ్డపేరు ప్రభుత్వానికే వస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి మంచి చేయాలనే తమ సంకల్పానికి కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని చంద్రబాబు తెలిపారు. ఈ సహకారానికి ప్రధానమంత్రి మోదీకి ఆయన వేదికగా ధన్యవాదాలు తెలియజేశారు. మూడు పార్టీల కార్యకర్తలు కాలర్ ఎగరేసుకుని తిరిగేలా పాలన అందిస్తామని, ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. ఐకమత్యంతో కలిసికట్టుగా ఉంటేనే బలం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.పేదరికం లేని సమాజం కోసం తన శక్తిమేర శ్రమిస్తానని, 'హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' సాధనే తన లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సూపర్ హిట్ అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. "వైకుంఠపాళి ఆట వద్దు. నిరంతర పాలనతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ 1 స్థానానికి తీసుకెళ్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.

## రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకే కృషి చేస్తున్నాం: పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అనంతపురం:-

రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలు బాగుండాలనే లక్ష్యంతో కలసికట్టుగా పని చేస్తున్నామన్నారు. పార్టీలు వేరైనా, ప్రజా శ్రేయస్సే ప్రధానంగా కూటమి కృషి చేస్తోందని వెల్లడించారు. ప్రతీ కుటుంబానికి 25 లక్షల రూపాయల మేర ఆరోగ్య బీమా కల సాకారం కానుందని వ్యాఖ్యానించారు.2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలో నెంబర్1 స్థానంలో నిలబెడతామని స్పష్టం చేశారు. శాఖాపరంగా 15 నెలల్లో అమలు చేసిన కార్యక్రమాలను పవన్ కల్యాణ్ వివరించారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్‌సిక్స్-సూపర్‌హిట్' బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా నేతలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంపద సృష్టిస్తున్న ప్రభుత్వం మాది: సంక్షేమంతో పాటు అభివృద్ధి, సంపద సృష్టిస్తున్న ప్రభుత్వం తమది అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్ తెలిపారు. 3 ప్రాంతాల్లో ఏ విధంగా చిచ్చు పెట్టాలన్నదే జగన్ ఆలోచనలు అని మండిపడ్డారు. సూపర్ 6 హామీలతో పాటు యువగళంలో నారా లోకేశ్ ఇచ్చిన ప్రతీ హామీ అమలు దిశగా ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు.

ప్రతీ ఇంట్లో వెలుగులు నింపే కార్యక్రమం: ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ వెల్లడించారు. సూపర్6 కార్యక్రమం ప్రతీ ఇంట్లో వెలుగులు నింపే కార్యక్రమం అన్నారు. మాతృ భాష పరిరక్షణ కోసం కూటమి ఎంత వరకైనా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. సూపర్ 6 అంటూ కేవలం ఆరు హామీలకే కూటమి పాలన పరిమితం కాలేదని, అనేక సిక్స్‌లు కొట్టే దిశగా కూటమి పాలన పరుగులెత్తుతోందని వ్యాఖ్యానించారు. 20 లక్షలకు మించి ఉపాధి లభించేలా రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయన్నారు. త్వరలోనే రాయలసీమ ప్రాంతం సెమీ కండక్టర్ హబ్‌గా మారనుందని తెలిపారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన జీఎస్టీ విధానం గేమ్ ఛేంజర్ కానుందని అన్నారు.అనతి కాలంలోనే సూపర్ 6ని సూపర్ హిట్ చేసి చూపామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టం చేశారు. సూపర్ 6కు మించిన హామీలను ఇప్పటికే అమలు చేశామన్నారు. వైఎస్సార్సీపీ పుట్టుక, చరిత్రే అబద్ధం, జగనే ఓ పెద్ద అబద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో



## పిఠాపురం వర్మ మీద మళ్ళీ...ముద్రగడతో భేటీతో !

ప్రజాభూమిప్రతినిధి,పిఠాపురం:-

ఈ మధ్యనే పిఠాపురం వర్మకు హోదా పెరిగింది అంటే పదవి వచ్చిందని కాదు, ఆయనకు ఇద్దరు గన్ మెన్లను ప్రభుత్వం కేటాయించింది. అది అధికార హోదా కిందనే లెక్క అని అంటున్నారు. ఎందుకంటే పవర్ లో ఉన్న వారికి ఇదే తీరున రాచ మర్యాద లభిస్తుంది. దాంతో రాజు గారికి మంచి పదవే రెడీ చేసి ఉంచారు అని కూడా అంతా అనుకుంటున్న నేపధ్యం ఉంది.

ఈ నేపధ్యంలో వర్మ సైతం గొంతు సవరించుకుని వైసీపీని గట్టిగా వినిపిస్తున్నారు. అయితే వర్మ మీద మళ్ళీ అవే పుకార్లు షికారు చేస్తున్నారు ఇంతకీ ఆ పుకార్లు ఏమిటి అంటే కనుక రాజకీయాల్లో కాస్తా ఆసక్తికరమే అని చెప్పాల్సి ఉంది.పిఠాపురం వర్మ తాజాగా కిర్లంపూడి వెళ్ళి ముద్రగడ పద్మనాభంని కలిశారు అని ప్రచారం సాగుతోంది. ముద్రగడ గతంలో ఏమో కానీ ఇపుడు కరడు కట్టిన వైసీపీ నాయకుడిగా ఉన్నారు. అంతే కాదు ఆయన ఆ మధ్య రెండోసారి జగన్ ని సీఎం చేసేంతవరకూ విశ్రమించను అని ఒక భారీ శపధం చేశారు. మిగతా 2లో..



## 'సూపర్ సిక్స్' సూపర్ హిట్ అనడం సిగ్గుచేటు: వైఎస్ షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండానే 'సూపర్ హిట్' అని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని, ప్రజలను నవ్వించే చర్య అని ఆమె ఘాటుగా




విమర్శించారు. విజయవాడలో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలోని 50 లక్షల మంది నిరుద్యోగుల్లో కనీసం ఒక్కరికైనా రూ. 3,000 భృతి అందిందా? అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మిగతా 2లో..

## రక్షణ భూముల కోసం రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై దృష్టి సారించారు.ఆయన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో



సమావేశమై, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అవసరమైన రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించాలని కోరారు. మహానగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరమని

మిగతా 2లో..

# సూపర్‌సిక్స్ పేరిట బలవంతపు సంబురాలు



**○వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ ఫైర్○కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే వ్యక్తి చంద్రబాబు ○ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అంటూ అడ్వర్‌టైజ్‌మెంట్లు○50 ఏళ్ల వాళ్లకు పెన్షన్ తీసేశారు○ఆడబిడ్డ నిధి ఎగిరిపోయింది○మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి.. కనిపించడం లేదు○క్యాంటీన్లను ఇప్పుడు కొత్తగా సూపర్‌సిక్స్‌లో చేర్చారు○వైయస్ జగన్ ఇచ్చిన హామీలతో పాటు అదనంగా ఇస్తానని చంద్రబాబు వాగ్దానం చేశారు ○ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌కు ఈ రోజు సూపర్ సిక్స్ పొంతన లేదు○అన్నదాత సుఖీభవ గతేడాది, ఈ ఏడాది కలిపి రైతులకు రూ.40వేలు బాకీ○తల్లికివందనం కింద 15వేలు ఇస్తామని.. రూ.8వేలు, 9వేలు, 13వేలు ఇచ్చిన మాట వాస్తవం కాదా? ○రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోంది○రాష్ట్ర ఆదాయం తగ్గుతోంది... చంద్రబాబు, ఆయన మాఫియాకు ఆదాయం పెరుగుతోంది○మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం○నేను కూడా పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటాను○రాష్ట్ర శ్రేయస్సు కోరే ప్రతీ ఒక్కరికీ ఇందులో కలిసి రావాలని వైయస్ జగన్ పిలుపు**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోందని, ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. రోమన్ చక్రవర్తి నీరోలా చంద్రబాబు ఫిడేల్ వాయిస్తున్నారని వైయస్ఆర్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో..

# పిఠాపురం వర్మ మీద మళ్ళీ...ముద్రగడతో భేటీతో !

మొదటిపేజీ తరువాయి

అయితే ఇటీవల ముద్రగడకు ఆరోగ్యం సరిగ్గా లేదు. దాంతో ఎయిర్ లిఫ్ట్ చేసి మరీ హైదరాబాద్ లోకి ఆసుపత్రికి తరలించారు. దాంతో ఆయన కోలుకున్నారు. ఇటీవలే ఆయన తన సొంత ఇంటికి వచ్చారు. దాంతో ఆయనను పిఠాపురం వర్మ కలవడంపైనే అంతా చర్చిస్తున్నారు.పెద్దాయన గోదావరి జిల్లాలలో సీనియర్ నాయకుడు కూడా అయిన ముద్రగడ అనారోగ్యం బారిన పడి కోలుకున్నారు కాబట్టే పరామర్శించారని వర్మ వర్గం అంటోంది.

ఇది ఒక మర్యాదపూర్వకమైన భేటీగా చెబుతోంది. ఇందులో తప్పు ఏమీ లేదని ఊహాగానాలు కూడా అంతకంటే అవసరం లేదని అంటోంది. అయితే ఈ మధ్యనే సోషల్ మీడియాలో వైసీపీ యాక్టివిస్టులు ఒక ప్రచారాన్ని తెర మీదకు తీసుకుని వచ్చారు. తొందరలో ఒక టీడీపీ మాజీ ఎమ్మెల్యే వైసీపీలో చేరుతారు అన్నదే ఆ ప్రచారం. ఆ ప్రచారం అలా సాగుతూండగానే వర్మ వెళ్ళి ముద్రగడను కలవడంతో అది మరింతగా ఊపు అందుకుంది అని అంటున్నారు.ఇక ఏపీలో చూస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు అయింది. అయినా వర్మకు పదవి దక్కలేదు. తమ నాయకుడు సీటు కనుక త్యాగం చేయకపోయినా లేక ఒంటరిగా పోటీ చేసినా ఈ పాటికి ఎమ్మెల్యే అయి ఉండేవారు అని వర్మ అనుచరులు చెబుతూ ఉంటారు.

అతి పెద్ద త్యాగం చేసిన దానికి దక్కిన ప్రతిఫలం ఇదా అని వర్మ అనుచర వర్గంలో ఆవేదన అయితే నిండుగా మెండుగా ఉందని అంటున్నారు. అంతే కాదు వర్మలో సైతం అసంతృప్తి బాగా పేరుకుపోయిందని అని అంటున్నారు. అందుకేనా ఆయన ముద్రగడతో మీట్ అయ్యారు అన్న చర్చ కూడా ఉందిట.

పవన్ వర్సెస్ ముద్రగడ : ఇక ముద్రగడ పద్మనాభం విషయం తీసుకుంటే ఆయన 2024 ఎన్నికల్లో పవన్ పిఠాపురంలో ఎలా గెలుస్తారో చూస్తామని భారీ సవాల్ చేశారు. ఆయన మీద తీవ్ర విమర్శలు సైతం చేశారు. సినిమా నటులకు ఓటు వేయవద్దు అని జనాలను కోరారు. పవన్ కనుక గెలిస్తే తాను తన పేరు పద్మనాభరెడ్డి గా మార్చుకుంటాను అని శపథం పట్టి మరీ ఆ విధంగానే చేశారు. అలాంటి ముద్రగడను వర్మ కలవడం మీద జనసేనలో కూడా చర్చ సాగుతోంది అని అంటున్నారు. ఇప్పటికే వర్మ అనుచరులకు జనసేనకు మధ్య కోల్డ్ వార్ గా సీన్ ఉంది. 2029లో కూడా జరగని పని : తమ నేతకు పదవి దక్కక పోవడానికి జనసేన కారణం అని వారు గట్టిగా భావిస్తున్నారు.

ఈ పరిస్థితుల్లో ముద్రగడని వర్మ కలవడం మీద కూడా ఏ విధంగా పరిణామాలు ఉంటాయో అని అంటున్నారు. అయితే వర్మ కలవడం కేవలం మర్యాదపూర్వకమే అని ఆయన అనుచర వర్గం చెబుతోంది. కానీ ఎమ్మెల్యేగా వర్మను చూడాలంటే కూటమిలో 2029లో కూడా జరగని పని అని అంటున్నారు. దాంతో పాటు వర్మకు కూటమిలో ఫ్యూచర్ ఏ మేరకు అన్న చర్చలు కూడా చాలా కాలంగా సాగుతున్నాయని అంటున్నారు. మరి ఈ నేపధ్యంలోనే వర్మ ముద్రగడను కలిశారా లేక పెద్దాయనే ఆయనను పిలిపించుకున్నారా అన్నదే ఇపుడు హాట్ టాపిక్ గా ఉందిట. మరి చూడాలి ఈ ప్రచారంలో నిజమెంత అన్నది.

# సంపాదకీయం

## అసెంబ్లీకి వైసీపీ..తేల్చేసిన జగన్ !



ఏపీ అసెంబ్లీకి వైసీపీ వస్తుందా రాదా అన్న చర్చ అయితే ఇంకా సాగుతోంది. ఆ మాటకు వస్తే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న ప్రతీ సారీ ఈ చర్చ వస్తూనే ఉంది దాంతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మీడియా సమావేశం ఎపుడు పెట్టినా ఆయనకు ఈ ప్రశ్న ఎదురవుతూనే ఉంది. అయితే దానికి జగన్ తాజా ప్రెస్ మీట్ లోనే తేల్చేసారు. తమ విధానం వెరీ క్లియర్ అని ఆయన చెప్పుకొచ్చారు. పదే పదే తమను ఈ ప్రశ్న ఎన్ని సార్లు అడిగినా తమ సమాధానం ఒక్కటే ఉంటుందని కూడా గట్టిగానే చెప్పారు.ఏపీ అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా వైసీపీ ఉంది అని ఆయన గుర్తు చేశారు అటు అధికార కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయని ఎక్కువ పార్టీలు ప్రతిపక్షంలో ఉంటే అపుడు ఎవరికి ఎంత నంబర్ ఎంత మంది ఎమ్మెల్యేలు అనుకో వచ్చు కానీ ఏకైక ప్రతిపక్షం ఉంటే కచ్చితంగా వారినే ఎక్కడా ఇనా విపక్షంగా గుర్తిస్తారు అని అన్నారు. కానీ ఏపీ స్పీకర్ మాత్రం వైసీపీని విపక్షం గా గుర్తించడం లేదని ఆయన అన్నారు తమను విపక్షంలో గుర్తిస్తే సభలో మాట్లాడేందుకు ఎక్కువ సమయం ఇవ్వాల్సి వస్తుందని అందుకే ఇలా చేస్తున్నారు అని ఆయన మండిపడ్డారు.

మొత్తం 175 మంది ఎమ్మెల్యేలలో తమను కూడా ఒకరిగా చూపిస్తూ ఏ అయిదు నిముషాలో మైక్ ఇస్తే తాము ప్రజా సమస్యలను ఎలా ప్రస్తావించగలుగుతామని ఆయన ప్రశ్నించారు.ప్రజా సమస్యల గురించి చెప్పాలనుకుంటే వినేందుకు అధికార పక్షం సిద్ధంగా లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం తప్పులు సైతం చెప్పినా భరించేందుకు కూడా రెడీగా లేదని అన్నారు తాను ప్రెస్ మీట్ రెండు గంటల పాటు పెట్టి చెబితేనే తప్ప అనేక విషయాల మీద కనీస అవగాహన ఎవరికీ కల్పించలేమని అలాంటిది అయిదు నిమిషాలు మైక్ ఇస్తామంటే ఎలా అని ఆయన అన్నారు. ప్రతిపక్షమే లేదని అసలు వద్దు అని అంటోంది కూటమి ప్రభుత్వం అని ఆయన ఫైర్ అయ్యారు. వారికి విపక్షంతో కానీ ప్రజా సమస్యలతో కానీ పని లేదని అన్నారు.మరో వైపు చూస్తే ఏపీ అసెంబ్లీలో వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని హైకోర్టులో తమ పార్టీ వేసిన కేసు విచారణ దశలో ఉందని జగన్ అన్నారు. కోర్టు స్పీకర్ ఆఫీసుని దీని మీద వివరణ అడిగిందని తాము ఎందుకు ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదో కోర్టుకే చెబితే సరిపోతుంది కదా అని జగన్ అన్నారు. అపుడు కోర్టు జడ్జిమెంట్ కూడా బయటకు వస్తుంది కదా అని ఆయన అన్నారు అలా చేయకుండా కోర్టుకు ఏమీ చెప్పకుండా తమకు హోదా విషయంలో ఏమీ తేల్చకుండా చేస్తున్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తాను అసెంబ్లీకి గైర్ హాజరు అవుతున్నానని తమ ఎమ్మెల్యే సభ్యత్వం మీద అనర్హత వేటు వేస్తామని చెబుతున్నారని సభకు హాజరు కాకపోవడం ఇదే తొలిసారి కాదు కదా అని ఆయన అన్నారు తాను సీఎం గా ఉన్నపుడు చంద్రబాబు ఎన్ని రోజులు సభకు వచ్చారో గుర్తు చేసుకోవాలని జగన్ అన్నారు ఆనాడు సభలో ఏమీ జరగకపోయినా తనను అవమానించారు అని అంటూ ఏడ్చి డ్రామా చేసి మరీ బాబు సభను బాయ్ కాట్ చేశారు అన్నారు. జగన్ సీఎం గా ఉన్నంతవరకూ సభకు రాను అని ఆయన వెళ్ళిపోయి మళ్ళీ రాలేదు కదా అని జగన్ అన్నారు. మరి చంద్రబాబు మీద ఏ అనర్హత విధిస్తారో చెప్పాలని అన్నారు. ఇది ప్రజాస్వామ్యం అని అంతా తాము అనుకున్నట్లే జరగాలంటే జరగదని జగన్ అన్నారు ప్రజలు అన్నీ గమనిస్తున్నారు అని వారే మరో మూడేళ్ళలో జరిగే ఎన్నికల్లో తీర్పు చెబుతారు అని జగన్ చెప్పారు.మొత్తం మీద చూస్తే తమ స్టాండ్ ఏమీ మారలేదని జగన్ తేల్చేశారు.

తాము అసెంబ్లీకి హాజరయ్యేది ఉండదని కూడా స్పష్టం చేశారు. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామని ఆయన బంతిని స్పీకర్ కోర్టులో అలాగే అధికార పక్షం కోర్టులోనే ఉంచారు. దాంతో ఈ నెల 18 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలు యధా ప్రకారం కూటమి పార్టీలతోనే సాగుతాయని అంటున్నారు. ఇక జగన్ చేసిన ఈ వ్యాఖ్యల మీద అధికార కూటమి ఏ విధంగా రియాక్టు అవుతుందో చూడాల్సి ఉంది.

# సూపర్ సిక్స్ పేరిట బలవంతపు సంబురాలు

మొదటిపేజీ తరువాయి

సూపర్‌సిక్స్ పేరిట బలవంతపు సంబురాలు చేయిస్తున్నాడని విమర్శించారు. రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని అధ్యయం ఇది. చంద్రబాబు హయాంలో అప్పులు ఎగబాకాయి అని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్.. అట్టర్‌ఫ్లాప్ సినిమా అని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అనే.. అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతపు విజయోత్సవాలు జరుపుతున్నారని ఆక్షేపించారు. అనంతపూర్‌లో ఇవాళ ఇదే చెప్పచోతున్నారు అని పేర్కొన్నారు. కళ్లార్పకుండా అబద్ధా లు చెప్పే వ్యక్తి చంద్రబాబు అని సెటైరికల్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో యూరియా కొరత, 10 కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం, సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయకపోయినా, సూపర్‌హిట్ పేరుతో ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం, బహిరంగ సభ నిర్వహిస్తుండడంపై మీడి యాతో మాట్లాడిన వైయస్ జగన్.రైతులకు అందాల్సిన ఎరువులు, యూరియాను బ్లాక్ మార్కెట్ చేస్తూ స్కామ్‌కు పాల్పడుతున్నారు. దాన్ని నిరసిస్తూ మా పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులకు తోడుగా నిలబడుతూ, వారి పక్షాన వారితో కలిసి ఆర్డీఓలకు అర్జీ ఇచ్చే కార్యక్రమం చేశారు. దాన్ని కూడా అడ్డుకుంటూ, పోలీసుల ద్వారా అణగదొక్కే ప్రయత్నం చేశారు. మాజీ మంత్రులు, సీనియర్ నాయకు లకు నోటీసులు ఇచ్చారు అంటూ, పోలీసులు ఇచ్చిన నోటీసులు మీడియాకు పీపీటీలో చూపారు.

చంద్రబాబు నోట అబద్ధాలు:ఈనెల 3న మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు, ఈ ఖరీఫ్‌లో 6.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియ సరఫరా చేశామని, గత ఏడాదితో పోలిస్తే 97 వేల టన్నులు ఎక్కువ సరఫరా చేశామని చెప్పారు. మరి చంద్రబాబు గారు చెబుతున్నట్లుగా ఎరువులు అంది ఉంటే, రైతులు రోడ్కెక్కే పరిస్థితి ఎందుకు వచ్చింది? వారికి యూరియా అందలేదు కాబట్టే, ఈ పరిస్థితి వచ్చింది కదా?

రాష్ట్రానికి వస్తున్న యూరియాను టీడీపీ నాయకులు దారి మళ్లించి ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. మరోవైపు ప్రైవేటు వ్యాపారులకు ఎక్కువగా ఇచ్చేశారు. వారు కొరత సృష్టించి బస్తాకు రూ.200 వరకు ఎక్కువ ధరకు అమ్ముతున్నారు.

ఇలా బ్లాక్‌మార్కెట్‌లో ఎరువులు అమ్ముతూ దాదాపు రూ.250 కోట్ల వరకు స్కామ్ చేస్తున్నారు. రైతులను పీడించి, స్కామ్‌లు చేసి అందరూ పంచుకుంటున్నారు.

ప్రజారోగ్య రంగం నిర్వీర్యం:సంపద సృష్టిస్తానని ఎన్నికల ముందు చెప్పి, ఇప్పుడు ప్రభుత్వ ఆస్తులను శనక్కాయలు, బెల్లానికి అమ్ముకంటున్నారు. తన మనుషులకు దోచి పెడుతున్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ.. తారాస్థాయికి చేరిన చంద్రబాబు అవినీతి, స్కామ్‌లకు పరాకాష్ట. 2019 వరకు మన రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీలు 11. పద్మావతి వర్సిటీ కాలేజీ కూడా కలుపుకుంటే వాటి సంఖ్య 12. చంద్రబాబు తన అన్నేళ్ల పాలనలో కనీసం ఒక్కటంటే, ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టాడా? కనీసం ఆ ఆలోచన అయినా చేశాడా?.అదే మా ప్రభుత్వంలో కేవలం 5 ఏళ్ల అతికొద్ది కాలంలోనే, ప్రతి జిల్లాకు ఒక టీచింగ్ హాస్పిటల్ తీసుకురావాలని, ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని చూశాం. జిల్లాలు 13 నుంచి 26కు పెంచి, ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు. ఎప్పుడైతే ఒక జిల్లాలో మెడికల్ కాలేజీలో భాగస్వామ్యంగా టీచింగ్ హాస్పిటల్ ఏర్పాటైతే, అక్కడ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయి. ఆ స్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులోకి వస్తారు.మా హయాంలో 17 మెడికల్ కాలేజీల పనులు చేపట్టాం. ఒక్కో దానికి రూ.500 కోట్లు ఖర్చు చేశాం. ప్రతి కాలేజీని 50 ఎకరాల్లో చేపట్టాం. అన్ని హంగులతో వాటి నిర్మాణం చేపట్టాం.అంకితభావంతో పని చేశాం కాబట్టే.. 2023–24లో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో మెడికల్ కాలేజీలు ప్రారంభించాం. చంద్రబాబు ఎంత దుర్మార్గుడు అంటే, పులివెందుల మెడికల్ కాలేజీకి ఎన్ఎంసీ (జాతీయ వైద్య కమిషన్) 50 సీట్లు కేటాయించి, భర్తీ చేయడానికి అనుమతి ఇస్తే, ఆ సీట్లు వద్దంటూ చంద్రబాబు లేఖ రాశాడు. అలాంటి సీఎం దేశంలో ఎక్కడైనా ఉంటాడా?. చంద్రబాబు అసలు మనిషా? లేక రాక్షసుడా? ఆలోచించండి.మేము నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం, చంద్రబాబు చొరవ చూపి ఉంటే.. 2024–25లో మరో 4 కాలేజీలు.. ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పిడుగురాళ్లలో క్లాస్‌లు మొదలై ఉండేవి. ఆ మేరకు నిర్మాణాలు కొనసాగించాం. (అంటూ ఆ కాలేజీల ఫోటోలు కూడా చూపారు).ఇంకా మా ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్లి ఉంటే, మరో 6 మెడికల్ కాలేజీలు.. అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం, పార్వతీపురం, పాలకొల్లు, పెనుకొండలో మెడికల్ కాలేజీలు 2025–26 విద్యా సంవత్సరంలో మొదలై ఉండేవి. ఆ ప్రకారం మేము పనులు చేశాం.ఇంకా చంద్రబాబునాయుడుగారి హయాంలో వైద్య రంగం నిర్వీర్యం అయింది.మా ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీలో 3,257 ప్రొసీజర్లు. రూ.25 లక్షల వరకు వ్యయ పరిమితి. వార్షికాదాయం రూ.5 లక్షలు ఉన్న వారికి కూడా పథకాన్ని వర్తింప చేయడం వల్ల 95 శాతం కవర్ అయ్యారు.దాని నిర్వహణకు నెలకు రూ.300 కోట్లు కావాలి. 15 నెలలకు రూ.4500 కోట్లు కావాల్సి ఉంటే, చంద్రబాబు ఇచ్చింది రూ.600 కోట్లు మాత్రమే. దాంతో కార్పొరేట్ ఆస్పత్రులు పథకంలో వైద్యం చేయడం లేదు.ఇన్ని చేసిన చంద్రబాబు, ఇంకా మరో మోసం. డ్రామా చేస్తున్నాడు. కొత్తగా ఇన్సూరెన్స్ తీసుకొచ్చాడు. దానిలో వైద్యం ఖర్చును కేవలం రూ.2.5 లక్షలకే పరిమితం చేయడంతో పాటు, ప్రొసీజర్లను 2500కు తగ్గించారు. చంద్రబాబు వైద్య రంగాన్ని నాశనం చేసిన తీరుకు.. తురకపాలెం ఉదాహరణ. 2 నెలల్లో 45 మంది చనిపోతే, ప్రభుత్వం గుర్తించలేని పరిస్థితి. ఇది సీఎం ఇంటికి చాలా చేరువ.

ఇవన్నీ మోసాలు కావా?:18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఇచ్చావా?. ఆడబిడ్డ నిధి కింద రెండేళ్లకు రూ.36 వేలు బాకీ.ఈరోజు అనంతపురంలో సూపర్‌హిట్ పేరుతో సభ పెట్టావు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం లేదా నెలకు రూ.3 వేల చొప్పున ఏడాదికి రూ.36 వేలు. రెండేళ్లకు రూ.72 వేలు బాకీ.అవి ఇవ్వనప్పుడు మోసం కాదా? అది నీ సూపర్‌సిక్స్ హామీ కాదా?50 ఏళ్లకే పెన్షన్ నెలకు రూ.4 వేలు. ఏడాదికి రూ.48 వేలు. రెండేళ్లకు రూ.96 వేలు బాకీ. ఇది మోసం కాదా?పెన్షన్ల సంఖ్య గత ఏడాది మార్చి నాటికి 66,34,742 ఉంటే, ఈనెలలో మీరు ఇచ్చిన పెన్షన్లు 61,92,864. అంటే దాదాపు 5 లక్షలు కోత. ఇది మోసం కాదా?రాష్ట్రంలో మహిళలు ఎక్కడికి పోవాలన్నా మహిళలకు ఫ్రీ అన్నావు. కానీ పరిమిత బస్సుల్లోనే అనుమతి. ఇది మోసం కాదా?ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ అన్నావు. కానీ గత ఏడాది ఒక్కటే ఇచ్చావు. ఈ ఏడాది ఒక్కటి కూడా లేదు. అంటే 6 సిలిండర్లకు గానూ, కేవలం ఒక్కటే ఇవ్వడం మోసం కాదా? పీఎం కిసాన్ కాకుండా రూ.20 వేలు అన్నదాత సుఖీభవ కింద ఇస్తానన్నావు. అలా రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.5 వేలు మాత్రమే ఇవ్వడం మోసం కాదా?తల్లికి వందనం కింద రెండేళ్లకు రూ.30 వేలు ఇవ్వాల్సి ఉండగా, 30 లక్షల మందికి ఎగ్గొట్టి కేవలం రూ.13 వేలు మాత్రమే, ఇంకా చాలా మందికి రూ.8 వేలు మాత్రమే ఇవ్వడం మోసం కాదా?గత ప్రభుత్వంలో అమలైన పథకాలు రద్దు చేయడం మోసం కాదా? చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, తోడు, చేదోడు, ఉచిత పంటల బీమా, విద్యాదీవెన, వసతిదీవెన, పిల్లలకు ట్యాబ్‌లు రద్దు చేశావు. ఇది మోసం కాదా?చంద్రబాబు చెప్పిన అబద్ధాలు, ఆయన చేసిన మోసంతో ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. ఆయన సూపర్‌హిట్ పేరుతో బలవంతపు వేడుకలు. ఇది దారుణం.ఒక్కటే అడుగుతున్నాను. 15 నెలల్లో దాదాపు రూ.2 లక్షల కోట్ల అప్పు చేశారు. ఎవరి జేబులోకి పోతోంది ఆ మొత్తం. ఇది రాష్ట్ర చరిత్రలోనే లేదు. రాష్ట్రం విభజించిన రోజు, మొత్తం అప్పులు కలిపి రూ.140,717 కోట్లు ఉంటే ఆయన దిగిపోయేనాటికి రూ,3,90,247. అంటే 22.63 శాతం సీఏజీఆర్. అది మా హయాంలో అది 13.57 శాతం మాత్రమే.ఇక మా ప్రభుత్వ హయాంలో అప్పు రూ.3,90,247 కోట్ల నుంచి రూ.7,21,918 కోట్లకు పెరిగింది. అంటే మా ప్రభుత్వం 5 ఏళ్లలో చేసిన మొత్తం అప్పు రూ.3,32,671 కోట్లు కాగా, చంద్రబాబు కేవలం 15 నెలల్లో చేసిన అప్పు ఏకంగా రూ.1,91,361 కోట్లు. మేము 5 ఏళ్లలో చేసిన అప్పులో 57.5 శాతం ఈ 15 నెలల్లోనే చేశారు.ఈ ప్రభుత్వంలో ఇసుక, మట్టి దోచేస్తున్నారు. ఉచితం లేనే లేదు. లిక్కర్ మాఫియా. పర్మిట్‌రూంలు, బెల్టు షాప్‌లు విచ్చలవిడిగా. అక్కడ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయాలు. ప్రభుత్వ ఆదాయం తగ్గుతోంది. మద్యం మాఫియా దోచేస్తోంది. సిలికా, క్వార్ట్జ్ దోపిడి.అమరావతిలో నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు రూ.10 వేలు. అదో దోపిడి.శనక్కాయలు, బెల్లానికి ఇష్టం వచ్చినట్లుగా.. ఉర్సా, లులూకు భూముల కేటాయింపు. రాష్ట్ర ఆదా యం తగ్గుతోంది. మీ ఆదాయం, మీ అనుయాయుల సంపద పెరుగుతోంది అని జగన్ అన్నారు.

## రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకే కృషి చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. లక్షల మం దికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూటమి ప్రభుత్వం కల్పిం చిందన్నారు. పంచ భూతాలను సైతం గతంలో సైకో గ్యాంగ్ లూటీ చేసిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని టీడీపీ సీనియర్ నేత పరిటాల సునీత తెలిపారు. దీపం 2 ద్వారా ఉచి త గ్యాస్ సిలెం డర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పెన్ష న్లు, ఉచిత బస్సు ప్రయాణం పథకాలు ఇంటింటా వెలు గులు నింపాయని వెల్లడించారు. సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యా ణ్, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రతీ పేదవాడికీ సంక్షే మ పథకాలు అందుతున్నాయన్నారు. హంద్రీ నీవా ప్రధాన కాలువ నుంచి వచ్చిన నీటి ద్వారా రాయలసీమలోని కరవు ప్రాంతాలు సస్యశ్యామలం అయ్యాయని వ్యాఖ్యా నించారు.

కూటమి ప్రభుత్వ 15 నెలల పాలనపై ఎన్డీయే విజయోత్సవ సభను రాయలసీమ గడ్డపై అనంతపురం జిల్లాలో నిర్వహిస్తుండటం గర్వకారణమని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఇలాంటి శుభసమయంలో 15 నెలల్లోనే 85 శాతం హామీలను అమలు చేసి చూపించిన నాయకుడు చంద్రబాబు అని గర్వంగా చెప్పుకుంటున్నామని కొనియ డారు. రాయలసీమలో వెనకబాటు తనాన్ని, కరవును తరిమికొట్టిన నాయకుడు చంద్రబాబు అని గుర్తు చేసుకున్నారు.

రాయలసీమలో మూడున్నర దశాబ్ధాల పాటు వైఎస్సార్ ఫ్యాక్షన్ ను ప్రోత్సహించి రాయలసీమ ప్రజలను కేవలం ఓట్ల కోసం ఉపయోగించుకున్నారని కాల్వ ఆరోపించారు. రాయలసీమ వెనకబాటు తనాన్ని పారద్రోలేలా చంద్రబాబు శ్రమించారని, ఆయన కృషి ఫలితంగా రాయలసీమలోని ప్రతి కుటుంబం ప్రగతిలో పయనిస్తోందని గుర్తు చేశారు. నేడు 3 వేల 873 కోట్లు ఖర్చు చేసి కుప్పానికి హంద్రీనీవా నీరు తరలించారని హర్షం వ్యక్తం చేశారు. సుమారు రాయలసీమలోని 4 జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు నీరు అందించి రైతులకు అండగా నిలిచారని తెలిపారు.

## 'సూపర్ సిక్స్' సూపర్ హిట్ అనడం సిగ్గుచేటు

మొదటిపేజీ తరువాయి

హామీ ఏమైందని నిలదీశారు. పరిశ్రమలు స్థాపించకుండానే ఒప్పందాలు చూపి ఉద్యోగాలు సృష్టించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు ఇవ్వకుండానే సూపర్ సిక్స్ విజయవంతమైందని ఎలా చెబుతారని ఆమె ప్రశ్నించారు.ఇతర కీలక హామీల అమలు తీరును కూడా షర్మిల తప్పుబట్టారు. "ప్రతి నెలా మహి ళలకు రూ. 1,500 ఇస్తామన్న హామీని గాలికొదిలేశారు. రైతుల విష యంలోనూ ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తోంది. కేంద్రం ఇచ్చే రూ. 6,000కు అదనంగా ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం 44 లక్షల మంది రైతులకే రూ. 7,000 అందిస్తూ, దాదాపు 30 లక్షల మందికి కోత పెట్టారు" అని విమర్శించారు. అలాగే, 'తల్లికి వందనం' పథకంలో కూడా 87 లక్షల మంది విద్యార్థులకు గాను 20 లక్షల మందికి లబ్ధిని దూరం చేశారని ఆమె పేర్కొన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామ న్న హామీపైనా స్పష్టత కొరవడిందని అన్నారు.ఇవే కాకుండా, ఏటా జాబ్ క్యాలెండర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛను, వ్యవసాయ సబ్సిడీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ చెల్లింపులు, పెట్రోల్-డీజిల్ ధరల తగ్గింపు వంటి కీలక హామీల ఊసే లేదని షర్మిల గుర్తు చేశారు. గోరంత చేసి కొండంత ప్రచారం చేసుకోవడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందని విమర్శించారు. ఇప్పటికైనా ఈ హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

## రక్షణ భూముల కోసం రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే రాజీవ్ రహదారిపై ప్యాకేజీ జంక్షన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అత్యవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆ మార్గంలో ప్రయాణం సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన మెహదీపట్నం రైతుబజార్ వద్ద పాదచారుల సౌకర్యార్థం స్కై వాక్ నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోందని, దీనికి కూడా కొంత రక్షణ భూమిని కేటాయించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో తెలంగాణలో కొత్తగా సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన ఈ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి సానుకూ లంగా స్పందిస్తారని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# విస్తృతంగా పర్యటించిన డివిజనల్ అధికారి బాలు నాయక్

**అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలి**



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం డివిజనల్ అభివృద్ధి అధికారి మరియు మండల స్పెషల్ అధికారి బాలు నాయక్ మండలంలోని రాయవరం కస్తూర్బా గాంధీ పాఠశాల నందు పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖిగా చర్చించారు. అనంతరం నాయుడు పల్లెలోని రైతు సేవ కేంద్రం ను ఆయన తనిఖీ చేసి పలు దస్త్రాలను పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉండి రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అనంతరం మండలంలోని తిప్పాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. హాస్పిటల్లో ఉన్న వసతులను పరిశీలించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. అంతేకాకుండా మార్కాపురం పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండు పరిసరాలను మున్సిపల్ కమిషనర్ నారాయణతో కలిసి తనిఖీ చేశారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని బస్టాండ్ లో ఉన్న షాపులు పరిశీలించి ప్రయాణికులకు మెరుగైన వసుతులను ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ నరసింహులు సూచించారు. అనంతరం మండల అధికారులతో, పాటు హౌసింగ్ బోర్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ అధికారి మరియు మండలం స్పెషల్ ఆఫీసర్ బాలు నాయక్ వెంట మండల అధికారులు పాల్గొన్నారు.

# సకాలంలో టీకాలు వేయండి.. పశు వ్యాధులను అరికట్టండి..

**ఈనెల 15 నుండి నెల రోజుల పాటు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం**

**అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

గాలికుంటు వ్యాధి సోకకుండా ప్రతీ రైతు తమ పశువులకు నివారణ టీకాలను అందించి, పూర్తిస్థాయిలో వ్యాధిని అరికట్టి పశు సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పశు సంపదను పెంచడంతో పాటు వాటి ఆరోగ్య పరిరక్షణకు పశు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా ఈనెల 15వ తేది సోమవారం నుండి అక్టోబర్ 15వ తేదీ నెల రోజుల పాటు పశువులకు గాలి కుంటువ్యాధి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని నిర్దేశించిన గడువులోగా పూర్తిచేసేందుకు చొరవచూపాలన్నారు. నాలుగు నెలల వయసు దాటిన పశువులకు తప్పని సరిగా గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. వ్యాధి వలన పాల ఉత్పత్తి, పని సామర్థ్యం తగ్గి రైతుకు ఆర్థిక నష్టం, పాలు త్రాగే దూడలలో మరణాలు సంభవిస్తాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1 లక్ష 96 వేల 500 గాలికుంటువ్యాధి నిరోధక డోస్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని 314 హాబిటేషన్‌లలో ఈ టీకాలు వేసేందుకు 41 బృందాలను ఏర్పాటుచేయడం జరిగిందని. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. ఎం.హనుమంతరావు, డిప్యూడి డైరెక్టర్ కె. చంద్రశేఖరావు, సహాయ సంచాలకులు ఎం. వెంకటేశ్వరావు, సుజిని పాల్గొన్నారు.

# సూపర్ హిట్ సభ హాస్యాస్పదం

**- ప్రధాన హామీల అమలు మొదలు పెట్టనేలేదు**

**- ఏపిసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డి**

ప్రజాభూమి,కడప



సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ బహిరంగ సభను టిడిపి కూటమి పార్టీలు నిర్వహించడం హాస్యాస్పదమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చేందుకు సూపర్ సిక్స్ హామీలు ప్రధాన కారణమన్నారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినప్పటికీ సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైనవి ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. యువతకు సంబంధించి నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. గడిచిన 15 నెలల కాలంలో ఒక్కొక నిరుద్యోగికీ రూ.45 వేలు టిడిపి కూటమి ఎగ్గొట్టడం జరిగిందన్నారు. అలాగే 19-59 మధ్య వయసు గల ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 1500 లు ఆర్థిక సాయం చేస్తామని సూపర్ సిక్స్ హామీల్లో పేర్కొనడం జరిగిందని, అధికారంలోకి వచ్చి 15 నెలలైందని, అందుకు గాను ఒక్కొక ఆడబిడ్డకు రూ. 22.500 లు టిడిపి కూటమి ఎగ్గొట్టినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని చెప్పారు.. కానీ ఇంతవరకు ఊసే లేదన్నారు. ఒక్కొక్కరికి రూ.60 వేలు చొప్పున ఎగరగొట్టడం జరిగిందన్నారు. మిగిలిన అమలవుతున్న హామీలు పాక్షికంగా అమలవుతున్నాయని, ఈ నైపథ్యంలో సూపర్ హిట్ అని బహిరంగ సభ నిర్వహించడం చాలా హాస్యాస్పదమన్నారు.

# సురక్షిత తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం

**- తాగునీరు కలుషితం కాకుండా అప్రమత్తంగా ఉండాలి**

**- డ్రైయిన్లలో డీ సిల్టేషన్‌కు స్పెషల్ డ్రైవ్ చేపట్టండి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో ప్రజలకు సురక్షిత తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని.. ఎక్కడా తాగునీరు కలుషితం కాకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ లక్ష్మీశ బుధవారం కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా అత్యంత అప్రమత్తంగా ఉండాలని.. డెంగీ, మలేరియా, డయేరియా కేసులు నమోదుకాకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కృషిచేయాలన్నారు. ఎక్కడైనా వ్యాధి కేసు నమోదైతే పరిసర ప్రాంతాలలో ఇంటింటి సర్వే నిర్వహించి, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. క్రమంతప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఎక్కడా వర్షపునీరు నిలిచిపోకుండా చూడాలన్నారు. యాంటీ లార్వాల్ ఆపరేషన్స్‌ను విస్తృత స్థాయిలో చేపట్టాలని ఆదేశించారు. అవసరం మేరకు మెడికల్ క్యాంప్స్ కూడా నిర్వహించాలని స్పష్టం చేశారు. దోమల నియంత్రణతో పాటు సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలు, డిజిటల్ కంటెంట్, వీడియో షార్ట్ క్లిప్పింగ్స్ వంటివాటితో అవగాహన కల్పించాలని ఆదేశించారు. తాగునీటి వాటర్ సోర్స్‌లతో పాటు ఫిల్టర్ పాయింట్లను నిరంతరం తనిఖీ చేయాలని.. ఎక్కడా కలుషితమయ్యే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. తాగునీటికి క్రమంతప్పకుండా పరీక్షలు నిర్వహించి, నివేదికల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. నిలిచిన నీటి నమూనాలకు కూడా బ్యాక్టీరియలాజికల్ పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లు చేపట్టాలని.. ఓవర్‌హెడ్ రిజర్వాయర్ల క్లీనింగ్, క్లోరినైజేషన్ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం, ఆశా, సచివాలయ సిబ్బందితో అధికారులు సమన్వయం చేసుకుంటూ సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రెయిన్లలో డీ సిల్టేషన్‌కు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. వీసీలో డీపీవో పి.లావణ్య కుమారి, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ప్రగతి సూచికలపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**- నాలుగు అంశాల్లో ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ**

**- ఉద్యాన పంటల గ్రామాల వారీ లక్ష్యాల సాధనకు కృషిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా వివిధ విభాగాల కీలక ప్రగతి సూచికల (కేపీఐ) పురోగతిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని.. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన నాలుగు సూచికలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.

బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయి సిబ్బంది, ఉద్యాన శాఖ అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పని దినాల కల్పన, సామాజిక భద్రతా ప్రయోజనాలు అందించడానికి సంబంధించిన అంశాల్లో నిర్దేశించిన నెలవారీ, త్రైమాసిక, వార్షిక లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు సమష్టిగా కృషిచేయాలన్నారు. సగటు వేతనం రూ. 307 ఉపాధి హామీ శ్రామికులకు అందేలా ప్రణాళిక ప్రకారం కృషిచేయాలన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగతికి మార్గంవేసే ఉద్యాన పంటలు దిశగా రైతులను ప్రోత్సహించాలని.. ప్రతి గ్రామానికి ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు చేపట్టేందుకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ ఏడాదికి జిల్లా మొత్తంమీద నాలుగు వేల ఎకరాలను, ప్రతి గ్రామ పంచాయతీకి కనీసం 20 ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటివరకు 3,741 ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా మునగ సాగుకు 894 ఎకరాలను గుర్తించినట్లు వివరించారు. ఉపాధి హామీ పథకంతో ఉచితంగా ఉద్యాన పంటల సాగును చేపట్టవచ్చని.. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. పంటల సాగు చేపట్టిన మొదటి ఏడాదిలో కూడా ఆదాయం వచ్చేలా పప్పులు, కూరగాయల సాగును అంతర పంటలుగా సాగుచేసేలా సహాయసహకారాలు అందించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. మండలాల వారీగా లేబర్ మొబిలైజేషన్, సీసీ రహదారుల నిర్మాణం, పశువుల షెడ్లు, జీవాల షెడ్ల నిర్మాణం, మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం తదితరాలపైనా సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట వేయండి..

**విద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి..**

**హాస్టల్ పరిసరాలు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలి..**

**జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు సంక్షేమ అధికారులు తల్లిదండ్రులతో సమానమని మెరుగైన విద్య బోదన అందించడంతో పాటు ఆరోగ్యం క్రమశిక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా అన్నారు. ఏ. కొండూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) బుధవారం జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహలలో వందలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్ సంక్షేమ అధికారులపై ఆదారిపడి ఉంటుందన్నారు. అధికారులు అత్యంత భాధ్యతతో విద్య ఆరోగ్యం క్రమశిక్షణ వంటి విషయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వసతి గృహ నిర్వహణలో పచ్చదనం, పరిశుభ్రత, పారిశుద్యానికి అత్యంత ప్రాదాన్యతనిచ్చి నిర్వహించినప్పుడు విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి ఆరోగ్యంతో పాటు మెరుగైన విద్యను అభ్యసించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు వసతి గృహాలలో కిచెన్ షెడ్ల నిర్వహణను నిశితంగా పరిశీలించాలని ప్రతి వసతి గృహంలోను ఎటిఎం కిచెన్ గార్డెన్‌ను నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఇందుకు మెడికల్ అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు తాగునీటిని సరఫరా చేసే ఆర్వో ప్లాంట్‌లు, ఓవర్ హెడ్ ట్యాంకు లను ఎప్పటికప్పుడు శుభ్రపరచి ట్యాంకులపై మూతలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్ మరమత్తులకు సంబంధించి తగు ప్రతిపాదనలు సమర్పిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు గ్రీన్ పాస్‌పోర్టు ద్వారా మొక్కలు నాటి సంరక్షించే భాధ్యతను అప్పగించాలన్నారు. విద్యార్థులను కనబిడ్డలవలే భావించి వసతి గృహ సంక్షేమ అధికారి ప్రతి రోజు తప్పక విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని పిల్లల పట్ల మక్కువతో ప్రేమను పంచుతూ క్రమశిక్షణను నేర్పించాలన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు, చెడు అలావాట్ల దరికి చేరకుండా అప్రమత్తతతో నిరంతరం ప్రర్యవేక్షించాలన్నారు. ఇకపై వసతి గృహాలను ఆకస్మిక తనిఖిలు నిర్వహిస్తామని.. ఆలసత్వం వహిస్తే సహించబోనని... నిర్వహణలో లోపాలను గుర్తిస్తే చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం విద్యార్థినుల హాజరు రికార్డులు, తరగతి గదుల బోధన పరిస్థితులు, వసతి గృహం, వంటశాల, ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వసతి గృహంలో అధికారులు అందిస్తున్న విద్య, ఆహారం, వసతి సంబంధిత అనుభవాలను తెలుసుకున్నారు. విద్యార్థినులు ధైర్యంగా చదువుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బందికి బోధన నాణ్యతపై పలు సూచనలు చేశారు. బోధన మెరుగుపరచడం, పాఠశాల నిర్వహణలో క్రమశిక్షణ పాటించడం, విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియా సూచించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్‌డివో కె. మాధవి, తహాశీల్దార్ కె. లక్ష్మీ, ఎంపిడివో ఎస్. శ్రీనివాసరావు, ఎంఇవో కె. కేశవరావు హెూస్టల్ ఎస్‌వో శ్యామల, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఏకగ్రీవంగా టైలర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా పి.వి. కృష్ణారావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణ టైలర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక క్లాత్ మర్చంట్ అసోసియేషన్ హాలు నందు టైలర్స్ యూనియన్ సమావేశం జరిగినది ఈ యొక్క సమావేశంలో సీనియర్ యూనియన్ నాయకులు నగలపాటి సుబ్బయ్య నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది కమిటీ గౌరవ అధ్యక్షులుగా పీవీ కృష్ణారావు అధ్యక్షులుగా వడ్డేపల్లి రాము ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ శ్రీను ఉపాధ్యక్షులుగా ఎస్కే వలి సహాయ కార్యదర్శిగా మొహద్దీన్ ట్రెజరర్ కంచర్ల ధనుష్ గని ఎన్నుకున్నారు కార్యవర్గ సభ్యులుగా పి మోహన్ పి శివ పాలూరి కాశి మాదాల కుమార్ ఎస్ కే జంషీర్ తదితరులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా టైలర్స్ ఎవరైనా ఆపదలో ఉంటే వారిని ఆదుకోవడం జరుగుతుందని టైలర్ చనిపోయిన ఎడల మట్టి ఖర్చులకి 5000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని మార్కాపురం పట్టణ టైలర్ యూనియన్ కి సొంత భవనం ఉందని ఆ భవనాన్ని ప్రజల సౌకర్యార్థం సచివాలయానికి ఇవ్వడం జరిగిందని అధ్యక్షులు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని టైలర్స్ అందరు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది

# తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షునిగామొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్ నియామకం


ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తెలుగుదేశం పార్టీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్ ను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నియమించారు. ఈ సందర్భంగా జాబిర్ హుస్సేన్ బేగ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు కల్పించిన ఈ బాధ్యతను పార్టీ అభివృద్ధికి క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని తెలియ పరిచారు. తనకు ఈ అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రివర్యు నారా లోకేష్ కి, మార్కాపురం గౌరవ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి, కందుల రామిరెడ్డి కి, పట్టణ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీంకి మరియు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పట్టణ మైనారిటీ సెల్ వివరాలు ఉపాధ్యక్షులుగా చిన్న కాసింసాహెబ్ ,షేక్ ఖాసిం వలి జనరల్ సెక్రటరీగా షేక్ ఖాసిం సాహెబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అబ్దుల్ కరీం భాష, షేక్ షఫీ, షేక్ నాగుర్ వలి సెక్రటరీలుగా షేక్ దీనావలి, సయ్యద్ మౌలాలి మరియు షేక్ మస్తాన్ వలీ. నియామకం

## బాలినేని ప్రణీత్ రెడ్డిని సన్మానించి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక

ప్రజాభూమి మార్కాపురం.



జనసేన. అధినేత ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆ కుటుంబానికి పార్టీ తరఫున మంజూరైన బీమా సొమ్మును అందించడానికి మార్కాపురానికి వచ్చిన జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు బాలినేని ప్రణీత్ రెడ్డి ని జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,టిడిపి సీనియర్ నాయకులు గుంటక సుబ్బారెడ్డి. మర్యాదపూర్వకం గా కలిసి దృశ్యాలువతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ఒకరికి ఒకరు సహకరించుకొని సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లాలని గుంటక ను బాలినేని ప్రణీత్ రెడ్డి కోరారు.. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎమ్.ఎన్ రెడ్డి,బాలకృష్ణ అన్వర్ పాల్గొన్నారు..

# రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం- నానో ఎరువులను అలవాటు చేసుకుందాం

**నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని అవగాహన సదస్సులు**

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో రసాయన ఎరువులు వాడకం మరియు నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని మొదలగు అంశాలపై సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ మరియు మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయ్ అధ్యక్షతన తో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడిఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ యూరియా మన రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందని కావలసిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించి తీసుకోవాలని అదే విధంగా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని ఇతర పంటలు సాగు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి బుజ్జిబాయి మాట్లాడుతూ అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడాలని విచక్షణా రహితంగా ఎరువులు వాడరాదు అని రైతులకు తెలిపారు. అదే విధంగా రైతులు భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులను వాడాలని, ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా వాడకం పెంచాలని ఎరువులకు పెట్టే తగ్గిస్తూ నిఖర ఆదాయాన్ని పెంచుకోవాలని, అధికంగా ఎరువులను వాడటం వలన సారవంతమైన భూమి సాగుకు పనికి రాకుండా అవుతుందని రైతులకు వివరించారు.రైతులు ఎవరు కూడా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని వాటికి బదులుగా ఇతర పంటలు సాగు చేసుకునేలా అవగాహన కల్పించారు. రైతులకు కావలసిన ఎరువులు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని వాటి గురించి ఆందోళన చెందనవసరం లేదని వివరించారు. ఎమ్మార్వో మాట్లాడుతూ డీలర్ ఎవరు ఎమ్మార్పీకి ఉంచి ఎరువులు అమ్మ రాదని చెప్పారు. స్పెషల్ ఆఫీసర్ బాలు నాయక్ మాట్లాడుతూ ఎరువుల అవసరం నుంచి ఎక్కువ వాడకండి చెప్పాను. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తాసిల్దార్ స్పెషల్ ఆఫీసర్ బాలు నాయక్ ఏడిఏ బాలాజీ నాయక్ మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు, ఎరువుల డీలర్లు గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,రైతులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
ఏలూరు, పశ్చిమగోదావరి 4
గురువారం , 11 సెప్టెంబర్, 2025

## గర్భిణీ స్త్రీలు ప్రతి రోజు తగినంత వ్యాయామం చేయాలి: డాక్టర్ సుమ

ప్రజా భూమి, కామవరపుకోట



గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు తగినంత వ్యాయామం చేసినట్లయితే తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉంటారని తడికలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుమ అన్నారు. కామవరపుకోట మండలం తడికలపూడి సచివాలయం వన్ దగ్గర 104 వారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో తడికలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవ కాన్పులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. నెలలు నిండిన ప్రతి గర్భిణీ స్త్రీ కూడా ఎలాంటి ఆపరేషన్ లేకుండా సుఖంగా ప్రసవం అయ్యేలాగా ఎలాంటి ఆపరేషన్ పడకుండా ఉండాలి అంటే ప్రతి మహిళ కూడా తాను గర్భం దాల్చిన రోజు నుంచి డెలివరీ అయ్యే సమయం వరకు మంచి ఆరోగ్య అలవాట్లు చేసుకోవాలి.అందులో ముఖ్యంగా పౌష్టిక ఆహారం పండ్లు పాలు గ్రుడ్లు ఆకుకూరలు సమృద్ధిగా ఉండేలాగా చూసుకోవాలి. అంతేకాకుండా ప్రతిరోజు ఉదయం సాయంత్రం తేలికపాటి వాయమాలు చేస్తూ కొద్ది దూరం నడుస్తూ ఉంటే తల్లి కడుపులో పెరిగే బిడ్డ కూడా మంచిగా పెరుగుతూ తల్లికి బిడ్డకి కూడా మంచి ఆరోగ్యం ఏర్పడుతుంది. ఎలాంటి ఆపరేషన్లు లేకుండా డెలివరీ అవుతుంది అని డాక్టర్ సుమ అన్నారు. డాక్టర్ చెప్పినట్టుగా ఆరోగ్యంగా ఉండాలంటే డాక్టర్లు చెప్పినట్టు ఆహార పద్ధతులు నియమాలు పాటిస్తూ మంచి బలమైన పౌష్టికాహారం తీసుకుంటూ ఉంటే ఎలాంటి ఆపరేషన్లు కూడా లేకుండా కానుకలు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమ హెచ్ వి మేడమ్ జయలక్ష్మికాంతం, ఎం ఎల్ .హెచ్ .వి శివలక్ష్మి, ఏఎన్ఎంలు పద్మ, ఆశా వర్కర్స్ వెలువల కుమారి, గుబ్బల రామ తులసి 104 సిబ్బంది గర్భిణీ మహిళలు పాల్గొన్నారు.

## వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసి సమస్య పరిష్కరించాలని కోరిన బొర్రంపాలెం వడ్డీ కులస్తులు

ప్రజా భూమి, టి నర్సాపురం



ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం బొర్రంపాలెం గ్రామం నుంచి వడ్డీ కులస్తులు వారి సొసైటీ చెరువుల సమస్య పరిష్కారం కోసం వడ్డీ కార్పొరేషన్ ఛైర్పర్సన్ శ్రీ ఘంటసాల వెంకటలక్ష్మీ వారి క్యాంప్ కార్యాలయంలో కలిసి సమస్య వివరిస్తూ.. వారి గ్రామంలో మత్స్యకారుల సొసైటీ చెరువుల సభ్యత్వం నుంచి 36 మంది పేర్లను తొలగించారు అని.. ఆ 36 మందిని సొసైటీ లో తిరిగి చేర్చాలని లేదా వారికి ప్రత్యేక సొసైటీ ఏర్పాటు చేయాలనీ కోరారు.. దీనికి ఘంటసాల వెంకటలక్ష్మి స్పందిస్తూ.. స్థానిక ఎమ్మెల్యేతో మరియు మత్స్యకారుల కమిషనర్ తో మాట్లాడి మీ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చేస్తాను అని హామీ ఇచ్చారు..

## రైతులకు ఎరువుల సకాలంనాటి చేయాలి



ప్రజా భూమి, బుట్టాయగూడెం.

రైతులకు ఎరువులను సకాలంలో అందజేయాలని సబ్సిడీపై ఎరువులు ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రభుత్వాన్ని విమర్శించింది. ఈ మేరకు బుధవారం స్థానిక దేవుడు మాన్యం కాలనీ వద్ద మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉయికే చంద్రం అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి మన్న వ కృష్ణ చైతన్య, గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు కారం దారయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చోడెం దుర్గ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను గాలికి వదిలేసిందని, భవిష్యత్తులో దీనిపై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏజెన్సీలో ఆదివాసి బిడ్డల హక్కుల కోసం మరిన్ని పోరాటాలు చేయడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో పరిష్కారం కావాల్సిన సమస్యలు నెలకొని ఉన్నాయని, ప్రభుత్వ పోరంబోకు భూములు గిరిజనులకు చెల్లేటట్లు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. గిరిజనేతర చేతుల్లో ఉన్న వందలాది ఎకరాలు పేద గిరిజనులకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దారయ్య మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, ప్రయోజనాలను కాపాడేందుకు అనేక చట్టాలు ఉన్న గిరిజనులకు న్యాయం జరగడం లేదని అన్నారు. అనేక ప్రభుత్వాలు మారిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని, ఇష్టానుసారంగా నిత్యవసర ధరలు పెంచు కుంటూ పోతున్నారని మండిపడ్డారు. కరెంటు చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి భేతి కిషోర్ మడకం దుర్గారావు, సూర్యచంద్రం, గణేష్, నాగరత్నం, ముత్యాలమ్మ, మునేశ్వరరావు, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ పట్టణ కార్యదర్శిగా కిశోర్

ప్రజా భూమి జంగారెడ్డిగూడెం



వైసీపీ జంగారెడ్డిగూడెం పట్టణ కార్యదర్శిగా రామిశెట్టి కిశోర్ను నియమిస్తూ రాష్ట్ర పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది పార్టీ నాయకులు ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తుందని పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి వస్తుందని కిషోర్ ని కలిసిన పార్టీ పెద్దలు తెలిపారు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కిశోర్ పేర్కొన్నారు

## పరెడ్డి వెంకాయమ్మ జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం

### - శిబిరాన్ని ప్రారంభించిన కొల్లూరి రాంబాబు, పరెడ్డి లక్ష్మి రెడ్డి.

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలోని జంగారెడ్డిగూడెం రాజా హాస్పటల్ డాక్టర్ ముప్పన రాజేష్ రెడ్డి డాక్టర్ సుష్మ ముప్పన ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం పరెడ్డి వెంకాయమ్మ 13వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు పరెడ్డి శ్రీనివాసరెడ్డి,, శారద దంపతులు వెంకాయమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం రాజా హాస్పిటల్ వారు చేస్తున్న సేవలు ఎనలేనివని వారు అందిస్తున్న వైద్య సేవలు మరువలేనివని మా గ్రామ నివాసి కావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని, డాక్టర్ ముప్పన రాజేష్ రెడ్డి మరియు డాక్టర్ సుష్మ ముప్పన దంపతులు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమం ముందుగా గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి రాంబాబు, పరెడ్డి లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ సున్నం ఉషారాణి, ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి, ఎంపీటీసీ కంచర్ల సుధారాణి, తాటియాకుల గూడెం ఎంపీటీసీ సున్నం సురేష్, పైడిమర్ల జగన్మోహన్ రెడ్డి అంబటి పుల్లారెడ్డి పైడిమర్ల ప్రసాద్ రెడ్డి, పరెడ్డి పిచ్చిరెడ్డి, అలవాల వెంకటరెడ్డి, ముప్పిడి సురేష్ రెడ్డి, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, పైడిమర్ల దుర్గా రెడ్డి, పుల్లారెడ్డి, కృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జంగారెడ్డిగూడెం వారిచే నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో డాక్టర్ ముప్పన రాజేష్ రెడ్డి డాక్టర్ సుష్మ, సిబ్బంది కలిసి 352మందికి వివిధ రకాల వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

## బిజెపి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుంది

### బిజెపి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు -వెంకటలక్ష్మి



ప్రజా భూమి, జీలుగుమిల్లి

బిజెపి కుటుంబ సభ్యులను కోల్పోవడం బాధాకరంగా ఉందని, పుట్టిన వారు గిట్టక మాలరని శాస్త్రం బోధిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వెంకటలక్ష్మి అన్నారు. ఇవాళ జీలుగుమిల్లి మండలంలో స్థానిక గ్రామ నివాసి బిజెపి నాయకులు దార వీరభద్రరావు మృతి చెందడం పార్టీకి లోటు అని అన్నారు. కామయ్యపాలెం పంచాయతీలోని పేరం మహాలక్ష్మి మృతి చెందడంతో పేరం జగదీశ్వరరావుని పరామర్శించారు. వీరి ఇరువురికి పార్టీ అండదండలు పుష్కలంగా ఉంటాయని మండల పార్టీ చేదోడు వాదోడుగా ఉంటుందని ఆమె అన్నారు. ఏ కార్యక్రమంలోనైనా బిజెపి నాయకులు మేము ఉంటాము అని ముందుకు ఉంటారని అన్నారు.దారా మధు. పేరం జగదీశ్వరరావు పరామర్శించిన వారిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోరగం వెంకటలక్ష్మిబిజెపి జిల్లా మాజీ ఏలూరు జిల్లా కార్యదర్శి సభ్యులు చాట్ రైతు ప్రసాదు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కేఎల్ ప్రసాద్,బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మణ్ జీలుగుమిల్లి సోషల్ మీడియా కన్వీనర్ బి ఎస్ రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు బాలు, ఊ డా శ్రీనివాసరావు, నెహ్రూ రెడ్డి, సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు ఉన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు గంగాధర్ సన్మానించిన రాజకీయ నాయకులు

ప్రజాభూమి, జీలుగుమిల్లి





గుర్రం గంగాధర రావు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపిక కావడం జరిగింది. అవార్డు గ్రహీత గంగాధర్ ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బర్రింకలపాడు లోని తన క్యాంప్ ఆఫీస్ లో సన్మానించడం జరిగింది . మరెన్నో అవార్డులు పొందాలని పోలవరం నియోజకవర్గానికి పేరు ప్రతిష్టలు తేవాలని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు.ఈ అవార్డు నిమిత్తం 20 వేల రూపాయల క్యాష్ బహుమతి, మెమొంటో, మెడల్, సర్టిఫికెట్లను ముఖ్యమంత్రి చేతుల ద్వారా అందుకున్నారు. జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా తన ఉద్యోగాన్ని ప్రారంభించారు, తర్వాత లక్కవరం మరియు తిరుమలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బుట్టాయిగూడెం రావడం జరిగింది. ఈయన 8 మరియు 9వ తరగతుల జీవ శాస్త్ర పాఠ్య పుస్తక రచయితగా పనిచేశారు. ఎస్సీఆర్టీలో స్టేట్ రిసోర్స్ పర్సన్ గా ఉంటూ అనేక రాష్ట్ర, జిల్లా స్థాయి టీచర్స్ ట్రైనింగ్స్ ని ఇవ్వడం జరిగింది. 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు అవసరమైనటువంటి యూట్యూబ్ లెసన్స్ మరియు లోకాస్ట్.. నోకాస్ట్ అభ్యసన సామాగ్రి అలాగే సైన్స్ మ్యాజికల్ ఇన్స్ట్రుమెంట్స్ ని తయారు చేయడం జరిగింది.ప్రస్తుతం బయాలజీ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, స్కౌట్ అండ్ గైడ్ జిల్లా ప్రోగ్రామ్ కమిటీ కన్వీనర్ గా మరియు జన విజ్ఞాన వేదిక సభ్యుడిగా కొనసాగుతున్నారు. పెద్దలు ,నాయకులు కరాటం రాంబాబు , కరాటం సాయి ,కరాటం రెడ్డి బాబు బుట్టాయిగూడెం గ్రామానికి , జిల్లాకి మంచి పేరు తీసుకొచ్చారని గంగాధర్ ని పలువురు కొనియడారు.

## 6 పతకాలతో మెరిసిన ఏలూరు యువ అథ్లెట్ - అంతర్జాతీయ స్థాయికి ఎంపిక

ప్రజభూమి,ఏలూరు




ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం పంగిడిగూడెంకు చెందిన కస్సే పవన్ కుమార్ తన ప్రతిభతో జాతీయ స్థాయిలో దూసుకెళ్లాడు. పారా అథ్లెటిక్స్‌లో కఠిన సాధనతో ముందుకు సాగుతున్న ఈ యువకుడు కేవలం ఒక నెల వ్యవధిలో రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మొత్తం ఆరు పతకాలు సాధించి అందరి మన్ననలు పొందాడు.

ఆగస్టు 9న విశాఖపట్నం పోలీస్ బ్యారక్స్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్లో మూడు బంగారు పతకాలు గెలిచి తన ప్రతిభను చాటుకున్నాడు. అనంతరం ఆగస్టు 29 నుండి 31 వరకు మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లో జరిగిన జాతీయ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్లో ఒక బంగారు, రెండు వెండి పతకాలు సాధించి రాష్ట్ర, జిల్లా గర్వాన్ని పెంచాడు.

అంతర్జాతీయ స్థాయికి ఎంపిక

ఈ విజయాలతో పాటు డిసెంబర్ 7 నుండి దుబాయ్‌లో జరగనున్న అంతర్జాతీయ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్కు పవన్ కుమార్ ఎంపిక కావడం విశేషం. తన కృషి, పట్టుదలతో దేశానికి పతకాలు అందించాలన్నదే అతని లక్ష్యం.

కుటుంబం – ప్రేరణ

పవన్ విజయాల వెనుక కుటుంబం పెద్ద తోడ్పాటు అందిస్తోంది. అమ్మ వాసంతి, నాన్న రమేశ్, అమ్మమ్మ శశి రేఖ, తాతయ్య కోటేశ్వరరావు ఎప్పుడూ అండగా నిలుస్తుంటారు. అతనికి చిన్ననాటి నుండి మావయ్య డిపల్లి అనిల్ కుమార్ (ఆర్మీ ఉద్యోగి) గొప్ప ప్రేరణగా ఉన్నారు.

కోచ్ – క్రమశిక్షణ

ప్రస్తుతం పవన్ జంగారెడ్డిగూడెం శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. అతను విజయవాడ ఇంద్రాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రన్ అథ్లెటిక్స్ ఫిట్‌నెస్ సెంటర్లో అంతర్జాతీయ సర్టిఫైడ్ కోచ్ జి. వంశి సాయి కిరణ్ మార్గదర్శకత్వంలో ప్రతిరోజూ క్రమశిక్షణతో శిక్షణ పొందుతున్నాడు.

గర్వకారణం

రాష్ట్ర, జాతీయ స్థాయిలలో వరుస విజయాలతో పాటు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే అవకాశం రావడం ఏలూరు జిల్లాకు గర్వకారణంగా మారింది. పట్టుదల, కష్టపడే తత్వం ఉంటే ఏ ఆటంకాన్నైనా అధిగమించవచ్చని పవన్ కుమార్ తన ప్రయాణంతో నిరూపిస్తున్నాడు.

## రక్తహీనత పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి



ప్రజాభూమి, కామవరపుకోట

ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో ఈరోజు సంకల్ప ప్రోగ్రాం లో భాగంగా కిషోరీ బాలబాలికలకు గర్భిణీ స్త్రీలకు బాలికల యొక్క తల్లులకు బలహీనంగా ఉన్న మహిళలకు అందరికీ కూడా రక్తహీనత నివారణ పై తడికలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు అందరూ కూడా ప్రతిరోజు మంచి బలమైన పౌష్టిక ఆహారం తినాలి అని పాలు పండ్లు ఉడకపెట్టిన గుడ్లు ఆకుకూరలు పప్పులు, చిరుధాన్యాలు వంటివి ప్రతిరోజు తీసుకుంటే బలంగా ఉంటారని రక్తహీనత సమస్య వంటివి మహిళలు రావని ఆమె అన్నారు. చిన్నపిల్లల ఆరోగ్యపట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి కూడా ప్రతిరోజు గుడ్డు పాలు ఇచ్చి మంచి ఆహారం పెడుతూ ఉంటే పిల్లలు కూడా బలంగా ఉంది బరువు ఎత్తు పెరుగుతారని ప్రతిరోజు కూడా పిల్లలకు రెండు కోట్ల స్థానం చేపిస్తూ మంచి బట్టలను వాళ్లకి ధరించాలి ప్రతిరోజు భోజనం చేసే ముందు చేతులను పరిశుభ్రంగా ఉంచుకుని భోజనం చేయాలి అంతేకాకుండా అనారోగ్యంతో ఉన్నప్పుడు నీచు పదార్థాలు మాంసం లాంటివి తినకూడదు ఏదైనా కొంచెం జ్వరంగా ఉన్నప్పుడు దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి డాక్టర్ ని సంప్రదించి వారితో వైద్య సేవలు చేయించుకోవాలి ఈ కార్యక్రమంలో వచ్చిన కిషోర్ బాలబాలికలకు గర్భిణీ స్త్రీలకు బలహీనంగా ఉన్న మహిళలకు ఐరన్ టాబ్లెట్ లు ఐరన్ సిరప్ లు ఓ ఆర్ ఎక్స్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తడికలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుమ,అరుణ, ఏఎన్ఎం సుమలత అంగన్వాడి కేంద్రం సూపర్వైజర్ వీర కుమారి, ఆశా వర్కర్లు ధనలక్ష్మి,లూర్దు, మరియమ్మ అంగన్వాడీ టీచర్లు ప్రభ జ్యోతి పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి విజయోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలన చేసిన సభ్యులు బాలరాజు



ప్రజాభూమి, కొయ్యలగూడెం

ఈ నెల 14న కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్ ఆవరణలో జరగనున్న స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభ ఏర్పాట్లను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం పరిశీలించారు.సభా ప్రాంగణంలో పాల్గొనే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహాసభకు కూటమి తరపున మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, శీలం వెంకటేశ్వరరావు, మొగపర్తి సోంబాబు, పారేపల్లి రామారావు, దుగ్గిన శ్రీను, కోన కుమార్ బాబు, జనసేన మండల అధ్యక్షుడు తోట రవి, టిడిపి మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్, బిజెపి మండల అధ్యక్షుడు బొలిశెట్టి వాసు, టౌన్ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేపాల్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి కోసం జిల్లా స్థాయి లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 8977935611 కు సమాచారం తెలియ చెయండి

### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



నేపాల్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వ్యక్తులు, వారి బంధువులు ఎవరైనా అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే, వారి వివరాలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.అటువంటి వారికి సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని 24 %ఇ% 7 కంట్రోల్ రూమ్ నెంబర్ బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో 24%ఇ%7 కంట్రోల్ రూమ్ 8977935611 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఆపదలో చిక్కుకున్నవారికి తక్షణ సహాయం అందించేందుకు కలెక్టరేట్‌లో 24 గంటలపాటు పనిచేసే ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. బాధితులు లేదా వారి కుటుంబ సభ్యులు సంబంధిత కంట్రోల్ నంబర్‌కి సమాచారం అందిస్తే, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా యంత్రాంగం తరపున సహాయక చర్యలు చేపడతామన్నారు.నేపాల్ పరిణామాల దృష్ట్యా న్యూఢిల్లీ తో పాటుగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధితులు లేదా వారి కుటుంబ సభ్యులు ఈ దిగువ కంట్రోల్ రూమ్ లకు సమాచారం అందించి తగిన సహాయం సహాయం పొందవచ్చు అని పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 8977935611ఢిల్లీ ఏపీ భవన్ నంబర్: 9818395787 ఆంధ్రప్రదేశ్ హెల్ప్ లైన్ నంబర్లు: 8632340678, 8500027678

## రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా పోతుల మోహన్ రావు

ప్రజాభూమి, గండేపల్లి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల వెంకన్న చౌదరి (మోహన్ రావు) ను నియమించబడ్డారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా పదకొండు మంది బోర్డు డైరెక్టర్ లుగా ప్రభుత్వం ఎంపిక చేసింది కాకినాడ జిల్లా నుండి మోహన్ రావు కు అవకాశం రావడం పై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు ఆయన స్వగ్రామం గండేపల్లి మండలం సింగరంపాలెంలో సోమవారం రాత్రి పార్టీ శ్రేణులు సంబరాలు చేపట్టారు.ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో డైరెక్టర్ గా నియమించినందుకు కృషిచేసిన స్థానిక శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ కి, జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.జిల్లాలో కమ్మ కులంలో కూడా అనేకమంది పేదవారు ఉన్నారని వారి సంక్షేమానికి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన నియోజకవర్గ నాయకులకు, గండేపల్లి మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో బుధవారం సంకటహర చతుర్థి సందర్భంగా హెూమాలు పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు భాస్కరరావు, శిష్ట శివ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరానికి చెందిన కనెక్ట్ మొబైల్ ఎండి నాగేంద్ర ప్రసన్న దంపతుల చేతుల మీదుగా ఈ హెూమాలు జరిపించి,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడుబోయిన శ్రీను, శివరామకృష్ణ, గంగా ధరరావు, ప్రకాష్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## మోహన్ రావుకి శుభాకాంక్షలు తెలియజేసిన కమ్మ సంఘం

ప్రజాభూమి గండేపల్లి .



గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామం లోని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల వెంకన్న చౌదరి (మోహన్ రావు) ను ఆయన స్వగృహంలో జగ్గంపేట నియోజకవర్గం కమ్మ సంఘం నాయకులు ఆయనను ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేసి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ సోమవారం రాత్రి అమరావతి టిడిపి కార్యాలయం నుండి నాకు రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం కల్పించినట్టు ఫోను వచ్చిందని, వెంటనే మా ఆరాధ్య దైవం జ్యోతుల నెహ్రూకి,మా యువ నాయకుడు జ్యోతుల నవీన్ కి ఫోన్ చేసి తెలియజేయడం జరిగింది అన్నారు.వారు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారన్నారు. కమ్మ సంఘం ప్రెసిడెంట్ కురుకూరి రాంబాబు, ముంద్రు ఎర్రబాబు,బొల్లం రెడ్డి రామకృష్ణ,సుంకవల్లి రాజు పాలచర్ల నాగేంద్ర చౌదరి, దాసర శ్రీను,దాపర్తి సీతారామయ్య, విప్పెర్ల బాబి, వల్లూరి గంగాధర్, గుణం శ్రీను, కందుల వీరబాబు, కమ్మ సంఘం పెద్దలు మోహన్ రావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు కి అన్నవరం లో ఘన స్వాగతం


ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్ శ్రీ కొమ్ములు తిరుపతికుమార్ (కన్నబాబు)వారి బృందం. ఆంధ్రప్రదేశ్ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్గా నియమితులైన తర్వాత ,తొలిసారిగా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామివారిని దర్శించేందుకు కొమ్ములు తిరుపతికుమార్ (కన్నబాబు) తన బృందంతో కలిసి ఆలయానికి వెళ్లారు. స్వామివారి దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ వేదపండితులు, అర్చకులు హృదయపూర్వకంగా ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కృపాసాక్షాత్కారం కోసం కన్నబాబు కి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో అన్నవరం టీడీపీ నాయకులు పాల్గున్నారు.

## వైఎస్ఆర్సిపి నాయకుడు పిల్లి సూర్యప్రకాష్ ముదునూరికి సంఘీభావం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు తండ్రి , 86 ఏళ్ల వయసున్న ముదునూరి రామరాజు పై రాజకీయ కుట్రల నేపథ్యంలో అన్యాయంగా అక్రమ కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ పరిణామంపై వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షులుఅండ్ రామచంద్రపురం నియోజవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ కలిసి ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు నివాసానికి వెళ్లి సంఘటన వివరాలు తెలుసుకుని సంఘీభావం తెలిపారు.

## విశ్వకర్మ జయంతి వైభవంగా నిర్వహించాలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణానికి చెందిన కాకినాడ జిల్లా శ్రీ విరాట్ విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ పెంటపాటి వీరబాబు సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి కార్యక్రమం గురించి జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ప్రధాన కార్యదర్శి, దాట్ల కృష్ణ వర్మనీ కలవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్మ,సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని సర్వ మానవాళిని సృష్టించినటువంటి దేవ శిల్పి విశ్వకర్మ భగవానుడు జయంతి అత్యంత వైభవంగా నిర్వహించాలి.జిల్లా విశ్వబ్రాహ్మణులకు అలాగే సర్వ మానవాళికి తెలియజేయడం జరిగింది.అదే రోజు ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని పీఎం విశ్వకర్మ ప్రచార యోజన అనే కార్యక్రమాన్ని తీసుకుని తద్వారా 18 కులాలకి ఈ విశ్వకర్మ పేరు మీదగా అత్యంత న్యాయపరమైనటువంటి ఆర్థికపరమైనటువంటి విషయాలపై చేదోడు కల్పించినటువంటి భారత ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు కూడా తెలియజేయాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా బిజెపి ఒబిసి మోర్చ జనరల్ సెక్రెటరీ కాకినాడ జిల్లా శ్రీ విరాట్ విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు సామాజిక సేవా పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ పెంటపాటి వీరబాబు, సలహాదారులు బ్రహ్మశ్రీ వేముల రామకృష్ణ, మహిళా అధ్యక్షురాలు వెదురుపర్తి గాయత్రి అప్పాజీ, జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మశ్రీ కొసనా నారాయణమూర్తి,జిల్లా ప్రచార కార్యదర్శి బ్రహ్మశ్రీ మండా బ్రహ్మజీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చెయ్యొద్దు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురంలో కండవల్లి లోవరాజు బీఎస్పీ కాకినాడ జిల్లా జెనరల్ సెక్రటరీ పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జి. పిఠాపురం పట్టణం ఆర్ఆర్బి హెచ్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణలో మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చెయ్యొద్దు అని విద్యార్థులతో నిరసన తెలియచేశారు.ఈ సందర్భంగా లోవరాజు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే సంవత్సరం దాటిన కూడా రాష్ట్రంలో సమస్యలు ఇంకా సమస్యలుగానే ఉన్నాయి.ఏవీ పరిష్కారం కాలేదు అన్నారు.ఇది ఇలాగ ఉంటే కొత్తగా పిపిపి అని కొత్త మోడల్ తీసుకొచ్చి మొత్తం మన రాష్ట్రంలో ఉండే గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను ప్రవీవేటుపరం చెయ్యాలని చూస్తుంది అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే మన రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వెనకబడ్డ అన్ని కులాల ప్రజలు,విద్యార్థులు చదువుకు దూరం కావాలి.డబ్బులు కట్టి ఇంకెలా చదువుతారు అని ప్రశ్నించారు. రెక్కాడితే గానీ డొక్కా ఆడని మధ్యతరగతి కుటుంబాలు అన్నీ కానీ ఈరోజు మీరు కూటమిలో ఉండి చేసే పనులు ఇవి, ఎప్పుడూ చంద్రబాబు సీఎం పదవి ఎక్కిన ఎక్కువ ప్రయివేటు సంస్థలు మీదే ఎక్కువ మొగ్గు చూపుతుంటారు అని అన్నారు.మీకు ఏమన్నా ప్రజలకు కానీ విద్యార్థులకు గానీ మంచిపని చెయ్యాలనిపిస్తే ఇంకొన్ని గవర్నమెంట్ కళాశాలను కట్టించండి అంతే తప్ప ఉన్న గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చెయ్యొద్దు.అలా చెయ్యాలనిచూస్తే బీఎస్పీ పార్టీ చూస్తూ ఊరుకోదు అని రాష్ట్ర వ్యాప్తంగా,దేశ వ్యాప్తంగా నిరసిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ జిఓలను వెనక్కి తీసుకుని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను అలాగే కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీటిడి లో పనిచేస్తున్న కాంట్రాక్టులెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజ్ చేయడం హర్షనీయం

### సీఎం కృతజ్ఞతలు తెలిపిన కాంట్రాక్టు లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఎన్నో ఏళ్లుగా అరకొరక వేతనాలతో,అనేక ఇబ్బందులు పడుతూ కాంట్రాక్టు లెక్చరర్స్ గా పని చేస్తున్న వారి సర్వీస్ క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు తిరుమల తిరుపతి పాలక మండలికి,ముఖ్యమంత్రి చంద్రబాబు కి,విద్యా శాఖా మాత్యులు నారా లోకేష్ కి, టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డా.వై.జాన్ బాబు, మాణిక్యంగొర్ల సంయుక్త%శీ%గా బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాణిక్యం గొర్ల మాట్లాడుతూ చిట్ట చివరి దశలో ఉన్న ప్రభుత్వజూనియర్,డిగ్రీ,పాలిటెక్నిక్ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పునః ప్రారంభించి మా జీవితాల్లో కూడా వెలుగులు నింపాలని సీఎం చంద్రబాబుకి విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం మమ్మల్ని పూర్తిగా నమ్మించి ఎలక్షన్ కోడ్ వచ్చే వరకు తాత్సారం చేసి,నిలువునా గొంతుకోసిందని ఆవేదన వ్యక్తం చేశారు.నాడు ముఖ్యమంత్రిగా ఈ కాంట్రాక్టు లెక్చరర్స్ వ్యవస్థకి నారు పోసిన చంద్రబాబే నేడు చివరి దశలో ఉన్న రెగ్యులరైజేషన్ ప్రక్రియ పునః ప్రారంభించి వెంటనే ఉత్తర్వులు జారీ చేసి నీరు పోయాలని కోరారు.ఇప్పటికే చాలా మంది పదవీవిరమణ చేయడం,మరికొద్ది మంది వివిధ కారణాల రీత్యా చనిపోవడంతో వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాపోయారు.మిగిలిన ఉన్న వారిలో కూడా చాలామందికి 5 నుంచి 10 సంవత్సరాల లోపు మాత్రమే సర్వీస్ ఉంటుందని తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర నాయకులు బిజె గాంధీ,రత్నకుమారి,శాం కిరణ్,ఉమాదేవి,శేషగిరి,లతా తదితరులు న్నారు.

## అనంతపురంలో "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" విజయోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

అనంతపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నేడు నిర్వహించనున్న "సూపర్ సిక్స్ -సూపర్ హిట్" విజయోత్సవ కార్యక్రమానికి హాజరుకావడానికి అనంతపురానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వెళ్లారు.ఈ సందర్భంగా అనంతపురం అండ్ బి గెస్ట్ హౌస్లో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి శాసనసభ్యురాలు బండారు శ్రావణి భూమా అఖిలప్రియ మరియు ఇతర ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ఈ కార్యక్రమం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ, ప్రజాసేవలో అందరూ కలిసి పని చేయాలనే సంకల్పాన్ని ఈ సమావేశం మరింత బలపరిచింది.

## జిల్లా, మండల ఉత్తమ స్థాయి ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ప్రజాభూమి రౌతులపూడి

ఈనెల 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండలం నుండి జిల్లా, మండల ఉపాధ్యాయులుగా ఎంపికైన అవార్డు గ్రహీతలను బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎం ఆర్ సి కార్యాలయం నందు శాలువా కప్పి, మెమెంటో ఇచ్చి ఘనంగా సన్మానించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఏ. మల్లవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యర్రా శ్రీనివాస్, బలరాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోడు ప్రసన్న ఎంపికయి అవార్డు స్వీకరించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా గిడజాం యు. పి. స్కూలు ఉపాధ్యాయురాలుఏ. ఉమామహేశ్వరి, ఎస్ అగ్రహారం హై స్కూల్ ఉపాధ్యాయుడు ఎల్. రమణబాబు, బలరాంపురం హై స్కూల్ ఉపాధ్యాయురాలుజి. సీతాకుమారి, ములగపూడి హై స్కూల్ ఉపాధ్యాయుడు ఈ. దేవరాజు, శృంగవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడుబి. లక్ష్మణరావు, రాజవరం యుపి స్కూల్ ఉపాధ్యాయుడు కే చిట్టిబాబు ఎంపికయ్యారు. సన్మాన గ్రహీతలను ఎంఈఓ లు కే సతీష్, గాడి కొండబాబు అభినందించారు. అదేవిధంగా యు టి ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కే.హరిబాబు, వి. అచ్చిరాజు, నాగరాజు, యల్లయ్య, రాంబాబు, రమణమూర్తి, తాతబాబు, రమేష్, రామచంద్ర రావు తదితరులు అభినందనలు తెలిపారు.

## దలే చిట్టిబాబు కుటుంబ సభ్యులతో జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా ముచ్చట్లు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



మాజీ మంత్రి,కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా బంధువులైన ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి గ్రామానికి చెందిన జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ దలే చిట్టిబాబు ఇంటికి బుధవారం గృహసందర్శనకు వచ్చారు.ఈ సందర్భంగా ఆత్మీయ వాతావరణంలో పలువురితో కాసేపు ముచ్చటించారు.దాడిశెట్టి రాజాకి కుటుంబ సభ్యులు ఆత్మీయంగా స్వాగతం పలికారు.పరస్పర పరిచయాలు,కుటుంబ విషయాలు,స్థానిక పరిస్థితులపై చర్చలు జరిగాయి.ఆయన పర్యటనతో దలే చిట్టిబాబు కుటుంబ సభ్యులు సాధారణంగా,స్నేహపూర్వకంగా వ్యవహరించడంతో ఆ గృహసందర్శన ప్రత్యేకత సంతరించుకుంది.ఈ సందర్శన విషయం స్థానిక రాజకీయ వర్గాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,ప్రత్తిపాడు వైసీపీ నేత గుడాల వెంకట రత్నం,వైస్ ఎంపీపీ బంకు శ్రీను,శేరు కృష్ణ,గోళ్ల శేఖర్ తదితరులు మాజీ మంత్రి దాడిశెట్టి రాజాతో తాజా రాజకీయ పరిస్థితులపై కాసేపు ముచ్చటించిన అనంతరం ఆయనతో దలే చిట్టిబాబు కుటుంబ సభ్యులతో పాటు నాయకులు సహపంక్తి భోజనం చేశారు.

## కొత్తపేట నియోజకవర్గ సంస్కృతిక విభాగం ఉపాధ్యక్షులుగా గార్లపాటి

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం – కొత్తపేట నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ పదవులను తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రకటించింది. అందులో భాగంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం ఉపాధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి గోపలకృష్ణ మూర్తి ని నియమించింది. ఈ సందర్బంగా నియోజకవర్గ నాయకులు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యనందరావు, నాయకులు తనకపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు పై విమర్శించే అర్హత లేదు

### బొజ్జ ఐశ్వర్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### మండిపడిన బండారులంక మహిళలు

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం

అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామం పంచాయతీ వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు.బండారులకు గ్రామం పైన ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు పైన విమర్శలు చేసిన బొజ్జ ఐశ్వర్య అనే మహిళ ఏ ఊరు నుంచి మాట్లాడుతుందో మాకు తెలియాలని అసలు బండారులంకలో ఆమెకు ఓటు ఉందా ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తున్న బొజ్జ ఐశ్వర్య పై చట్టపరిమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని బండారులంక మహిళలు మండిపడ్డారు. పెనుమాల సునీత ఏడుకొండలు మాట్లాడుతూ అమలాపురం అంటే అభివృద్ధి అభివృద్ధి అంటే ఆనందరావు అని సగరవంగా చెప్పగలమని బొజ్జ ఐశ్వర్య ఏం మాట్లాడుతుందో తెలియకుండా మాట్లాడుతుందని అసలు బండారులంక గురించి ఆమె కు ఏమి తెలుసో తెలపాలని ఆనందరావు చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదా




గత ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధి ఈ ప్రభుత్వంలో చేస్తున్నప్పుడు కళ్ళకు కట్టినట్టు కనపడుతున్న ఈదరపల్లి వంతెన నడిపూడి వంతెనలు చూసి మాట్లాడాలని హెచ్చరించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చింతా శంకర మూర్తి, పిచ్చుక శ్యామ్, మాజీ ఎంపిటిసి మాడా మాధవి,కాశిన బాబి గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బొజ్జ ఐశ్వర్య పై మండిపడ్డారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

గురువారం , 11 సెప్టెంబర్, 2025


## ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తా

### -కొండూరు వేణుగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు అన్ని విధాలా సహకరిస్తానని వైకాపా మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ పై భాగంలో భవన నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సమీపంలో బుధవారం ఎయిర్ పాలీ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం కొండూరు వేణుగోపాల్ రెడ్డి ప్రెస్ క్లబ్ కి విచ్చేసి పాత్రికేయులకు ఆప్యాయంగా పలకరించారు. ప్రెస్ క్లబ్ కు నూతన శోభ తీసుకురావడం చాలా సంతోషమని, ఇంకా అవసరమైతే తన వంతు సహాయం చేస్తానని పేర్కొన్నారు. ఇందుకు స్పందించిన పాత్రికేయులు ప్రెస్ క్లబ్ పై భాగంలో రెండు రూములు నిర్మించాలని కోరారు. ఆయన వెంటనే రెండు రూముల నిర్మాణానికి అవసరమైన రూ. 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. పాత్రికేయులు కొండూరు వేణుగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ పై అవగాహన సదస్సు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని యస్.డి. జి.యస్. కళాశాలలో బుధవారం విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన సదస్సులు నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు సుధాకర్, కొల్లప్ప, రమాదేవి శక్తి యాప్ ఏ విధంగా డౌన్ లోడ్ చేసుకోవాలి, యాప్ వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయాలను వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జె. యస్. వి.యస్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. శక్తి యాప్ గురించి సమగ్రంగా విద్యార్థులకు తెలియజేశారు. మహిళల రక్షణ కోసం శక్తి యాప్ ను, ఉపయోగించాలని సూచించారు. ఈ యాప్ ఉంటే నిరంతరం ఓ సోదరుడు మీ వెన్నంట తోడుగా ఉన్నట్టేనని, మహిళల చేతిలో ఇది పాశుపతాస్త్రమని పేర్కొన్నారు. పోలీసులు శక్తి యాప్ లోని ఏ ఫిచర్లుఏ పరిస్థితుల్లో ఎలా ఉపయోగపడతాయో విద్యార్థులకు తెలియజేశారు. ఎస్ ఓ ఎస్ ఆప్షన్ పై నొక్కితే 10 సెకండ్ల నిడివి గల వీడియో, ఆడియో ఆటోమేటిగ్గారికార్డు ఘటనా స్థలం, లొకేషన్ తో పాటు సహా పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం చేరిపోతుందని తెలిపారు. యాప్ సెట్టింగ్స్ లోని హ్యాండ్ గెస్ట్ ర్ అనే ఆప్షన్ ఆన్ చేసుకొని పెట్టుకుంటే ఎస్.ఓ.ఎస్ మీట నొక్కి లేని పరిస్థితులలో ఉన్న సరే, ఫోను అటు ఇటు గట్టిగా ఊపితే పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందుతుందని, చిన్నారులు అదృశ్యమైతే, ఆచూకీ కనుగొనేందుకు వారి పేరు వయస, చివరిసారిగా చూసిన లొకేషన్, ఫోటో తదితర వివరాలు అప్ లోడ్ చేస్తే పోలీసులు స్పందించి చర్యలు తీసుకుంటారని వివరించారు..ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్, సమన్వయకర్త బి.రాజన్న, యన్.సి.సి లెఫ్ట్ నెంట్, యమ్.ఆర్.ఫణింద్ర అధ్యాపకులు పాల్గొన్నారు.

## వాణిజ్య సముదాయాలు సబ్ లీజుకు ఇస్తే కఠిన చర్యలు

### -బకాయి 15 రోజుల్లో చెల్లించాలి

### -వక్ఫ్ బోర్డు ఇన్స్ పెక్టర్ నజీర్ సాహెబ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని జామీయ మసీదు అధీనంలో ఉన్న వాణిజ్య భవనాలను లీజుకు తీసుకున్న వారు సబ్ లీజుకు ఇచ్చినట్లు తేలితే వారిపై కఠిన చర్యలను తీసుకోవాల్సి ఉంటుందని లీజుదారులకు వక్ఫ్ బోర్డు ఇన్స్ పెక్టర్ నజీర్ సాహెబ్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని అల్ హిలాల్ పాఠశాల ఆవరణలో ఉన్న జామీయ మసీదు కార్యాలయంలో లీజుదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ%శీ%గా ఆయన మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల నుండి జామీయా మసీదు కమిటీ బాడుగలు పెంచాల్సి ఉన్నప్పటికి పెంచలేదన్నారు. ప్రతి సంవత్సరానికి 10 శాతం ప్రకారం పెంచకపోవడంతో మార్కెట్ రేటు ప్రకారం కూడా ప్రస్తుత వక్ఫ్ అస్తులు గదుల బాడుగలు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. వక్ఫ్ చట్టం 1995 (2025) ప్రకారం పెంచాల్సి ఉందన్నారు. దీనికి అద్దెకు ఉంటున్న వారు పెంచడానికి అంగీకరించారని, . అదే విధంగా వక్ఫ్ చట్ట ప్రకారం సబ్ లీజుకు ఇవ్వడం చట్టరీత్యా నేరమని లీజు దారులకు సూచించారు. దీంతో పాటు ప్రస్తుతం అద్దెకు ఉంటున్న 26 అద్దెలు సరిగా చెల్లించడం లేదన్నారు. మొత్తం రూ.26.65 లక్షలు బకాయిలు ఉన్నాయన్నారు. వీరందరూ 15 రోజులలోపు చెల్లించాలన్నారు. సకాలంలో చెల్లించక పోతే 16వ రోజు వారి లీజును రద్దు పరచి, చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ బాడుగల నుండి వచ్చిన ఆదాయంలో అవసరానికనుగుణంగా స్థానిక పేద ముస్లిం ప్రజలు, విద్యార్థుల సంక్షేమం కోసం చట్ట ప్రకారం ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వక్ఫ్ అధికారి అబ్దుల్ ఖాదీర్ తో పాటు లీజుదారులు పాల్గొన్నారు.



## పాడి రైతులను అన్ని విధాలా ఆదుకోవాలి

### -అఖిల భారత రైతు, వ్యవసాయ కూలీల ర్యాలీ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక శాతం రైతులు ఆధారపడి జీవనం సాగిస్తున్న పాడి పరిశ్రమను అనే విధాలా ఆదుకోవాలని అఖిల భారత వ్యవసాయ, కూలీల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకెకెఎంఎస్ శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి వి.రంగనాయకులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం.గిరీష్ మాట్లాడుతూ, జిలాల్లో వేలాదిమంది రైతులు పాల ఉత్పత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పాడి పరిశ్రమ వైపు దృష్టి సారిస్తున్నారన్నారు. మరోవైపు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలు మారినా హంద్రీనీవా ప్రాజెక్ట్ కు నికరజలాలు కేటాయించకపోవడంతో పంటలు పండించడం కష్టంగా తయారయిందని వాపోయారు. అయితే ప్రస్తుతం అన్ని వస్తువుల ధరలు పెరగడం, దాణా ధరలు విపరీతంగా పెరగడం, పశువుల ధరలు పెరగడం,గడ్డి పెంపకం అనేది ఎక్కువ ఖర్చుతో కూడుకొని ఉండడం, పాలకు సరియైన గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి వాటివల్ల పాడి రైతులు తీవంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కొన్ని సమయాలలో డైరీ నిర్వాహకులు పాలు వద్దు అనడం జరుగుతుందని, ఇప్పటికే చాలా మంది రైతులు పశువులు అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రైతుల జీవన పరిస్థితులు మరింత అధ్వానంగా మారే పరిస్థితి ఉందని తెలిపారు. వెంటనే హిందూపురం లోని ప్రభుత్వ డైరీని పునరుద్ధరణ చేయాలని, సబ్సిడీ ధరలకు ప్రభుత్వం దాణా అన్ని ప్రాంతాల రైతులకు అందచేయాలని, గత ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులకు లీటర్ పై 5/-రూపాయలు అదనంగా ఇవ్వాలని, పశువులకు బీమా పథకాన్ని కొనసాగించాలని, జిల్లా లో గడ్డి పెంపకానికి ప్రభుత్వం ఆర్థికంగా సహకారం అందించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంజీవరాయప్ప, నాగిరెడ్డి, కీర్తి, వివిధ ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత పక్షోత్సవాలను విజయవంతం చేద్దాం....

### -సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగే స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత పక్షోత్సవాలను విజయ వంతం చేద్దామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం కమిషనర్ తన ఛాంబర్ లో ఈ విషయంపై మున్సిపల్ ఎంఈ దస్తగిరితో కలిసి శానిటరీ ఇన్స్ పెక్టర్లు, శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు పక్షం రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత పక్షోత్సవాలలో భాగంగా సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి కార్యదర్శి తమ సచివాలయ పరిధిలో ఈ నెల 14వ తేదీ నాటికి సిటియులను గుర్తించి మ్యాపింగ్ పూర్తి చేసి, పోర్టల్ లో అప్ లోడ్ చేయాలన్నారు. 15వ తేదీ స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛతపై ప్రచారాలను ముమ్మరం చేస్తూ, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. 25న స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శ్రమదాన కార్యక్రమం నిర్వహించి బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు రోగాల బారిన పడే అవకాశం ఉన్న నేపథ్యంలో కార్మికులకు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఇచ్చే కార్యక్రమం సఫాయి సురక్ష అని వివరించారు. సఫాయిమిత్ర సురక్ష శిబిరాలను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు, సంక్షేమ చర్యలు తీసుకోవాలన్నారు. క్లీన్ గ్రీన్ ఉత్సవ్లో భాగంగా ప్రజలతో కలిసి పర్యావరణ పరిరక్షణపై ప్రచారం, మొక్కలు నాటడం చేపట్టాలన్నారు. చివరి రోజు అక్టోబర్ 2వ తేదిన పారిశుద్ధ్య కార్మికులు, సఫాయిమిత్రులు, ప్రజలు, స్వచ్ఛంద సేవకులతో కార్యక్రమాలకు సహకరించిన వారిని గుర్తించి వారికి సన్మానించాలన్నారు. ఉన్నతమైన వారికి స్వచ్ఛతా హీ సేవ అవార్డులను ప్రదానం చేయాలన్నారు. సఫాయిమిత్రులు, పారిశుద్ధ్య కార్మికులకు వారి అంకితభావ సేవకు ప్రశంసగా సంక్షేమ ప్రయోజనాలను అందించడానికి కార్మికులను గుర్తించాలన్నారు. ఈ పక్షోత్సవాలను అందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమాలను నిర్వహించడంలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీయర్లతో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్లు శంకర్, నిజాంతో పాటు శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు

## గుత్తి కోటలో వారసత్వ ఉద్యానవనం ఏర్పాటు చేయండి

### - నార్పల మండల గ్రామాలకు సత్యసాయి నీటిని అందించాలి

### - రైతులకు డ్రిప్పు ప్రయోజనాన్ని అందించాలి

### - సీఎం నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అనంతపురం ఎంపీ అంబికా పలు విన్నపాలు

ప్రజాభూమి, అనంతపురము



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంటు నియోజకవర్గంలోని పలు సమస్యలపై విన్నవించారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆయన సీఎం చంద్రబాబుకు వినతిపత్రం సమర్పించారు.

అనంతపురములో బుధవారం నిర్వహించిన "సూపర్-సిక్స్ – సూపర్ హిట్" విజయోత్సవ సభ నేపథ్యంలో ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గుత్తి కోట ప్రాంగణంలో వినోద వారసత్వ ఉద్యానవనాన్ని ఏర్పాటు చేయాలని, మన సంప్రదాయాలు, జానపద కథలు, ఆవశ్యక చరిత్రను నిర్వహించుకోవడానికి వారసత్వాన్ని స్వీకరించే పథకం కింద గుత్తి కోటను చేర్చాలని కోరారు.

కార్మికులకు జీవనోపాధి కల్పించడానికి ఎఫ్సీఐ తిమ్మంచెర్ల గోడౌన్ల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ కార్యకలాపాలను అమలు చేయడంలో 2000 కుటుంబాలు ఉన్నాయని పేర్కొన్నారు. నార్పల మండల గ్రామాలకు సురక్షితమైన, తగినంత తాగునీటిని సరఫరా చేసేందుకు, స్థిరమైన పరిష్కారాన్ని అందించడానికి, చిత్రావతి జలాశయం, తాడిమర్రి మండలం, ఏకమదంపల్లి గ్రామం వరకు 3 కిలోమీటర్లు విస్తరించి శ్రీ సత్యసాయి నీటి నిల్వకు అనుసంధానించాలని విజ్ఞప్తి చేశారు. 90% డ్రిప్ అమలులో మొత్తం భూమి (10 ఎకరాల కంటే ఎక్కువ) తో సంబంధం లేకుండా, అర్హత ఉన్న రైతులందరికీ నీటిపారుదల సబ్సిడీ, ఈ పథకానికి సమాన ప్రాప్యతను నిర్ధారించడానికి ప్రతి రైతుకు గరిష్టంగా 10 ఎకరాల ప్రయోజనాన్ని పరిమితం చేయాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ వాటర్ షెడ్ పథకాల కింద పనిచేస్తున్న

ఎఫ్ టి ఈఎస్ లకు 23% పిఆర్సి, గ్రేడ్ ఫిక్సేషన్, గ్రాట్యుటీ బెనిఫిట్స్, అలవెన్సులను బేసిక్ జీతంలో విలీనం చేయడం, హెల్త్ కార్డులు అందించాలని కోరారు. అలాగే, అవుట్సోర్స్ సిబ్బందిని ఎఫ్ టి ఈలుగా లుగా మార్చడంతో పాటు ఎఫ్ టి ఈలకు స్థిరమైన జీవనోపాధిని అందించడానికి సీఈవో అండ్ ఏ ఏల హోదా మార్పు వంటి దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సర్వీస్%స్త్ర% ప్రయోజనాల అమలు చేయాలని ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు.

## లేపాక్షి పీహెచ్ సీ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఉపవైద్యాధికారి

ప్రజా భూమి, లేపాక్షి



లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శ్రీ సత్య సాయి జిల్లా ఉపవైద్యాధికారి మంజు వాణి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని డాక్టర్ రాజ్ కుమార్ కు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై డాక్టర్ తో చర్చించారు. ఓపి రిజిస్టర్ ను పరిశీలించారు. మందుల గదిని, రిజిస్టర్ను తనిఖీ చేశారు. వార్డులను మరింత పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు . హాజరు పట్టికను చూశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడుతూ, వర్షాకాలంలో కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో ముందు చూపుతో పనిచేస్తే సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సీతాలక్ష్మి, ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రహ్మణ్యం, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి,ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## సూపర్ సిక్స్, సూపర్ హిట్ కార్యక్రమానికి తరలిన టిడిపి శ్రేణులు

ప్రజా భూమి,లేపాక్షి



లేపాక్షి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పంచాయితీ గ్రామాల నుండి బుధవారం అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. మండల కేంద్రమైన లేపాక్షిలో టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, టిడిపి మండల కోఆర్డినేటర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ల ఆధ్వర్యంలో వందలాది మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు అనంతపురం తరలి వెళ్లారు. లేపాక్షి లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని 15 నెలల్లో ఎన్డీఏ ప్రభుత్వం చేసిందన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా అమలు చేస్తామన్న సూపర్ సిక్స్ పథకాలను అనతి కాలంలోనే అమలు చేయడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలసి అనంతపురంలో నిర్వహిస్తున్న భారీ కార్యక్రమానికి లేపాక్షి టిడిపి నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ బాలాజీ,టిడిపి నాయకులు సూర్య ప్రకాష్, గంగిరెడ్డి, అంగడి అంజి, గలిబి పల్లి శంకర్, గోవిందు, డిష్ మంజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బస్సుల్లో అనంతపురం కార్యక్రమానికి తరలి వెళ్లారు.

## మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని కాపాడండి

### మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని రిజర్వు స్థలాలలో అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్నారని,ఆ రిజర్వ్ స్థలాలను కాపాడాలని కోరుతూ మున్సిపల్ చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు శంషాద్ బేగం, జయరాం రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,27వ వార్డు వైయస్సార్ కాలనీలో పాఠశాల పక్కన ఉన్న మున్సిపల్ రిజర్వు స్థలములో జెసిబి లతో ఇష్టారాజ్యంగా తవ్వడముతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు.అక్కడే కాకుండా ఎక్కడ మున్సిపల్ పరిధిలో ఖాళీ స్థలాలు కనపడితే అక్కడ అధికార పార్టీ అండ చూసుకొని కొంతమంది గుంతలు పెట్టి మట్టి తవ్వుకొని వెళుతున్నారని తెలిపారు.ఆ గుంతల్లో నీరు చేరి ప్రమాదాలు సంభవించే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ అధికారులకు సమాచారం తెలిసిన కూడా ఏ చర్యలు తీసుకోకపోవడం సరైన పద్ధతి కాదు అని తెలిపారు. ఇలాగే తవ్వకాలు కొనసాగితే మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.కావున రిజర్వ్ స్థలాలపై దృష్టి పెట్టి మున్సిపల్ పరిధిలో గల రిజర్వ్ స్థలాలను గుర్తించి అక్కడ కంచే ఏర్పాటు చేసి వాటిని కాపాడాలని వారు తెలిపారు. స్పందించిన ఇంచార్జ్ కమిషనర్ మాట్లాడుతూ, అధికారులతో వెంటనే విచారణ చేపట్టి తగిన న్యాయం చేపడతామని తెలిపారు.

## ఆకలిగొన్న వారికి ఆకలి తీర్చడమే మా ధ్యేయం

### తారక్ చేయుత ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం పట్టణంలో ఎక్కడైనా సరే ఆకలిగొన్న వారికి ఆకలి తీర్చడమే మా దేయమని తారక్ చేయుత ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత ఐదు సంవత్సరాలుగా రాత్రిపూట ఆకలిగొన్న వారికి కడుపునిండా భోజనాన్ని తామే స్వయంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.దాతల సహాయ సహకారములు తో దిగ్విజయంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ దాతలు అందరికీ పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగానే నేడు పట్టణంలోని రైల్వే స్టేషన్ గాంధీ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్టీసీ బస్టాండ్ ల వద్ద గల అనాధలకు, బిచ్చగాళ్లకు స్వయంగా భోజన ప్యాకెట్లను,వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేసాం అని తెలిపారు.ఈ తారక్ చేయూత ట్రస్ట్ చేస్తున్న సేవలను దాతలు ప్రశంసిస్తున్నారు.



## రేపు నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా

ప్రజాభూమి, పులివెందుల

రేపు పులివెందుల పట్టణంలోని న్యాక్ బిల్డింగ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ , జిల్లా ఉపాధి కార్యాలయం,నాక్ సీడాప్ వారి ఆధ్వర్యం లో వై ఎస్ ఆర్ జిల్లా లో ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు ఉపాది కల్పనలో భాగంగా ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ మేకల రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళా ఈనెల 12 ఉదయం 9 గంటలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్(న్యాక్),లో నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు.ఈ జాబ్ మేళా లో ఎ ఐల్ డిస్కోన్,డా,, రెడ్డీస్ ఫౌండేషన్, పుస్కల్, చానల్ ప్లే, ఆదిత్య బిర్లా, సంయు గ్లాస్,జాన్ డీర్, ఓం ఎలెక్ట్రిక్ క్యాబ్స్, యంగ్ ఇండియా వంటి కంపెనీలు పాల్గొననున్నాయి. దీనికి 18 నుండి 45 సంవత్సరాల వయసు కలిగి ఆ యా కంపెనీల వయో పరిమితిని బట్టి ,పదవ తరగతి, ఇంటర్మీడి యట్, ఏదైనా డిగ్రీ, ఏదైన పీజీ, ఐటిఐ, డిప్లొమా, బిటెక్ పూర్తి చేసిన యువతి యువకులు అర్హులు. వీరికి నెలకు 10,000 నుండి 25,000 రూపాయలు జీతం ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.కావున జిల్లా లోని నిరుద్యోగ యువత ఇంటర్వ్యూకు తమ బయో డేటా తీసుకొని, ఆధార్ కార్డు, విద్యార్హత పత్రాలు తీసుకొని ఉదయం 9 గంటలకు హాజరై, ఉపాధి పొందగలరని నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ మేకల రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9640015507 నెంబర్ కు సంప్రదించాలని ఆయన కోరారు.

## బీటెక్ రవి కృషితో బస్ సౌకర్యం

### - టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) కృషితో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి బస్ సౌకర్యం కల్పించినట్లు ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక రోడ్డు భవనాల అతిథి గృహంలో ఆయన మాట్లాడుతూ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పనిచేసే వివిధ అధ్యాపక, సిబ్బందికి, ప్రజలకు ఈనెల 11 నుంచి ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకీ బస్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. వేంపల్లె, ఇతర ప్రాంతాల నుంచి ఇడుపులపాయ ప్రయాణానికి ఇబ్బందిగా ఉందని బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి బస్ సౌకర్యం కల్పించారన్నారు. బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్, యూనిట్ సభ్యులు జబిబుల్లా, మైనారిటీ మండల ప్రధాన కార్యదర్శి ఫయాజ్, బాలకృష్ణ రెడ్డి, మస్తాన్, అంజీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దుర్గేష్ ను కలిసిన దాసరి రవిశంకర్

ప్రజాభూమి, కడప



సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకి అనంతపురం కు విచ్చేసిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను, రాష్ట్ర హస్తకళ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ లను బుధవారం పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేయడం జరిగిందని మంత్రి దుర్గేష్ తెలిపారని దాసరి రవిశంకర్ తెలియజేశారు.

## గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



గైనకాలజిస్ట్ డాక్టర్ మృదుల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని బుధవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ప్రధానమంత్రి మాతృ శిశు సంక్షేమ పథకం క్రింద ప్రతి నెలా ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు ఈ అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ సరోజమ్మ, ఏఎన్ ఎమ్ లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ దేవ దత్తయ్య నిజాయితీ

### దేవదత్తయ్య ను సన్మానించిన పోలీసు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం రాజారెడ్డి కాలనీకి చెందిన గాయత్రి బుధవారం మధ్యాహ్నం పోస్ట్ ఆఫీస్ నుండి 20,000 రూ. డబ్బులు డ్రా చేసి కవరులో ఉంచుకొని స్కూటీలో వెళుతున్న సమయములో పట్టణం లోని శంకర్ బేకరి వద్ద డబ్బుల కవర్ క్రింద పడిపోగా, పడిపోయిన విషయాన్ని గమనించకుం డా గాయత్రి ఇంటికి వెళ్ళిపోయింది. అక్కడే ఆటో పెట్టుకొని ఉన్న దేవదత్తయ్య కవరు గమనించిన కవరులో ఉన్న ఐడిప్రూఫ్ సహాయముతో ఆమెను గుర్తించి, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రాజు సమక్షంలో ఆటో డ్రైవర్ దేవ దత్తయ్య ద్వారా గాయత్రికి 20000. రూపాయలు అందజేశారు.ఈ సందర్భం గా ఆటో డ్రైవర్ నిజాయితీని గుర్తించి, హెడ్ కానిస్టే బుల్ రాజు, యూనియన్ నాయకుడు సురేంద్రా రెడ్డి దేవ దత్తయ్యను దుశాల్వాతో సత్కరించారు . ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ రాజు మాట్లాడు తూ దేవ దత్తయ్య నిజాయితీలు చూస్తే ఆటో డ్రైవర్లు ఎంత మంచి వారు అర్థమవుతుందన్నా రు.ఈ కార్యక్రమంలో పులివెందుల ఆటో యూని యన్ నాయకులు,కుళాయప్ప, పాల్గొన్నారు.



## రైతుల సమస్యల పరిష్కారం కోసం వైయస్ఆర్సిపి ఎప్పుడు ముందుంటుంది: కడప రమణారెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కలసపాడు మండలం తెల్లపాడు గ్రామ పంచాయతీలో తెలుగుగంగ ఎడమ కాలువ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార నీటిని తరలించి తెలుగుగంగ కాలువ పై భాగాన ఉన్న తడుకువాగు చెరువు, తిక్కమ చెరువు, మేలకుంట చెరువు, దూలంవారిపల్లె చెరువు, తదితర ఏడు చెరువులు నింపి త్రాగు నీరు సాగునీరు సమస్య పరిష్కరించి కలసపాడు, కాశినాయన మండలాల్లోని అనేక గ్రామాల ప్రజలను రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని గత 20 సంవత్సరాల నుండి అనేక మార్లు, అధికారుల, రాజకీయ నాయకుల దృష్టికి తీసుక వెళ్లినమా పరిష్కరించ లేని సమస్యను గత ప్రభుత్వంలో, కడప పార్లమెంట్ సభ్యులు వై యస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి, ఎమ్మెల్యే సుధమ్మ, తదితర నాయకులు కలసిన ఒక వేదిక పై రైతులమంతా, మా సమస్యను వారి దృష్టికి తీసుక వెళ్లి న సుమారు 75 రోజుల లోపల యుద్ధ ప్రాతిపదికన, సంబంధిత అధికారులచే, పనులు, 18 కోట్ల రూపాయలు, ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార మా చెరువులకు,ఎన్నికలకు ముందే, తెలుగుగంగ ఎడమ కాలువ నీరు చెరువులకు,విడుదల చేసి,త్రాగునీరు,సాగునీరు సమస్య నుండి,రైతులను, ౦తుకూలలను,ఆదుకున్న ఘనత వై యస్ ఆర్ సీపీ పార్టీ నాయకులదే.ఇటీవల సుమారు 25 రోజుల కిందట తెలుగుగంగ ఎడమ కాలువకు నీరు వదలినారు. ఇప్పటికి ఒక్క చుక్క నీరు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార వదలలేదు. మోటర్లు రిపేరి, ట్రాన్సుఫార్మర్ రిపేరి అని కాలయాపన చేస్తున్నారు,గత ప్రభుత్వం త్వరితగతిన పనులు పూర్తి చేయుటకు తన స్వంత పొలం ఇచ్చి సహకరించినందుకు అక్కడ వాచ్ మెన్ గా పనిచేస్తున్న ఒక పేద నిరుద్యోగ రైతు బిడ్డపై కక్ష కట్టి మీ రాజకీయ అధికార బలంతో అధికారులపై వత్తిడి తెచ్చి,అతనిని తొలగించిన మీ అధికార పలుకుబడి ఇప్పుడు ఏమైంది కేవలం కక్ష సాదింపుకు తప్ప, పేద ప్రజలకు, రైతులకు మీరు మీ నాయకులు ఉపయోగ పడరా?ఈరోజు రైతులు,ఎంత పెద్ద యెత్తున మొత్తుకున్నా మీకుచలనం రాదా?,ఇప్పటికైన సంబంధిత అధికారులు , అధికార పార్టీల నాయకుల చొరవ చూపి చెరువులకు నీరు విడుదల చేయనిచో ప్రజలు రైతులు, రైతుకూలీల తరుపున వై యస్ ఆర్ సీ పి పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరిక చేస్తున్నాం.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు నగదు బహుమతులు అందజేసినదీనబంధు ఆశ్రమ వ్యవస్థాపకులు జనార్ధన్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల (సింహాద్రిపురం)



పులివెందుల నియోజకవర్గ సింహాద్రిపురం మండ లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలలో మార్కులు సంపాదించుకున్న విద్యార్థులు తేజస్విని 571, అభిసారిక 568 మార్కులు సాధించడంతో బుధ వారం దీనబంధు ఆశ్రమ వ్యవస్థాపకులు జనార్దన్ రెడ్డి తేజస్వినికి 6000, అభిసారికకు 4000 రూపా యలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉత్తమ మార్కులు సంపాదించుకున్న వారికి నగదు పారి తోషిక బహుమతులు అందజేయడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బహుమతులు గెలుచుకున్న వారికి అభినందనలు తెలిపారు.

## మంత్రి దుర్గేష్ ని కలిసిన పోతిరెడ్డి చలపతి

ప్రజాభూమి, వేంపల్లె



సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకి అనంతపురం జిల్లా కు విచ్చేసిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ని ఇడుపులపాయ మాజీ సర్పంచ్, జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కేవలం కూటమి ప్రభుత్వానికే సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుండడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు నీరాజనం పలుకుతున్నారని పోతిరెడ్డి చలపతి అన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ

### - అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్

ప్రజాభూమి, వేంపల్లె




ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో విధ్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 9, 10 వ తరగతి చదువుతున్న దాదాపు 310 మంది విద్యార్థినిలకు పరిక్షల ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం దాతలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. దాతల దాతృత్వం మరవలేనిదని, ఈ కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగాంజనేయులు, అవోపా గౌరవాధ్యక్షుడు పుల్లగూర గోవర్ధన్, ఉపాధ్యక్షుడు ద్వారకనాథ్, కార్యదర్శి కృష్ణ కిషోర్, శివ కిరణ్, పుల్లగూర అరవింద్, శ్రీరామ్ గౌతమ్, పెద్ద రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లి పిహెచ్సిలో రివ్యూ మీటింగ్

### - ఫీవర్ సర్వే, ఆభా ఐడీ లింక్ చేయాలని ఆదేశం

ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని తాళ్లపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.ఖాజా మొహిద్దీన్, సిబ్బందికి ఆల్ ఇండికేటర్స్ పై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ప్రతి ఇంటింటికీ వెళ్లి లార్వా, ఫీవర్ సర్వేలు, గర్భిణీ స్త్రీలకు 12 వారాల్లోపే నమోదు చేసి ఆభా ఐడీని అనుసంధానం చేయాలని, హైరిస్క్ కేసులను గుర్తించాలని ఆదేశించారు. యూవిన్ ల్లో ప్రతి బిడ్డను నమోదు చేసి వ్యాధి నిరోధక టీకాలు వేయాలని, ఎలిజిబుల్ కపుల్ సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి పిహెచ్సి వైద్యులు డా.సుభాషిణి, నిహారిక, శాంతి, సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, ఫకృద్దీన్, అంకయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## విలువైన జీవితాన్ని..క్షణికావేశానికి బలి చేయవద్దు

### - సమస్యకు చావు పరిష్కారం కాదు




ప్రజాభూమి,పులివెందుల

విలువైన జీవితాన్ని క్షణికావేశానికి బలి చేయవద్దు అని,సమస్యకు చావు పరిష్కారం కాదని జన విజ్ఞాన వేదిక ,యాంటీ సూసైడ్ ఫోరం, రాష్ట్ర కన్వీనర్ పి.సనావుల్లా అన్నారు.బుధవారంప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ వన్ అండ్ టు,జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జనవిజ్ఞాన వేదిక,యాంటీ సూసైడ్ ఫోరం, రాష్ట్ర కన్వీనర్ పి.సనావుల్లా హాజరై ఆయన మాట్లాడుతూ జీవితం అమూల్యం, సమస్యలు తాత్కాలికం, సమస్యలకు చావు పరిష్కారం కాదని, మానసికంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడు కుటుంబము, సమాజ సహకారంతో ఆత్మహత్యలను నివారించవచ్చు అని క్షణికావేశం లో విచక్షణాశక్తి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్ప డుతున్నారని, అందులో యువకులు ఎక్కువని ఆవేదనను వ్యక్తం చేశారు. వైస్ ప్రిన్సిపల్ డా.సి. బాల నారాయణ మాట్లాడుతూ ఒంటరి కుటుంబ వ్యవస్థ వలన ఎలాంటి బాధలు వచ్చినా మద్దతు గా నిలిచేవారు లేక,ఆత్మ ధైర్యాన్ని నింపేవారు లేక మానవుడు చనిపోతున్నాడు అని తెలియజేశారు. ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ మరణం అనేది తథ్యం అయితే ఆ మరణం సహజం అయితేనే జీవితానికి సార్థకత, చిన్న చిన్న సమస్యలను సైతం భూత ద్దంలో చూస్తూ భయపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారన్నారు. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆవేదన,ఆవేశం, ఆక్రోషం,అనిచ్చితి,అభద్రత పరిస్థితుల నుండి బయటపడే మార్గాన్ని ఆలోచించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక,అధ్యాపకేతర బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మన మతాన్ని మనం పాటిద్దాం-పర మతాలను మనం గౌరవిద్దాం

### దైవ దూషణ చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.

### దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల



మనుషులందరూ ఎవరికి నమ్మకం ఉన్న దైవాన్ని వారు భక్తిశ్రద్ధలతో పూజించుకోవచ్చని దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోల ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ కులం వారైనా, ఏ మతం వారైనా వారికి నచ్చిన దేవుని భక్తిశ్రద్ధలతో కొలుచుకోవచ్చ ని, ఎవరి నమ్మకాలను, మరెవరు కించపరిచి మాట్లాడకూడదని,ఎవరైనా అలా చేస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గతంలో సోషల్ మీడియాలో ఒక వ్యక్తి ఒక దేవుని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం చాలా బాధాకరమ న్నారు. అలా మాట్లాడే వారిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటే ఇంకొకరు ఇంకొక దేవుని దూషించారని ఆయన అన్నారు, అలాగే చట్టాన్ని అలా చేతుల్లోకి తీసుకోవడం కూడా సమంజసం కాదని ఆయన అన్నారు, గతంలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు జమ్మలమడుగు వెళ్లే రహదారిలో ఉన్న ఏసుప్రభు విగ్రహాన్ని పగలగొట్ట డం చాలా బాధాకరమన్నారు. ఇలా చేయడం కులాల మధ్య చిచ్చు పెట్టడమే అని ఆయన అన్నారు. చాలాచోట్ల హిందువు, ముస్లిం, క్రిస్టియ న్, అనే తారతమ్యం లేకుండా కలిసిమెలిసి స్నేహపూరితంగా జీవిస్తున్నారన్నారు. ఎక్కడినుం డో వచ్చినవారు వారి మధ్యలో చిచ్చులు పెట్టాలని చూస్తే అలాంటి వారిని సహించకూడదన్నారు. కలిసికట్టుగా ఉందాం ఎవరి నచ్చిన దేవుళ్లను వారు కొలుచుకుందాం అని ఆయన అన్నారు.

## వివాహ వేడుకలకు హాజరు కావాలి

### మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన కౌన్సిలర్ కోడి రమణ, మిత్ర బృందం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని విజయ గార్డెన్స్ లో ఈనెల 29వ తేదీ జరగబోయే సోకె రాధ, సోకె వెంకటరమణ (కోడి రమణ) కుమారుడు సోకె వంశీ, తలుపుల శశికళ లవివాహ వేడుకలకు హాజరు కావాలని బుధవారం తాడేపల్లి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నివాసంలో ఆయనను కలసి శుభలేఖను ఆయనకు అందజేశారు.ఈ సందర్భం గా 29వ తేదీ జరగబోయే తన కుమారుని వివాహ వేడుకలకు తప్పనిసరిగా హాజరుకావాలని వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆయన కోరారు.ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 29 జరగ బోయే వివాహ వేడుకలకు తప్పకుండా హాజరవు తారని ఆయనకు తెలిపారు. వివాహ పత్రిక అందజేసిన వారిలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైకాపా నాయకుడు కనక తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్

### కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గం నుండి 80 మంది వాలంటీర్లతో సభ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ అభిమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి కేటాయించినటువంటి గ్యాలరీ లలో కూటమి కార్యకర్తలకు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు.సభను విజయవంతం చేయడంలో వాలంటీర్ల పాత్ర చాలా ముఖ్యమైనది అని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, మహేష్, రమేష్, నరసింహారెడ్డి, రవి రెడ్డి, తో సహా 80 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగావాలంటీర్లుగా రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణ మారుపేరు కాబట్టి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పనిచేయడానికి వచ్చినటు వంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్త లు వాలంటీర్లుగా వచ్చినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు.

ప్రజాభూమి
తిరుపతి, చిత్తూరు 8
గురువారం 11, సెప్టెంబర్ 2025

# ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

## - మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

తిరుపతి జిల్లాలోని మిషన్ వాత్సల్యస్కీమ్, చిల్డ్రన్ హెూమ్ యూనిట్ లని ఖాళీ పోస్టుల భర్తీకి అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతున్నదని జిల్లామహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి ఎస్. వసంతబాయి తెలిపారు. బుధవారం ఒక ప్రకటనలో ఎస్. వసంతబాయి వివరాలు తెలుపుతూ సెప్టెంబర్ 10 వ తేదీ నుండి 19 వ తేదీ సాయంత్రం 5.30 గంటలవరకు ఖాళీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మహిళల విద్యార్హతలు, అనుభవంవం వివరాలకు వెబ్ సైట్, కార్యా లయ నోటిస్ బోర్డుర్డు చూడగలరన్నారు. మహిళలకు ముఖ్య ప్రదాన్యత చిల్డ్రన్ హెూమ్కు దగ్గరగా స్థానిక నివాసం ఉండాలన్నారు. నోటిఫికేషన్, అర్హతలు, దరఖాస్తుఫారము తదితర సమాచారం జిల్లావెబ్ సైట్ లో అందుబాటులో ఉందన్నారు.

# హెచ్ఆర్ ఓసిసి స్టేట్ జనరల్ సెక్రటరీగా ఎంపికైన గూడూరుకి చెందిన జిఎస్బి చందు

## ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు ఆర్సి



మానవ హక్కులు చట్టం అన్నది ప్రతి ఒక్కరికి ఒక ఆయుధం లాంటిది. హక్కులు తప్పకుండా తెలుసుకోవాలి ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని హెచ్ఆర్ ఓసిసి స్థాపికులు మిధులేటి అన్నారు. గుంటూరు వైష్ణవి కాంప్లెక్స్ హ్యూమన్ రైట్స్ ఆఫెన్స్ కంట్రోల్ కమిటీ ఆత్మీయ సమావేశంలో పలువరు నూతన ఉత్సాహవంతులకు కొత్త బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది. ప్రజల్లో ఎల్లప్పుడూ ఏదో ఒక సమస్య తలెత్తుతూనే ఉంటుంది. ఆర్థికంగా స్థిరపడ్డ వాళ్లయితే సమస్యని కొంచెం మెరుగు పరుచుకోగలరు కానీ పేదవాళ్లు, బడుగు, బలహీన, వర్గాల వాళ్ళు సమస్యలతో ఎప్పుడూ సతమతం అవుతున్నారు. స్త్రీల పట్ల గౌరవం లేకుండా అత్యాచారం, ర్యాగింగ్లు, వెంటపడి అసభ్యకరంగా మాట్లాడటాలు ఇలా మరెన్నో జరుగుతున్నవి మన సంస్థ ఇటువంటి సమస్యలను కచ్చితంగా దృష్టిలో ఉంచుకొని సమస్యని తప్పకుండా పరిష్కరించే బాధ్యతతో మెలిగి ఉండాలని హెచ్ఆర్ ఓసిసి సభ్యులందరినీ కోరుకుంటున్నాను అన్నారు. ముఖ్యంగా గూడూరు నుండి యువకులైన సుశాంత్ భూషణ్ చందునీ హెచ్ఆర్ ఓసిసి స్టేట్ జనరల్ సెక్రటరీగా నియమించటం జరిగింది. మీ విధులను తప్పక సక్రమంగా నిర్వహించాలని కోరుకుంటున్నాము. సభ్యులతో పాటు పెద్దలు విచ్చేసిన సన్నితులందరూ ప్రతి ఒక్కరూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.రమణయ్య సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ, నరేంద్ర నేషనల్ జనరల్ సెక్రెటరీ పి.హరినాథ్ బాబు, టుడే జర్నలిస్ట్ ఎడిటర్ నరేంద్ర సాయి, ఏపీ హుమ్లి ప్రెసిడెంట్ పివిబిఎస్ మూర్తి, సౌత్ ఇండియా చైర్మన్ కోటేశ్వరరావు యాదవ్, నేషనల్ ట్రిపుల్ చైర్మన్ షాలిని, రత్నకుమారి, నాగ శిరీష, తదితరులు పాల్గొన్నారు...

# పి ఆర్ సి కమిటీ వెంటనే నియమించాలి

## -ఎస్టీయు డిమాండ్

ప్రజా భూమి - శ్రీకాళహస్తి టౌన్:

రాష్ట్రోపాధ్యాయ సంఘం శ్రీకాళహస్తి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సమస్యల సేకరణ, సభ్యత్వ స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేదం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలత్తూరు జగన్నాథం మాట్లాడుతూ పిఆర్సి కమిటీని ప్రభుత్వం తక్షణమే నియమించాల్సిన అవసరముందని డిమాండ్ చేశారు. దసరా పండుగకు ముందే ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులకు కరువు భత్యాలు ప్రకటించాలని కోరారు. ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు, రిటైర్మెంట్ ఉద్యోగుల పెన్షన్, గ్రాట్యూటీ చెల్లింపులు, ఈఎల్ నగదు, ఏపీ జిఎల్ఐ, జడ్పిపిఎఫ్ తదితర రుణాలు తక్షణమే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన వేడుకున్నారు. కార్యక్రమంలో నాయకులు యువశ్రీ మురళి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి దేవేంద్ర పెరిమిడి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తొండు కృష్ణయ్య, శ్రీనివాసులు, గుమ్మడి మురళి, జిల్లా కార్యదర్శి శ్రీహరి, మండల అధ్యక్షుడు ధన కిషోర్, ప్రధాన కార్యదర్శి తోటి రమణయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీలో పంట సంజీవని, ఫారం పాండ్ రైతుల పాలిట వరం

## -డ్వామా పథక సంచాలకులు సి.వి. శ్రీనివాస ప్రసాద్

ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాయుడుకండ్రిగ

తిరువతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని వేణుగోపాలపురం పంచాయతీ లో యం.మోహన్ అనే రైతు పొలంలో జరుగుతున్న ఫారం పాండ్ పనిని పరిశీలించి ప్రతీ రైతు తమ పొలాల్లో ఫారం పాండ్ లూ త్రవ్వ కొనడం వల్లన భూగర్భ జల్లాలు వృద్ధి చెందడమే కాకుండా భూమి పొరలలో తేమ వల్లన పంటకు మేలు చేసే మిత్ర పురుగులు వృద్ధి చెందడమే కాకుండా పంటకు నీటి యద్దది నుండీ కాపాడ వచ్చును అని పథక సంచాలకులు శ్రీనివాస్ ప్రసాద్ తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడుతూ పది మంది శ్రామికులు ఒక గ్రూప్ గా ఏర్పడి ముగ్గురు శ్రామికులు గడ్డపార పని, ముగ్గురు శ్రామికులు పారతో బుట్ట గిన్నెలు కు మట్టి పోస్తూ నలుగురు శ్రామికులు బుట్ట గిన్నెలులో మట్టి ని మోస్తూ రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 300 రూపాయలు రోజువారీ వేతనం పొందుతూ, వారానికి 1800 రూపాయలు, 100 రోజులు కి 30000 వేల రూపాయలు ఒక ఆర్థిక సంవత్సరం లో వేతనం లూ పొంది కుటుంబం ఆర్థిక స్థితిగతులు మెరుగు పరచుకోవాలని అని అన్నారు.

**ఎన్.యం.యంఎన్ హాజరులో 100% పారదర్శకత పాటించాలి**

పని చేస్తూన్న శ్రామికులు నష్టపోకుండా వారి శ్రమను దోచుకోకుండా ఎన్.యం.యం.ఎస్ హాజరులో 100% పారదర్శకత పాటించడానికి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసిందని, ప్రతీ రోజూ గ్రామ స్థాయిలో పని చేస్తున్న శ్రామికుల ఫొటోస్ ని మండల స్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులు రాష్ట్ర స్థాయి అధికారులు వెరిఫికేషన్ చేసి తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పథక సంచాలకుల డ్వామా వారు ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మినీ గోకులంలను సద్వినియోగం చేసుకోండి ఉపాధి హామీ పథకం ద్వారా మినీ గోకులంలను పశువులు ఉన్న రైతులు వెటర్నరీ డిపార్ట్మెంట్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే అర్హతలను పరిశీలించి వెటర్నరీ డిపార్ట్మెంట్ వారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి మినీ గోకులంల శాంక్షన్ కొరకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుంది, శాంక్షన్ వచ్చిన పిదప గోకులంలో నిర్మించుకొని లబ్ధి పొందవచ్చు అని పథక సంచాలకుల డ్వామా వారు తెలియజేశారు. అదేవిధంగా ఫాడర్ పశుగ్రాస పెంపకమును కూడా ఉపాధి హామీ పథకం ద్వారా శాంక్షన్ తీసుకొని లబ్ధి పొందవచ్చు అని తెలిపారు. రైతులకు ఇస్తున్న పళ్ళ పూలతోటల వివరాలు నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ, సపోటా కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ జాముస్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు, మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనంలూ కలిపించడం జరుగుతుంది, కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ పథక సంచాలకులు డి. సరితా, అధనపు కార్యక్రమాధికారులు డి. చంద్రశేఖర్ రాజు, అవిలాల దేవరి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీ భానుశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ లూ రవీంద్రుడు, మధుసుధన్, వెంకటయ్య, మాధవి, ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో ఆర్డీవో అనూష

- ప్రజా అభిప్రాయ సేకరణలో స్థానికులు ఎక్కడ
- మా ఊర్లో మీనింగ్ వద్దు బాబోయ్ అంటూ మొర పెట్టుకుంటున్న గ్రామ ప్రజలు

ప్రజాభూమి ప్రతినిధి - సైదాపురం

నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలో కొన్నాళ్లుగా నిర్వహిస్తున్న యం.ఎస్. వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీ పర్యావరణ అనుమతుల పై రెన్యువల్ కోసం యాజమాన్యం మైనింగ్ శాఖకు దరఖాస్తు చేసింది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. సైదాపురం మండల ఊటుకూరు రెవెన్యూ పంచాయతీ సమీపంలో సర్వే నంబర్ 359-1 పార్ట్ లో ఓపెన్ మైనింగ్ పద్ధతుల్లో 24,476 హెక్టార్లలో కోర్ట్జ్.సల్ఫైర్ మైనింగ్ 65, 142 టన్నుల్లో సాలిన సంవత్సరానికి మైనింగ్ ప్రాజెక్ట్ గురించి బుధవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల మధ్యలో పర్యావరణ కాలుష్య ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఆర్డీవో అనూష, కాలుష్య నియంత్రణ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు స్థానిక ప్రజలతో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ ప్రజా అభిప్రాయ సేకరణకు పర్యావరణ వేత్తలు ఎన్జీవోలు నాయకులు, సైదాపురం ఎస్ఐ.కాంతి కుమార్ పాల్గొన్నారు. అభిప్రాయ సేకరణలో స్థానికులు లేకపోవడం కలవరం రేపింది. మైనింగ్ లలో పని చేసేటువంటి రోజు వారి కూలీలును తీసుకు వచ్చి స్థానికులుగా ఉన్నట్టు చూపెట్టి ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమైనట్లు గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు. మాకు ఇక ఏ మైనింగ్ వ్యవస్థ రెన్యువల్ చేయకూడదని మాకు పంట పొలాలు







దెబ్బతింటున్నాయని కనీసం సెంటు పొలం లేని కటిక దరిద్ర పరిస్థితుల్లో ఉన్నటువంటి ప్రజలకు ప్రభుత్వమే దారి చూపెట్టాలని ఈ యొక్క మైనింగ్ ప్రయత్నంలో మైనింగ్ యజమానులు ఈ మైనింగ్ ను సొంతం చేసుకొనుటకు వివిధ ప్రయత్నాలు చేస్తున్నారని ఎలాగైనా మైనింగ్ ను సొంతం చేసుకునేటకు ప్రజాభిప్రాయ సేకరణలో బయట నుండి వచ్చే రోజు వారి కూలీలను తీసుకు వచ్చి స్థానికులుగా చూపించి ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారని గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్త పరచడం జరిగింది అనంతరం ఊటుకూరు గ్రామ ప్రజలు సైదాపురం ఎమ్మార్వో ఆఫీస్ కి వెంకటకృష్ణ మా యొక్క మైనింగ్ పై కంప్లైంట్ చేయడం జరిగింది. గ్రామ ప్రజలు వెంకటకృష్ణ మైనింగ్ పై పలుమార్లు అర్జీలు సమర్పించామని అయినప్పటికీ కొంత మంది ఆలోచనలతో మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ గతంలో జరిగిన సంఘటనలను తాసిల్దార్ సుభద్రకు వివరించడం జరిగింది.

**కొన్నాళ్ల నుండి వెంకటకృష్ణ మైనింగ్ కు లీజులు ఇవ్వకూడదు అంటూ ఉద్యమాలు చేసిన గ్రామ ప్రజలు**

సైదాపురం మండలం, ఉటుకూరు గ్రామంలో ఎం.ఎస్.వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీ లీజు రద్దయిన భూములను దళితులు, పేదలతో కలసి భూ అక్రమణ చేసి ఎర్ర జెండాను పతి పెట్టి తొలగించి చదును చేశారు.. ఆ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డీపీ.పోలయ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న పేదలకు ఒక్క ఎకరము భూమిని పంచకుండా ప్రభుత్వ భూములను పరిశ్రమల పేరుతో వేల ఎకరాలను బడా కార్పోరేట్ శక్తులకు అప్పగించడం దారుణమన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం భూ పంపిణీ కార్యక్రమమును చేపట్టి భూమిలేని నిరుపేదలకు భూమిని పంపిణీ చేయాలనీ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉటుకూరు గ్రామములో ఎం.ఎస్.వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీకి గ్రామ సర్వే నెం. 20,25-1, 359 మరియు తురిమెర్ల గ్రామ సర్వే నెం. 460,461 లలో 178. సెంట్ల భూమిని ప్రభుత్వం మైనింగ్ లీజుకు మంజూరు చేసియున్నారు. సదరు మైనింగ్ లీజు గడువు తేది. 15.08.2023 నాటికి ముగిసినది అన్నారు. సదరు సర్వే నెంబర్ 359/2లో 50 ఎకరాలలో భూమిలో దళితులు భూమిని ఆక్రమించి చెట్టు పుట్ట తొలగించే క్రమములో మైనింగ్ మాఫియా పోలీసు ద్వారా నిలిపే ప్రయత్నం చేసి దళితులను భూమిలోనికి వెళ్ళనివ్వకుండా భయభ్రాంతులకు గురి చేసిన దళితులు వారిని లెక్క చెయ్యకుండా భూ అక్రమణ మాత్రం కొనసాగించారు. తక్షణమే తహశీల్దారు స్పందించి మైనింగు లీజు రద్దైన భూములను పరిశీలించి దళితులకు వ్యవసాయం చేసుకొనుటకు అవకాశం కల్పించి వారికి యాజమాన్య హక్కు కల్పించాలని అయన కోరారు. ఉటుకూరు గ్రామంలో భూస్వాముల ఆక్రమణలో గల ప్రభుత్వ, బంజర, మిగులు, పోరంబోకు భూములను ఆక్రమణల నుండి తొలగించి భూమి లేని నిరుపేదలకు భూమిని పంచి పట్టాలు ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు. పేదలు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములకు భూపంపిణీ కార్యక్రంలో పట్టాలు మంజూరు చేయాలనీ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సైదాపురం తాసిల్దార్ సుభద్రా కు ఉద్యమ నాయకులు స్థానిక గ్రామ ప్రజలు తమ ఆవేదన తెలపడం జరిగింది...

# నన్ను చంపించాబోయడు అని బాధితుడు ఆవేదన

## వాకాటి వేణురెడ్డి పై గిరిజనుడు ఎల్లయ్య చిట్టమూరు పోలీసులుకు పిర్యాదు - నా భార్యను కూడా చంపాడు

ప్రజా భూమి ప్రతినిధి - చిట్టమూరు

తన భార్యను కొట్టి చంపించి తనను కూడా చంపమని వైసిపి నాయకుడు వాకాటి వేణురెడ్డి తన కుటుంబం పై సెప్టెంబర్ 8 తేదీ రాత్రి దాడి చేయించాడని తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం జక్కనవాని పల్లె గ్రామానికి చెందిన యాటగిరి ఎల్లయ్య చిట్టమూరు పోలీసులకు మంగళవారం నాడు ఫిర్యాదు చేశారు.. ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిలో తాను 6 సంవత్సరములుగా నివాసం ఉంటున్నానని ఇంటి పన్ను కరెంటు బిల్లు చెల్లించుకుంటూ ఉన్నానని తెలిపారు. తన భార్య ఆరోగ్యం సరిగా లేక ఆర్థిక స్థితి దిగజారి తన ఇల్లు అమ్ముకో దలిచానని విషయం తెలుసుకున్న వేణురెడ్డి అందులో సగం డబ్బు తనకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేశాడని ఎల్లయ్య తెలిపారు. దానికి తాను అంగీకరించలేదని కక్ష పెంచుకున్న వేణురెడ్డి చిట్టమూరు మండలం చింతలతోపు గ్రామానికి చెందిన యాటగిరి.పోలయ్య, అనే వ్యక్తిని కోట



మండలం కోట గ్రామానికి చెందిన యాటగిరి.శ్రీనివాసులు అనే వ్యక్తిని పిలిపించి వారిద్దరినీ వేణు రెడ్డి ప్రేరేపించి జూలై 28వ తేదీ తన ఇంటి మీద దాడి చేయించి తనను తన భార్యని తీవ్రంగా కొట్టిచ్చారని అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆ దెబ్బలకు జూలై 31వ తేదీ తన భార్య పోలమ్మ చనిపోయిందని ఎల్లయ్య పేర్కొన్నాడు. ఇప్పుడు తనను కూడా చంపమని శ్రీనివాసులను పోలయ్యను వాకాటి వేణురెడ్డి ప్రేరేపిస్తున్నాడని దీంతో రెచ్చిపోయిన వారిద్దరూ 8 తేదీ రాత్రి తన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి తనపై తన కుటుంబ సభ్యుల పై దాడి చేసి ఇంట్లో నుంచి బలవంతంగా బయట తోసేసి ఇల్లు ఆక్రమించుకున్నారని ఎల్లయ్య ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదు ను తిరుపతి జిల్లా ఎస్పీ, గూడూరు డి.ఎస్.పి తిరుపతి ఏఎస్పీలకు పంపినట్లు ఎల్లయ్య తెలిపారు. వారి నుండి నాకు ప్రాణ హాని ఉంది అని నన్ను కాపాడాలని అధికారులకు సూచించారు...

# సంగీత, సాహిత్య, నాట్యకళల మేళవింపే హరికథ

## - హెచ్డిపిపి కార్యదర్శి రామ్ రఘునాథ్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి

సంగీతం, సాహిత్యం, నాట్యకళల మేళవింపే హరికథ కళారూపమని, కాబట్టే సామాన్య జనుల నుండి ఇప్పటికీ అమితవెక్కన ఆదరణ లభిస్తోందని టీటీడీ హిందూ ధర్మ ప్రచారపరిషత్ కార్యదర్శి రామ్ రఘునాథ్ పేర్కొన్నారు. తిరుపతి శ్వేతా భవనంలో గత 10 రోజులుగా నిర్వహిస్తున్న " హరికథ వైభవం " శిక్షణ తరగతులు బుధవారం ముగింపు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిపిపి కార్యదర్శి మాట్లాడుతూ, సనాతన హైందవ ధర్మాన్ని సామాన్య ప్రజలకు దగ్గర చేయడానికి, సామాజిక స్పృహ కలిగి సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి హరికథ ఒక ఆయుధమన్నారు. పురాతన కాలంలో కళాకారులను పోషించిన రాజులు చరిత్రలో నిలిచిపోయారని



పేర్కొన్నారు. సైద్ధాంతిక వైభవం గల టీటీడీ ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఎప్పుడూ ముందుంటుందన్నారు. హరికథ శ్రీవారి వైభవంలో అతి ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన హరిదాసులు అనేక మెరగులు తీర్చిదిద్ది జన బాహుళ్యం లోకి తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం అదనపు కార్యదర్శి రామ్ గోపాల్ మాట్లాడుతూ, శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాస గొప్ప కళారూపమైన హరికథకు ఆద్యుడిగా నిలిచారని, హిందూ మతానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఆధ్యాత్మిక చింతనలో నాటి నుండి నేటి వరకు హరికథ ప్రధాన ఆధ్యాత్మిక ప్రచారానికి మూలమై అన్ని తరగతుల ప్రజలను అలరిస్తుందన్నారు. హరికథ గొప్పదనం గురించి వివరించారు. తరువాత రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి శిక్షణ తరగతులకు విచ్చేసిన 30 మంది మహిళా హరిదాసులకు హరికథ పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు శ్రీమతి విజయలక్ష్మీ, వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సత్యవేడు మండల బీజేపీ నాయకుల సంభరాలు

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

బీజేపీ పార్టీకి చెందిన సి.పి రాధాకృష్ణన్ 15వ ఉపరాష్ట్రపతి గా ఎన్నికయినా సందర్భంగా సత్యవేడు మండల బీజేపీ నాయకులు సంభరాలు చేసుకోవడం జరిగినది. బుధవారం సత్యవేడు టవర్ క్లోక్ వద్ద సత్యవేడు బీజేపీ మండల అధ్యక్షులు బాలాజీ ఆధ్వర్యంలో టపాసులు పేలుస్తూ స్వీట్లు పంచుతూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ రెండు సార్లు కోయంబతూర్ ఎంపీగా అలాగే తమిళనాడు బీజేపీ పార్టీ అధ్యక్షునిగా పని చేసిన సీపీ రాధాకృష్ణ కొన్ని రాష్ట్రాలకు మహారాష్ట్ర, జార?ండ్, తెలంగాణ వంటి రాష్ట్రాలకు గవెర్నర్ గా కూడా పని చేసారని అలాంటి సీనియర్ నాయకులు ఉ



పరాష్ట్రపతిగా ఎన్నికవడం పట్ల సంతోషంగ ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంతో మనదేశం ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న దేశాలతో పోటీ పడుతూ ఆత్మనిర్బర్ భారత్గా సత్తా చాటుతోందన్నారు. 2047 కల్లా వికసిత్ భారత్ గాను అఖండ భారత్గా మరలా పూర్వవైభవం సాధించే దిశగా నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి మునికృష్ణయ్య, సీనియర్ నాయకులు బండారు మోహనబాబు, నెల్లూరు వెంకటేశ్వర్లు, మండల బీజేపీ వైస్ ప్రెసిడెంట్ కోటి, ప్రధాన కార్యదర్శులు జే నరేంద్ర బాబు, గిరిధర్ అలాగే పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మత సామరస్యాన్ని పెంపొందించే ఓనం



ప్రజా భూమి ప్రతినిధి – తిరుపతి నగరం

స్థానిక టిఎస్ఎన్ పురం శ్రీ చైతన్య పాఠశాలలో ఓనం పండుగ సందర్భంగా విద్యార్థులు తరగతి గదులను మలయాళ సంప్రదాయం ప్రకారం అలంకరించి పాఠశాలకు ఓనం పండుగను ఘనంగా ఆహ్వానించారు. పాఠశాల ఆవరణాన్ని రంగవల్లులతో తీర్చిదిద్ది ఓనం పండుగకు ఆధారమైన వామనమూర్తిని ఆహ్వానించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కొందరు కేరళ సంప్రదాయ దుస్తుల్లో వామన మూర్తి రైతులు మొదలైన వేషధారణలో పాఠశాలకు విచ్చేసి అందరని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ..కేరళ రాష్ట్రంలో దేశంలోని పలు ప్రాంతాలలో ప్రజలు జరుపుకునే అతిపెద్ద పురాతనమైన హిందువుల పండుగ ఈ ఓనం అని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో లాగానే పంటలు చేతికి వచ్చిన సందర్భంగాను మతసామరస్యాన్ని పెంచేటందుకు గాను ప్రజా శ్రేయస్సును కోరేది గాను ఈ పండుగను జరుపుకుంటారన్నారు. ఈ పండుగను కేవలం హిందువులు మాత్రమే కాక క్రైస్తవులు, ముస్లింలు కూడా జరుపుకుంటూ భారతదేశ సమగ్రతకు ఉపయోగపడేదిగా ఈ పండుగ ఉందన్నారు. ఈ పండుగను ప్రజలందరూ పది రోజుల పాటు జరుపుకుంటారు. దానిలో భాగంగానే ఈ రోజు మనం ఓనం పండుగను పాఠశాల ఆవరణలో జరుపుకుంటున్నామని విద్యార్థుల్లో సామరస్యాన్ని సమగ్రతను పెంపొందించే ఉద్దేశంతో ఈ పండును జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో జోనల్ కో – ఆర్డినేటర్ సుధా నాయర్ మాట్లాడితూ..కేరళ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ ఈ ఓనం అని, ఓనం పండుగ మలయాళీ క్యాలెండర్ లోని మొదటి నెల చింగం నెలలో వస్తుందని పురాణ గాథల ప్రకారం రాక్షస రాజు మహాబలి భూమికి తిరిగి వస్తాడని నమ్ముతూ ప్రజలు జరుపుకునే పండుగ ఈ ఓనం పండుగ అని అన్నారు. అలాగే ఈ పండుగను పంటల పండగగా మతసామరస్య పండుగ కూడా..ఈ పండుగను ఈ చింగం నెల అంతా జరుపుకుంటారని ఈ పండుగ సందర్భంగా ప్రజలు పుక్కలం పువ్వుల రంగవల్లి, వల్లంకలి పడవ పోటీలు, ఓనథాపప్పు సంప్రదాయ నృత్యాలు వంటివి జరుపుకుంటూ ఆనందిస్తారు అన్నారు. ఈ పండుగను ప్రజలందరూ సమానత్వాన్ని, ప్రజా శ్రేయస్సును కోరుకుంటూ నిర్వహించుకుంటున్నారని ఈ పండుగ రోజున ఇంట బయట రంగవల్లులతో అలంకరించి అందరూ కొత్త వస్త్రాలు ధరించి విందు భోజనాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ పండుగ జరుపుకుంటారన్నారు. తెలంగాణ బతుకమ్మ పండుగ ఆంధ్రప్రదేశ్ సంక్రాంతి తమిళనాడు దీపావళి మాదిరిగానే కేరళ వాసులకు ఓనం ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. తాను స్వతహగా మలయాళీనని అక్కడ పండుగలు వాటి పరమార్ధాలు నాకు ఎంతో నచ్చుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సురేష్ ఓనం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ డాక్టర్ మోహన్ బాబు, డీన్.రాజశేఖర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని ఆనందోత్సాహల మధ్య జరుపుకున్నారు...

## విద్యానగర్ ఎక్స్ ట్రా బేక్స్‌లో ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు విక్రయాలు

### ప్రజలు, పిల్లలు బేకరీలో తినేముందు ఒకసారి ఆలోచించండి చెడిపోయిన అమ్మకంపై దుకాణదారుడను నిలదీసిన బిజెపి నాయకులు కోటేశ్వరరావు




ప్రజాభూమిప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్ లోని ఎక్స్ ట్రా బేక్స్ లో ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు విక్రయాలు చేస్తున్నారు. ఆహార పదార్థాలు కొనేముందు దాని గడువు తేది చూసి కొనండి అంటున్న భారతీయ జనతా పార్టీ నాయకుడు పనబాక కోటేశ్వర రావు. ప్రజలు, పిల్లలు బేకరీలో తినేముందు ఒకసారి ఆలోచించండి. ఇటీవలి కాలంలో రెస్టారెంట్లు, హెూటల్స్‌లో కుళ్లిన ఆహార పదార్థాలను విచ్చలవిడిగా వినియోగదారులకు అమ్ముతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే మనుషుల ఆరోగ్యాలతో కొన్ని హెూటల్స్ నిర్వాహకులు, కార్పొరేట్స్ వ్యాపారం చేస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు. తాజాగా కోట మండలం, విద్యానగర్ లో ఏర్పాటు చేసిన ఎక్స్ ట్రా బెక్స్ లో కుళ్లిన ఆహార పదార్థాలు కస్టమర్ల కంట పడ్డాయి. బేకరీలో కొన్న ఆహార పదార్థాలు ఫంగస్ పట్టి కుళ్లిపోవడంతో భారతీయ జనతా పార్టీ నాయకుడు పనబాక కోటేశ్వర రావు యజమానికి ఫిర్యాదు చేశాడు. అయినప్పటికీ తీరు మారలేదు. మళ్లీ అదే కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్న క్రమంలో బేకరీ నిర్వహకులతో వాగ్వాదానికి దిగారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారా అంటూ మండిపడ్డారు. బేకరీ నిర్వాహకుల నిర్లక్ష్య వ్యవహారం పై ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. కస్టమర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫుడ్ సేఫ్టీ అధికారులు బేకరీ పై చర్యలు తీసుకోవాలని లేదంటే భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టాల్సి వస్తుందని పనబాక కోటేశ్వర రావు హెచ్చరించారు.

### కట్ట పుట్టాలమ్మను దర్శించుకొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి – రేణిగుంట

మండల కేంద్రంలోని కరకంబాడి పంచాయతీ దొడ్లమిట్ట గ్రామంలో వెలిసిన కట్ట పుట్టాలమ్మ జాతర అత్యంత వైభవంగా జరుగుతోంది. బుధవారం తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి జాతరలో పాల్గొని కట్ట పుట్టాలమ్మను దర్శించుకుని మొక్కోలు చెల్లించు కున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తుడా చైర్మన్‌ని ఘనంగా ఆహ్వానించి అమ్మవారి దర్శన ఏర్పా ట్లను చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శన అనంతరం తుడా చైర్మన్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ..మహిమాన్వితమైన కట్ట పుట్టాలమ్మ జాతర అత్యంత వైభవంగా జరగడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండి ప్రజలం దరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కట్ట పుట్టలమ్మ ఆలయ చైర్మన్ రాజేంద్ర. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుజ్జినాయుడు, వెంకటాచలం, సుధా, రామ్ నారాయణ, మోహన్, శీను, నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## పారిశుద్ధ కార్మికురాలను తొలిగించవద్దు



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

సత్యవేడు మండలం ఏఎంపురం గ్రామానికి చెందిన మహిళ సిలార్ బి( అమ్ములు) ఐదేళ్లగా పారిశుద్ధ కార్మికురాలిగా పని చేస్తున్న మహిళను పనిలోనుండి తొలించాలి అనుకోవడం అన్యాయం అని సిఐటియు సత్యవేడు డివిజన్ కార్యదర్శి మెలుగు రమేష్ ఆరోపించారు. బుధవారం విలేకర్ల సమావేశంలో మెలుగు రమేష్ మాట్లాడుతూ దాసుకుపం పంచాయతీ చెన్నూరు ప్రాథమిక పాఠశాలలో గ్రామంలో ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన మహిళ సిలార్ బి(అమ్ములు) పారిశుద్ధ కార్మికురాలిగా ఐదేళ్ల నుండి పని చేసుకుంటూ జీవనం సాగిస్తోందన్నారు. దాసుకుప్పం సర్పంచ్ రవి రెడ్డి మౌఖిక ఆదేశాలు జారీ చేయడం బాధాకరమన్నారు. చాలీచాలని చిన్నపాటి జీతంతో జీవనం కొనసాగిస్తున్న సిలార్ మహిళని రవి రెడ్డి నిలిచిపోవాలన్నారు. ఐదేళ్లుగా పనిచేస్తున్న సిలార్‌ని నువ్వు స్థానికురాలు కాదని హఠాత్తుగా నిలిచి పొమ్మని హుకుం జారి చేయడం సరికాదన్నారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి పారిశుద్ధ కార్మికురాలును మార్చాలని ప్రయత్నించ వద్దన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సర్పంచుల జోక్యాన్ని అరికట్టే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

### జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతినగరం

ఈ నెల 14, 15 తేదీలలో తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్‌కు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. సదస్సు జరగనున్న రాహుల్ కన్వెన్షన్ సెంటర్, అతిథులు బస చేయనున్న హెూటల్ గదులను పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూడాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఎవరికి కేటాయించిన విధులు వారు చక్కగా సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. వచ్చిన అతిథులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతు మాధవ్, రవి, ఏసిపి మూర్తి, మధు, డి.ఈలు రమణ, మహేష్, మధు, శిల్ప, వెంకట ప్రసాద్, లలిత, రాజు, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

## ఇరిగేషన్ ట్యాంకుల పునరుద్ధరణ ?

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

-ఆర్ఆర్ఆర్ -దశ III కార్యక్రమం ద్వారా 33 కరువు ప్రభావిత మండలాలకు లబ్ధి

-రూ.515.18 కోట్లతో ఆర్ఆర్ఆర్ దశ-III ప్రాజక్టు అనుమతుల కొరకు ప్రతిపాదనలు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

జిల్లాలో 181 నీటి పారుదల ట్యాంకుల పునరుద్ధరణకు సుమారు -రూ.515.18 కోట్లతో ఆర్ఆర్ఆర్ దశ-III ప్రాజక్టుకు అనుమతుల కొరకు ప్రతిపాదనలు పంపుటకు జిల్లా కలెక్టర్ ఇరిగేషన్, కేంద్ర భూగర్భ జల, జిల్లా భూ గర్భ జల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ (డిఎల్ఐ, ఎంసి) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్ వెంకటేశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ – దశ III (మరమ్మతులు, పునరుద్ధరణ , పునర్నిర్మాణం) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో చర్చించడం జరిగినదన్నారు. జిల్లాలో 181 నీటిపారుదల ట్యాంకులను ప్రతిపాదనల నివేదికలు పంపుటకు సిద్ధం చేయాలన్నారు. ఈ 181 ట్యాంకుల ద్వారా మొత్తం 30,081.85 హెక్టార్ల ఆయకట్టు ప్రయోజనం లభించనుందని, ప్రతిపాదిత పనులకు అంచనా వ్యయం సుమారు రూ. 515.18 కోట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 33 కరువు ప్రభావిత మండలాలు లబ్ధి పొందనున్నాయని, అలాగే ఆర్ఏఐడి పరిధిలోని 34 మండలాలు కూడా ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం పొందనున్నాయన్నారు. బండ్లు, ఇన్నర్లు, స్లూయిస్‌లు, సరఫరా ఛానెల్లు మరియు నీటిపారుదల ఛానెల్ల మరమ్మతులు చేపట్టనున్నామని, ప్రాజెక్టు కార్యచరణపై సమగ్రంగా చర్చించి తదుపరి రాష్ట్ర సాంకేతిక కమిటీ ఆమోదం కోసం సంబంధిత అధికారులను ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నీటి పారుదల శాఖ ఎస్.ఈ రాధా కృష్ణ, ఎస్.ఈ చిత్తూరు వెంకటేశ్వర రాజు, ఎస్.ఈ నెల్లూరు దేశీ నాయక్, తిరుపతి ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, డ్వామా పి.డి. శ్రీనివాస్ ప్రసాద్, భూగర్భ జల శాఖ డి.డి శోభన్ బాబు, కేంద్ర భూ గర్భజల శాఖ అధికారులు, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు ఈఈలు వెంకటశివారెడ్డి, బాబు, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో రీజినల్ సెంటర్ సెమీ ఫైనల్స్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో రీజినల్ సెంటర్ సెమీ ఫైనల్స్ అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహించడం గొప్ప అవకాశం అని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కాలేజ్ ధృతి ఆడిటోరియంలో రీజినల్ సెంటర్ సెమీ ఫైనల్స్ అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ కార్యక్రమానికి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ, రిజిస్ట్రార్ రజిని, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కి చెందిన ఆచార్య. రోసయ్య, ఎస్-ఎస్ఐఐఈ సూర్య కుమార్ సీఈవో, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిదిగా హాజరైన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రీజినల్ సెంటర్ సెమీ ఫైనల్స్ అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహించడం గొప్ప అవకాశం అని నెల్లూరు, కడప జిల్లాలో ఎంపికైన విద్యార్థులకు సెమీఫైనల్స్ కార్యక్రమం తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించడంజరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విప్లవాత్మక మార్పులు వచ్చాయని, క్వాంటమ్ వ్యాలీ మొట్టమొదటిసారిగా అమరావతిలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు ఆధునిక సాంకేతికతలు మరియు సామాజిక సమస్యల పరిష్కారానికి తమ వినూత్న ఆలోచనల దిశగా కృషి చేయాలన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వలన ప్రయోజనం పొందిన చాలా మంది ఉన్నత స్థానంలో ఇతర దేశాలలో స్థిరపడ్డారన్నారు. సెమీఫైనల్స్ లో విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలతో ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం, డీన్ ఆఫ్ సోషల్ సైన్స్ ప్రొఫెసర్ వాణి, ఇతర ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.ం

## శ్రీసిటీ నర్సరీలో చిన్మయా విద్యార్థుల విజ్ఞాన యాత్ర

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

విజ్ఞాన యాత్రలో భాగంగా చిన్మయ విద్యాలయ విద్యార్థులు బుధవారం శ్రీసిటీ నర్సరీని సందర్శించారు. 2వ తరగతికి చెందిన 108 మంది విద్యార్థులు విచ్చేయగా, శ్రీసిటీ ఉద్యానవన అధికారి పవన్ కుమార్ వారికి నర్సరీలోని వివిధ మొక్కలు, వాటి విశిష్టత గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నర్సరీ ఆవరణలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి, స్వామిని దర్శించుకున్నారు. ఆలయం ముందు ఆసీనులై భక్తి శ్రద్ధలతో భగవద్గీతలోని 15వ అధ్యాయం 'పురుషోత్తమ ప్రాప్తియోగం' పారాయణం చేశారు. శ్రీసిటీ నిర్వాహకులు స్వామివారి తీర్థ, అన్న ప్రసాదాలు అందజేశారు. శ్రీసిటీ నర్సరీకి విజ్ఞాన యాత్రకు విచ్చేసిన తమ విద్యార్థులకు నర్సరీ ఆవరణలో పచ్చదనం నిండిన చల్లని ఆహ్లాదకర, ఆధ్యాత్మిక వాతావరణం ఎంతో హాయిని, సరికొత్త అనుభూతిని ఇచ్చిందని స్కూల్ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సందర్శనకు వీలుగా అన్ని వసతులు సమకూర్చి తమకు అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కోట పంచాయతీ పరిధిలో కరెంట్ కోతలకు అడ్డు ఆపు లేదా?

- వేళపాళ లేని కరెంట్ కోతలతో విసిగిపోతున్నాం
- కరెంట్ ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో ఎవ్వరికి అంతుచిక్కని వైనం
- ఫోన్ చేస్తే కనీసం ఫోన్ ఎత్తలేని పరిస్థితులలో కోట లైన్ మెన్
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వ్యాపారస్తులు, దుకాణదారులు




ప్రజాభూమిప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట పంచాయతీ పరిధిలో కరెంట్ కోతలకు అడ్డు ఆపు లేకుండా పోతుందని కరెంట్ కోతలతో విసిగిపోతున్నామని కోట పంచాయతీ ప్రజలు వాపోతున్నారు. కరెంట్ ఏ సమయంలో పోతుందో ఏ సమయంలో వస్తుందో తెలియనిఅయోమయ పరిస్థితుల్లో ఉండవలసి వస్తుందని కోట ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ కోతల సమయంలో కోట విద్యుత్ సబ్ స్టేషన్లో పని చేసే లైన్ మెన్ కి ఫోన్ చేస్తే కనీసం ఫోన్ ఎత్తడం లేదని ఒక వేళ ఫోన్ ఎత్తిన సరైన సమాధానం ఇవ్వడం లేదని కోట ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ కరెంట్ కోతల వల్ల వ్యాపారస్తులు, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని వెంటనే సంబంధిత విద్యుత్ పై అధికారులు స్పందించి కరెంట్ కోతలను సవరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోట పంచాయతీ ప్రజలు కోరుతున్నారు...

### నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సిపి.రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు మధుసూదన్ జల్లి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం

భారతదేశ నూతన ఉప రాష్ట్రపతిగా బీజేపీ – ఎన్డీఏ అభ్యర్థి సిపి.రాధాకృష్ణన్ ఘన విజయం సాధించడం దేశ ప్రజలకు గర్వకారణమని ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మధుసూదన్ జల్లి తెలిపారు.152 ఓట్ల మెజార్టీతో 452 ఓట్లు సాధించి విజయం సాధించిన రాధాకృష్ణన్ గెలుపు, దేశ అభివృద్ధి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పై ప్రజల విశ్వాసానికి ప్రతీకమని ఆయన పేర్కొన్నారు.1957లో తమిళనాడులో జన్మించిన రాధాకృష్ణన్ కేవలం 16 ఏళ్ల వయసులోనే ఆర్ఎస్ఎస్, జనసంగ్ కార్యకలాపాల్లో పాలు పంచుకుని క్రమశిక్షణతో సేవలు ప్రారంభించారు. 1998లో కోయంబత్తూరు నుండి ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లో గుర్తింపు పొందిన ఆయన అనంతరం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా జార?ండ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల గవర్నర్‌గా అత్యున్నత సేవలు అందించారు. ఆయన రాజకీయ ప్రయాణం నిబద్ధత, అంకితభావానికి ప్రతీకగా నిలిచిందని మధుసూదన్ జల్లి కొనియాడారు. బీసీ వర్గానికి చెందిన నేతగా రాధాకృష్ణన్ ఉప రాష్ట్రపతి హెూదా అలంకరించడం ప్రధాని నరేంద్ర మోడీ వెనుకబడిన వర్గాల పట్ల చూపుతున్న ప్రాధాన్యతకు నిదర్శనం అని జల్లి మధుసూదన్ పేర్కొన్నారు. బీసీలను జాతీయ రాజకీయాల్లో ముందుకు తీసుకెళ్లడానికి ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంలో సిపి.రాధాకృష్ణన్‌కు రాష్ట్ర బీజేపీ తరపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ.. దేశాభివృద్ధి కోసం ఆయన పదవీకాలం విశేషంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు...

### ఏకలవ్య గురుకుల పాఠశాలలో శానిటైజింగ్ తనిఖీ



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడుకండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కనమనంబేడు పంచాయతీలో గల ఏకలవ్య గురుకుల పాఠశాలను ఇన్చార్జ్ మండల ప్రజా పరిషత్ అధికారిణి మోతీ, మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర నాథ్, ఆరోగ్యాధికారి డిఎన్.వెంకటేశ్వర్లు తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమే మాట్లాడుతూ..పాఠశాలలో శానిటైజింగ్ పరిశుభ్రత చర్యలను సమగ్రంగా పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్లు, వంటశాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం సిబ్బంది ప్రతి రోజూ శానిటైజింగ్ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పై నిరంతర శ్రద్ధ వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు...

### సగుటూరు ఎంపీటీసీ లెక్కల ప్రసాద్ నాయుడుకి పితృవియోగం

నివాళులర్పించిన పలువురు రాజకీయ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి – ఓజిలి

తిరుపతి జిల్లా ఓజిలి మండలం సగుటూరు ఎంపీటీసీ లెక్కల ప్రసాద్ నాయుడు తండ్రి లెక్కల పెద్ద మస్తాన్ నాయుడు అనారోగ్యంతో మంగళవారం రాత్రి తొమ్మిది గంటల 9:40 నిమిషాలకు స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సగుటూరుకి వెళ్లి వస్తాన్ నాయుడు పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంజీవయ్య మాట్లాడుతూ.. మొదటి నుండి వారిది రాజకీయ కుటుంబం అని ఎల్లప్పుడు వారు ప్రజా సేవలో ఉన్నారని ఆయన అన్నారు. ఆయన వెంట కరబల్లవోలు సర్పంచ్ యల్లా సురేష్ రెడ్డి, దేశి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బెల్లం.సుబ్బానాయుడు, చిగురుపాటి.సుబ్బానాయుడు, సగుటూరు సర్పంచ్ పంజాం వసంతకుమారి, జయరామయ్య, తదితరులు ఉన్నారు...

## రోడ్లడాక్టర్ తో వేగంగా మరమ్మత్తులు పూర్తి కమిషనర్ ఎన్.మౌర్య



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతినగరం

నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై ఏర్పడిన గుంతలను ' రోడ్ డాక్టర్ యంత్రం ద్వారా త్వరగా పూడ్చ వచ్చునని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరంలో ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు ప్రత్యేకంగా తెచ్చిన రోడ్లడాక్టర్ పనితీరును బుధవారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఏర్పడిన గుంతలను మనుషులతో పూడ్చేవారమని అన్నారు. అయితే నూతన టెక్నాలజీ తో సిద్ధం చేసిన రోడ్ల డాక్టర్ యంత్రం ద్వారా ఎప్పటికప్పుడు పూడ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ యంత్రాన్ని సుమారు 1.50 కోట్లతో కొనుగోలు చేశామని, తిరుపతిలో ఏర్పడే గుంతల్ని పూడ్చేందుకు నెలల తరబడి ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా ఈ యంత్రం ద్వారా ఎప్పటికప్పుడు పూడ్చి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిలేకుండా చేయవచ్చని తెలిపారు. సీసీ రోడ్లు, తారు రోడ్లు పూడ్చేందుకు వినియోగిస్తారని తెలిపారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ లు తులసి కుమార్, గోమతి, డి.ఈ లు లలిత, మహేష్, వెంకట్ ప్రసాద్ ఉన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 11,సెప్టెంబర్ 2025


## ప్రభుత్వ వైద్య కళాశాలలకు మంగళం పాడుతున్న కూటమి ప్రభుత్వం

### షోడవరం సుధాకర్ బి.ఎస్.పి స్టేట్ సెక్రటరీ

ప్రజాభూమి ప్రతినిధి – కోట



డాక్టర్ కావాలన్నా పేద విద్యార్థుల ఆశలను నెరవేర్చడానికి గత వైసీపీ ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ ఎవ్వరు చేయని సాహసాన్ని చేస్తూ 10 ప్రభుత్వ వైద్య కళాశాలను తీసుకువస్తే నేడు కూటమి ప్రభుత్వం వాటికి మంగళం పాడడం పేద విద్యార్థుల గొంతు కోయడమేనని బహుజన్ సమాజ్ పార్టీ స్టేట్ సెక్రటరీ షోడవరం. సుధాకర్ పేర్కొన్నాడు. ఈ సందర్భంగా సుధాకర్ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ..డాక్టర్ కావాలన్నా కోటి ఆశలు పెట్టుకున్న రాష్ట్రంలోని పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన 10 వైద్య కళాశాలలను ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టడానికి అనుమతులు జారీ చేయడం దురదృష్టకరమన్నారు వందల కోట్లు విలువ చేసే కళాశాలలను పిపిపి పద్ధతిలో ప్రైవేటుపరం చేయడం అత్యంత దారుణం అన్నారు. పీపీపీ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, వర్గాలు వైద్య విద్యకు దూరమవుతారన్నారు. తద్వారా రాజ్యాంగబద్ధంగా రావాల్సిన రిజర్వేషన్లు కోల్పోయి విద్యార్థులు నష్టపోతారన్నారు. వైద్య విద్యను ప్రైవేటుపరం చేసి ప్రభుత్వము కోట్ల రూపాయలు ఆదాయం పొంది పేద విద్యార్థులకు అన్యాయం చేస్తుంది అన్నారు. పెట్టుబడిదారీ విధానానికి ఆజ్యం పోస్తూ పేదలకు అన్యాయం చేస్తుందన్నారు. ప్రభుత్వం నిరంకుశ చర్యల వలన ప్రజాస్వామ్యం రాష్ట్రంలో బీటలు వారుతుందన్నారు. విలువైన ప్రభుత్వ స్థలాలను ఎకరం 100 రూపాయలకు 66సంవత్సరాలు లీజుకిస్తూ ప్రభుత్వంవైద్య విద్యను వ్యాపార కోణం చేస్తుందన్నారు. దీని ద్వారా యస్ సి, ఎస్ టి, బిసి, మైనారిటి విద్యార్థులు వైద్య విద్య కు దూరం కావడమే కాకుండా, పేదలకు ఉచిత వైద్యంకు దూరం కావడం జరుగుతుందన్నారు. దీన్ని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం పీపీపీ పద్దతిని వైద్యకళాశాలలను నిర్మించడం విడనాడాలన్నారు...

## ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి – శ్రీకాళహస్తి టౌన్ :




గవర్నమెంట్ జూనియర్ బాలికల కళాశాలలో బుధవారం ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య సంస్థ ఆదేశాల మేరకు స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్టెప్స్ ప్రాజెక్ట్ మేనేజర్ భాస్కర్ విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాప్తి కారణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, నియంత్రణ చర్యలను వివరించారు. అలాగే విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో స్టెప్స్ సిబ్బంది ఏఎన్ఎం మౌనిక, ఓఆర్డబ్ల్యుఎస్ కళావతి, సునీత, దేవేంద్రతో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కెవి నిరంజన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కొల్లడం గ్రామానికి చెందిన కె.వి నిరంజన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సంయుక్త కార్యదర్శుల నియామకం జాబితాను రాష్ట్ర వైఎస్ఆర్సిపి పార్టీ ప్రకటించింది. మండలంలో గత కొన్ని ఏళ్లుగా వైఎస్ఆర్సిపి పార్టీలో నిరంజన్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. దీన్ని గుర్తించి వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నిరంజన్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పదవి దక్కడం చాల సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానన్నారు. రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు బిరేంద్ర వర్మ, మండల నాయకులు బెల్ట్ రమేష్, నాయకులు తదితరులు అభినందనలు తెలిపారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి



తాడేపల్లి లోని వై ఎస్ ఆర్ సి పి క్యాంప్ ఆఫీస్ నందు మాజి ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేయటం గురించి పలు విషయాలు చర్చించి వెంకటగిరి నియోజకవర్గంలో పార్టీ నెంబర్ ఎంత ముందుకు తీసుకుని వెళ్లాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి సూచించినట్లు సమాచారం.

## కార్యకర్తలకు అండగా జనసేన...

### - మృతి చెందిన సోమయ్య కుటుంబానికి రూ.5 లక్షలు

ప్రజా భూమి – శ్రీకాళహస్తి రూరల్ :

మండలం లోని నారాయణపురం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీల సభ్యుడు తిరుకాల్ల సోమయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు ఈ నేపథ్యంలో అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు జనసేన పార్టీ ముందుకొచ్చింది. పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును జనసేన జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, పార్టీ ప్రెసిడెంట్ టీం సభ్యులు మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కొట్టే సాయి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కార్యకర్తల భద్రత కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అనుకోని ప్రమాదాల్లో కార్యకర్తల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు.ఇది కార్యకర్తలకు పెద్ద అండ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, మహేష్, గరికపాటి చంద్ర, విజయకుమార్, ఈర్ల చిరంజీవి, కవిత తదితరులు పాల్గొన్నారు.




## టీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడం మరింత బాధ్యతను పెంచింది

### - టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ బాధ్యతల స్వీకరించారు

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. టీటీడీ ఈవోగా బుధవారం తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ పూర్వపు ఈవో శ్యామలరావు నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డు మెంబెర్ సెక్రటరీ ఎక్స్ ఆఫీసియో గా కూడా ప్రమాణం చేశారు. వీరితో టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు నూతన ఈఓ కు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈవోకు శ్రీవారి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. అనంతరం ఈవో ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాన్నారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటిసారి మే 2017 నుంచి అక్టోబర్ 2020 వరకు మూడు సంవత్సరాలు నాలుగు నెలలు సేవలందించే అవకాశం వచ్చిందని చెప్పారు. గత సంవత్సరం నుండి లడ్డు, అన్నప్రసాదాల క్వాలిటీ మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి సేవల నాణ్యతను పెంచేందుకు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. నిన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. దేవాలయ పవిత్రతను కాపాడేందుకు, సాధారణ భక్తులకు న్యాయం చేసేందుకు టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెడతామని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లో కూడా వెంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. టీటీడీ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో రాత్రింబవళ్లు కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు. శ్రీవారి సేవకుల సేవలు మరింత విస్తరించే దిశగా ఆలోచన చేస్తున్నామనీ, ప్రపంచమంతా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టీటీడీ సేవలు మెరుగుపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు శ్రీ లోకనాథం, శ్రీ భాస్కర్, శ్రీమతి ప్రశాంతి, శ్రీ సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### టీటీడీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈవో

టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడును టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవోను చైర్మన్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.



### టీటీడీ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపిన పూర్వపు ఈవో

టీటీడీ ఈవోగా పని చేసి బదిలీపై వెళ్లిన టీటీడీ పూర్వపు ఈవో జె.శ్యామలరావు తనకు విధి నిర్వహణలో సహకరించిన టీటీడీ అధికారులు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 14 నెలల కాలంలో తిరుమలలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. వచ్చే 25 ఏళ్ల పాటు స్వామివారి అన్న ప్రసాదం, లడ్డూ ప్రసాదం నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## తిరుమలలో హైందవ సాంప్రదాయాన్ని మంటగలుపుతున్నారు

- చంద్రగ్రహణం రోజున స్వామివారి సేవల్లో ఘోర తప్పిదం
- టీటీడీ సిబ్బంది చేయాల్సిన పనిలో బీ ఆర్ నాయుడు ఛానెల్ వ్యక్తి
- మహద్వారం దగ్గర ఇత్తడి గ్రిల్స్ తాళాలు వేసిన టీవీ 5 తిరుమల ప్రతినిధి
- ఇదేమి హిందూ ధర్మ పరిరక్షణ?

: టీటీడీ తీరుపై భూమన తీవ్ర ఆగ్రహం



ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి.

టీటీడీ చైర్మన్ బీ ఆర్ నాయుడు ఆధ్వర్యంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధి వివాదాలకు, తప్పిదాలకు కేంద్రంగా మారిందని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆక్షేపించారు. టీటీడీలో జరుగుతున్న తప్పిదాలను ప్రశ్నిస్తే హైందవ ద్రోహులుగా ముద్రించడం బీ ఆర్ నాయుడుకి పరిపాటిగా మారిందని మండిపడ్డారు. చంద్రగ్రహణం రోజున స్వామివారి సిబ్బంది కాకుండా టీటీడీ చైర్మన్ ఛానెల్ ప్రతినిధి మహాద్వారం దగ్గరున్న ఇత్తడి గ్రిల్స్ తాళాలు వేయడం ఘోర తప్పిదమని భూమన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీ ఆర్ నాయుడు తన ప్రసార మాధ్యమాల ద్వారా ఎంత బెదిరించినా ఆయన చేసిన అక్రమాలను, తిరుమలలో జరుగుతున్న తప్పిదాలను మాత్రం ప్రశ్నిస్తూనే ఉంటామని తేల్చి చెప్పారు.ఇంకా ఆయన మాట్లాడుతూ"

**స్వామివారి సేవల్లో ఘోర తప్పిదం....**

శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రధమ సేవకుడిగా ధర్మానికి, ఆచారానికి కట్టుబడి ఉంటూ, హిందూ ధర్మ పరిరక్షణే బాధ్యతగా పనిచేస్తానని బీ ఆర్ నాయుడు ప్రమాణాలు, భీషణ ప్రతిజ్ఞలు చేశారు. కానీ ఆయన టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి తిరుమల కొండ మీద అనునిత్యం ఏదో ఒక రకమైన వివాదం జరుగుతూనే ఉంది. ఆ వివాదాలను, తప్పిదాలను ప్రశ్నిస్తున్న మా మీద హైందవ ద్రోహులుగా ముద్రించడం బీ ఆర్ నాయుడుకు పరిపాటిగా మారింది. సరిదిద్దుకునే ప్రయత్నం చేయకపోగా మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి మీద, పూర్వ అధ్యక్షుడిగా నా మీద మరింత దాడులకు దిగుతూ పొరపాటు మీద పొరపాటు చేస్తున్నారు. చంద్రగ్రహణం రోజున స్వామివారి ఆలయాలు మూసివేయడం అన్నది తరతరాల నుంచి వస్తున్న సాంప్రదాయం. మొన్నటి చంద్రగ్రహణం రోజున స్వామివారి ఆలయ మహాద్వారం తర్వాత ఉండే ఇత్తడి గ్రిల్స్ తాళాలు వేసే పనిని టీటీడీ సిబ్బంది కాకుండా... బీఆర్ నాయుడుకి చెందిన టీవీ5 ఛానెల్ లో పనిచేస్తున్న వ్యక్తి చేశాడు. తన ఛానెల్ లో పనిచేస్తున్న వ్యక్తితో ఈ పనిచేయించడం ద్వారా బీ ఆర్ నాయుడు ఏ విధమైన సంకేతం ఇవ్వదల్చుకున్నారు. మీరిచ్చిన అహం, మీరున్నారు మాకేమీ కాదన్న ధైర్యంతో మీ సంస్థలో పనిచేస్తున్న వ్యక్తి ఈ పనికి పాల్పడ్డారు. ఇది చాలా తప్పిదం. తాను ఈ పనిచేయలేదని ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినా... వాస్తవాలు కళ్లముందు కనిపిస్తున్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ వ్యవహారాల్లో బీ ఆర్ నాయుడు సొంత మనుషులకు ఏం పని ? ఇటీవల కాలంలో స్వామివారి దర్శనం చేసుకున్న అనంతరం టీటీడీ బోర్డుకు చెందిన ఓ సభ్యుడు మహాద్వారం తర్వాత ఉండే ఇత్తడి గ్రిల్ నుంచి బయటకు వస్తానంటే అక్కడున్న సెక్యూరిటీ సిబ్బంది అలా వెళ్లడానికి వీల్లేదని నిర్బంధించారు. అది పెద్ద వివాదంగా కూడా మారింది. అది ఎంత ప్రాధాన్యత కలిగిన పాయింట్ అనడానికి ఇదే నిదర్శనం. అలాంటి స్థలంలో బీ ఆర్ నాయుడు గారి మనిషి నవ్వుతూ వీడియో తీసుకుంటున్నాడు. బీ ఆర్ నాయుడు గారేమో నేను టీటీడీ వాహనాలు వాడను, అక్కడ నీళు కూడా తాగను అని చాలా మాట్లాడుతుంటారు. కానీ స్వామివారికి అపచారం చేస్తూ మీరు, మీ సొంత సిబ్బంది వ్యవహరించిన తీరు హైందవుల గుండెల మీద తన్నినట్టుంది. మీ సొంత ఛానెల్ లో ముఖ్యుడు, ఆలయంలో కులశేఖరపడి ఇవతల ఉంటూ మీకు కావాల్సినవారందరికీ దర్శనాలు చేయించడంతో పాటు హారతి ఇవ్వడం నుంచి ఏమేం చేయాలో డైరెక్షన్ ఇస్తూ సాధారణంగా అక్కడున్న అడిషనల్ ఈవో చెప్పే మాటలు కూడా తానే అంటూ దర్శనాలు చేయిస్తున్నాడు. ఇది అక్కడి అధికారులే ఫిర్యాదు చేస్తున్నారు. మీరా ధర్మాన్ని, సాంప్రదాయాలను పరిరక్షించేది ?

**దీనికేం సమాధానం చెప్తారు ?**

నిత్యం జగన్మోహన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి పరమ నీచులు అని మాట్లాడే మీరు.. చంద్రగ్రహణం రోజున నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వ్యక్తి మీ మనిషి కాదా? మీ ఛానెల్ లో తిరుమల ప్రతినిధిగా పనిచేస్తున్న శ్యామ్ నాయుడు కాదా? లోకేష్, అనిత వంటి వివిధ మంత్రులతో పాటు తెలుగుదేశం పార్టీ నేతలతో అతను దిగిన ఫోటోలు చూస్తుంటే శ్యామ్ నాయుడు మీ సంస్థలో ఉద్యోగిగానే కాకుండా టీడీపీ కార్యకర్తగా కూడా పనిచేస్తున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఇది మిమ్మల్ని చూసుకుని ఆ ధైర్యంతో మమ్మల్ని ఏ విజిలెన్స్ సిబ్బంది, గార్డులు ఆపలేరు, ఏం చేయలేరు అన్న ధైర్యంతో చేసిన బరితెగింపు కాదా ? మీరు మా మీద ప్రకటల ద్వారా దాడి చేయవచ్చు, అంతు చూస్తామని బెదిరించవచ్చు, కానీ వీటికేం సమాధానం చెప్తారు?

**ఇదీ మీ అక్రమాల చిట్టా...**

మీ కుమారుడు సారధ్యంలో ఉన్న జూబ్లీహిల్స్ సొసైటీలో నార్సంగి దగ్గర మంచిరేవుల ప్రాంతంలో ప్లాట్లు ఇస్తామని రూ.90 కోట్లు ఇస్తామని వసూలు చేశారు. దానికి ఏ రకమైన ప్రభుత్వ, రేరా అనుమతులు లేవని తెలిసినా మీకున్న ఆర్థిక, మీడియా బలంతో ఈ వసూల్లకు పాల్పడలేదా? మీరు రూ.500 కోట్ల మీద కన్నువేస్తే. రేరా మీ కుమారుడు బి.రవీంద్రనాథ్ అధ్యక్షతన ఉన్న జూబ్లీహిల్స్ సొసైటీ పై రూ.18.50 లక్షల ఫైన్ విధించింది. గతంలో నరేంద్రనాథ్ చౌదరి గారి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ సొసైటీ అత్యుత్తమంగా విరాజిల్లితే.. మీరు ఆ సొసైటీని కబలించిన తర్వాత అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి.

**కళ్యాణాలకు రేట్లా ? ఇదేమి ఘోరం**

టీటీడీలో మీరు తెలుగుదేశం పార్టీకి ఎన్నికల్లో ఆర్థిక సాయం చేసిన కొన్ని సంఘాలు శ్రీవారి కళ్యాణం జరపాలని అనుకున్నారు. జర్మనీ తెలుగు అసోషియేషన్ వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎన్ ఆర్ టి ఎఫైర్స్ అండ్ ఇన్వెస్టిమెంట్స్ సలహాదారుగా పనిచేస్తున్న వేమూరి రవికుమార్ కి వినతి పత్రం ఇచ్చారు. సెప్టెంబరు 6వ తేదీ నుంచి 16 చోట్ల ఐర్లాండ్, ఇంగ్లండ్, యూరప్ వంటి చోట్ల శ్రీవారి కళ్యాణం జరపాలని అడిగారు. దానికి బీ ఆర్ నాయుడు గారు తన బలంతో వెంటనే అంగీకరించారు. వాస్తవానికి శ్రీవారి కళ్యాణాలు శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలోనే కాకుండా బయట కూడా జరపడం ద్వారా పేదవాళ్లకు స్వామివారి సేవలు అందుబాటులోకి రావాలన్న సంకల్పం మా నాయకుడు రాజశేఖర్ రెడ్డి గారి అనుమతితో నేను టీటీడీ చైర్మన్ గా ఉన్నప్పుడే మొదలుపెట్టాం. తొలిసారిగా సూళ్లూరుపేట దళిత వాడలో ప్రారంభించారు. వైఖానస సాంప్రదాయం ప్రకారం అనేక ప్రాంతాల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఆ తర్వాత వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రధాన నగరాలతో పాటు అనేక దేశాల్లోనూ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా సెప్టెంబరు 27న హాంబర్గ్ లో జరగనున్న శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో పాల్గొనదల్చిన వారు 116 యూరోలు చెల్లించాలని, శ్రీనివాస కళ్యాణానికి 81 యూరోలు,విశేష కళ్యాణానికి 516 యూరోలు అని రేట్లు పెట్టారు. వాస్తవానికి గతంలో వివిధ దేశాల్లో ఉన్న స్థానికులు చందాలు వేసుకుని అక్కడ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ కాగా... తొలిసారిగా స్వామివారి సేవలకు రక,రకాల రేట్లు నిర్ణయించారు. ఇది చాలా దారుణం. అంటే గతంలో తెలుగుదేశం పార్టీకి ఎన్నికల్లో ఇచ్చిన ఫండ్స్ ను ఇలా శ్రీవారి కళ్యాణాలు నిర్వహించడం ద్వారా సంపాదించులనుకుంటున్నారా ? భక్తిభావం నిజంగా మీలో ఉంటే స్వచ్ఛంధంగా డబ్బులు వేసుకుని కార్యక్రమం నిర్వహించడమో లేదంటే కొంతమంది కలిసి గ్రూపుగా ఏర్పడి డబ్బులు వేసుకుని కార్యక్రమం చేయడం అనవాయితీగా వస్తోంది. కానీ ఇలా మీ అనుమతితోనే టిక్కెట్లు వసూలు చేసుకుని కార్యక్రమం చేయడం ఏ రకంగా ధర్మ ప్రచారం అవుతుంది బీ ఆర్ నాయుడు గారూ?

**ధనవంతుల ఇళ్లల్లో పూజలా?**

మీరు చైర్మన్ గా వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో కానీ, మరెక్కడైనా కనీసం ఒక్కచోటైనా శ్రీవారి కళ్యాణం నిర్వహించారా? కానీ శ్రీ వేంకటేశ్వర స్వామి అర్చకులను తీసుకుని వెళ్ళి ధనవంతుల ఇళ్లల్లో మీ అనుమతితో లక్ష్మీ పూజలు మాత్రం జరుపుతున్నారు. ఇవి చాలా బాధాకరమైన విషయాలు. మీరు మా మీద దాడి చేసే కొద్దీ మీరు చేస్తున్న అక్రమాలు అన్నీ ఒక్కొక్కటీ బయటపెడుతూనే ఉంటామని భూమన కరుణారెడ్డి స్పష్టం చేశారు. బీ ఆర్ నాయుడు ధర్మద్రోహానికి పాల్పడుతూ, అవినీతి పనులు చేస్తూ,తనకున్న ప్రసార మాధ్యమాల బలంతో నీతిపరులుగా ముద్రవేసుకునేందుకు ఎంత ప్రయత్నం చేసినా... పోరాటం మాత్రం ఆగదని "భూమన తేల్చి చెప్పారు

## శాసనాల ద్వారా శ్రీవారి వైభవాన్ని చాటిన శ్రీ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి

### - ప్రముఖ శాసన పరిశోధకులు సొరకాయల కృష్ణారెడ్డి

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి

తిరుమలలోని శాసనాలను, అన్నమయ్య సంకీర్తనలను అనువదించి శ్రీ వేంకటేశ్వరస్వామివారి వైభవం విశ్వవ్యాప్తం కావడానికి కృషి చేసిన మహనీయుడు శ్రీమాన్ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి అని తొండవాడకు చెందిన ప్రముఖ శాసన పరిశోధకులు సొరకాయల కృష్ణారెడ్డి అన్నారు. తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో బుధవారం జరిగిన శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి 44వ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి పరిశోధనాదీక్ష అనే అంశంపై ఉపన్యసిస్తూ, శ్రీవారి ఆలయ పేష్కారుగా ఉంటూ 1167 రాగిరేకుల శాసనాలను సేకరించి అనువదించినట్టు తెలిపారు. అన్నమయ్య కీర్తనల భాండాగారం నుంచి చాలా రాగి రేకులను వెలికితీసి కీర్తనలను వెలుగులోకి తెచ్చినట్టు వివరించారు. దేవస్థానం ఉద్యోగిగా మాత్రమే కాకుండా పురాతన వస్తు పరిశోధనా శాస్త్రవేత్తగా స్వామివారి వైభవాన్ని మొట్టమొదటిసారిగా ఎలుగెత్తి చాటిన ఘనత శాస్త్రికి దక్కిందన్నారు. ఇందులో అధిక భాగం సంకీర్తనలను శ్రీ శాస్త్రి పరిష్కరించి సమాజానికి అందించినట్లు ఆయన వివరించారు. అనంతరం ఎస్వీ విశ్వవిద్యాలయం సంస్కృత విభాగం ప్రొఫెసర్ డా. శిరీష శ్రీ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి పరిశోధనలో శ్రీ కృష్ణదేవరాయులు అనే అంశంపై మాట్లాడుతూ, శ్రీకృష్ణదేవరాయలు 1509 నుండి 1529 వరకు విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన గొప్ప శ్రీవారి భక్తుడని చెప్పారు. ఆయన కాలంలో విజయనగర సామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరిందని, తిరుమల శ్రీ వేంకటేశ్వ రస్వామివారికి అనేక విలువైన ఆభరణాలు ఇచ్చినట్లు ఆలయ శాసనాల ద్వారా శ్రీ శాస్త్రీ ప్రపంచానికి తెలియజేసినట్లు చెప్పారు. శ్రీ సాధు సుబ్రమణ్య శాస్త్రి వెలికి తీసి పరిష్కరించిన శాసనాల పుస్తకాలను పిల్లలు, పెద్దలు కూడా చదవాలన్నారు.






**పుష్పాంజలి :** అంతకుముందు శ్రీ సాధు సుబ్రహ్మ ణ్యశాస్త్రి 44వ వర్ధంతి సందర్భంగా తిరుపతిలోని శ్వేత భవనం ఎదురుగా గల ఆయన విగ్రహానికి అన్నమాచార్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి శ్రీ మేడసాని మోహన్ పుష్పాంజలి ఘటించారు. అనంతరం శ్రీ గౌరిపెద్ది రామసుబ్బ శర్మగారి 103వ జయంతి సందర్భంగా ఎస్వీ ఓరియంటల్ కళాశాలలో ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో శాస్త్రి కూతురు గిరిజ, మనుమడు, జడ్జి సి.ఎన్. మూర్తి, డిపిపి ప్రోగ్రాం అధికారి రాజగోపాల్, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు లత, ప్రముఖ సాహితీవేత్త గౌరిపెద్ది వేంకట శంకరభగవాన్, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ, రైతాంగం అభివృద్ధిపై జగన్ ఓపెన్ డిబేట్‌కి సిద్ధమా?

**వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన మార్పులను రాష్ట్ర ప్రజలముందు బహిర్గతం చేసేందుకు సిద్ధంగా ఉన్నాం**
**జగన్ పాలనలో రైతులు నరకం చూశారు**
**కూటమి ప్రభుత్వంపై జగన్ ఆరోపణలు చేయడం విచిత్రంగా ఉంది**
**రైతు పేరు చెప్పడానికి జగన్ అర్హుడు కాదు.. రైతు కష్టాన్ని దోచుకొని, రైతు కన్నీటి మీద రాజకీయాలు చేసిన వ్యక్తి జగన్**
**వైసీపీ పాలనలో రైతాంగాన్ని మోసం చేసి, నేడు తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న జగన్**
**కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో రైతుల పక్షాన నిలుస్తుంది... రైతు కష్టం వృథా కాకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

రైతాంగం అభివృద్ధి, వ్యయసాయ శాఖలో చేసిన సంస్కరణలు, రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా? అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైసీపీ అధినేత జగన్‌కు సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం రైతుల కోసం ఏం చేస్తుందో, వ్యయసాయ రంగంలో తీసుకొచ్చిన మార్పులు ఏవో రాష్ట్ర ప్రజలముందు బహిర్గతం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులకు మోసపూరిత వాగ్దానాలు తప్ప ఇంకేమీ ఇవ్వలేదని, మద్దతు ధరలు కోత పెట్టి, ఇన్సూరెన్స్ డబ్బులు ఆపేసి, పంటలు అమ్మకానికి రాకుండా చేసిన వైసీపీ వైఫల్యాలను ప్రజలు మరచిపోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు తోడుగా నిలబడి విత్తనాల నుంచి పంట అమ్మకాల వరకు పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ఎరువులు, విత్తనాలు సమయానికి అందిస్తూ, పంటలకు రుణ సౌకర్యం కల్పిస్తూ, రైతు కుటుంబాలను రక్షించేలా పథకాలను అమలు చేస్తోందన్నారు. దీనిపై ధైర్యం ఉంటే జగన్ పబ్లిక్ డిబేట్‌కు రావాలని సవాల్ విసిరారు. ఎవరికి రైతుల పట్ల నిజమైన నిబద్ధతుందో ప్రజలే తీర్పు చెబుతారు అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

రైతాంగానికి ఊరట కల్పించే విధంగా అద్భుతమైన నిర్ణయాలు తీసుకుంటూ, ఎరువుల సరఫరా, పంట కొనుగోళ్లు, మద్దతు ధరలు, రుణమాఫీ వంటి కీలక అంశాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వంపై జగన్ ఆరోపణలు చేయడం విచిత్రమని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్, తన ఐదేళ్ల పాలనలో రైతాంగాన్ని మోసం చేసి, నేడు తప్పుడు ఆరోపణలు చేసి మళ్లీ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతు సంక్షేమం అంటే జగన్ కు ఏమాత్రం పట్టులేదని ఆయన పాలనలోనే స్పష్టమైందన్నారు. ఎరువుల కొరత, నల్లబజారు, కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం, పంట బీమా చెల్లింపులలో మోసాలు ఇవన్నీ జగన్ పాలనలోనే జరిగాయని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల కోసం రాత్రింబవళ్ళు శ్రమిస్తుంటే, జగన్ మాత్రం ప్రతిదాన్నీ కుతంత్రం చేసి అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రైతుకు అందుతున్న ప్రతి సహాయం జగన్ కంటకంగా మారిందని మంత్రి అన్నారు.

ధరల స్థిరీకరణ నిధి పేరుతో 3 వేల కోట్లు ఏర్పాటు చేశామని, 7,800 కోట్లు ఖర్చు పెట్టామని జగన్ చెబుతున్నారు. అసలు మార్కెట్‌లో ధరలు పడిపోకపోయినా 7,800 కోట్లు ఎక్కడికి పోయాయి? రైతులకు ఒక్క పైసా ఉపయోగం లేకుండా ఆ డబ్బు ఎవరెవరి జేబుల్లోకి వెళ్లింది? ఇవన్నీ పచ్చి అబద్ధాలు. వైసీపీ హయాంలో రైతుల ఉత్పత్తుల కొనుగోలు అనే మాటే లేదు. నిజంగా కొనుగోలు చేసి ఉంటే ఏ రైతు నుండి, ఏ పంటను, ఏ ప్రాంతంలో కొనుగోలు చేశారో కాగితాలతో చూపించగలరా? లేకపోతే అబద్ధాల గజిబిజి నుంచి బయటపడగలరా?" అని సవాల్ విసిరారు. %ఎణ% బర్లీ పొగాకు ధర పడిపోతే 271 కోట్లు వెచ్చించి 20,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసేందుకు నిర్ణయించి, ఇప్పటికే 16,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసామని తెలిపారు. ఇంకా మిగిలిన 4000 మిలియన్ కిలోలను కూడా కొంటామని, ఇంకో 60వేల మిలియన్ కిలోలను ప్రైవేట్ వర్తకుల ద్వారా కొనుగోలు చేయించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 3 సందర్భాలలో టొమాటో ధర పడిపోతే, 4599 మెట్రిక్ టన్నుల టొమాటో పంటను కొనుగోలు చేసి 11.25 కోట్లు రైతులకు చెల్లించామని అన్నారు.

ఉల్లి ధరల విషయంలో మీరు మొసలి కన్నీరు కారుస్తున్నారు. మా ప్రభుత్వం మద్దతు ధరగా రూ.1200 ప్రకటించింది. ఈనాడు పత్రికలో వెలువడింది. కానీ మీరు ఒకవైపు రూ.1200 మద్దతు ధర అని చెబుతారు, మరోవైపు రూ.300కే కొనుగోలు జరుగుతోందని అంటారు... అసలు మద్దతు ధర విధానం మీకు తెలుసా? తెలుసుకునే తెలివి ఉన్నదా? మద్ధతు ధర కన్నా మార్కెట్ లో అమ్ముడుపోయినటువంటి విలువ తగ్గితే ఆ వ్యత్యాసాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. మార్కెట్ లో 300 రూ ట్రేడ్ అయితే మిగతా 900రూ ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ ప్రాథమిక జ్ఞానం కూడా లేని మీరు అసలు మాజీ ముఖ్యమంత్రివేనా?" అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో రైతుల ధాన్యం కొనుగోలు చేసినా డబ్బులు ఇవ్వలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బకాయి పడ్డ నగదును రైతులకు అందచేశామని, రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లోపే నగదు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత మాది అని మంత్రి గుర్తుచేశారు. 2016లో ఉల్లి ధరలు పడిపోతే 7723 మంది రైతులనుండి 2.77 లక్షల క్వింటాళ్ళు కొనుగోలు చేసి 7కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. 2018లో మరొక సారి 9740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్ళ ఉల్లి కొనుగోలు చేసి 6.45 లక్షలు చెల్లించామని, 2020 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పడిపోతే, నామ మాత్రంగా క్వింటాకి రూ.770/-లు మద్దతు ధర ప్రకటించి, ఏ ఒక్కరి దగ్గరా ఉల్లి కొనుగోలు చేయకుండా, రైతులను మోసం చేసారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం క్వింటాకి రూ.1200/-లు మద్దతు ధర ప్రకటించి, ఇచ్చిన మాటకు కట్టుబడి, అదే ధరకు ఉల్లి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.



కోకో ధరలు పడిపోతే 3776 మంది రైతుల నుండి కేజీకి రూ.50/- అదనంగా ఇచ్చి కొనుగోలు చేసాము. ఇందుకు గాను 11.8 కోట్లు చెల్లించాము. తోతాపురి మామిడి ధర పడిపోతే, 51వేల మంది రైతుల నుండి 4.3 లక్షల టన్నుల మామిడి కొనుగోలు చేసి కేజీకి రూ.4/-లు చొప్పున 171 కోట్లు చెల్లించాము. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మిర్చీకి క్వింటాకి రూ.11,781/-లు మార్కెట్ జోక్యపు ధరను కల్పించాము. ప్రభుత్వం నుండి హామీ లభించటంతో మార్కెట్లో మిర్చి ధర స్థిరీకరించబడి రూ.11,781/-లు కంటే అధికంగా ట్రేడ్ అయింది. దీంతో %వీ×ూ% పథకం అమలు చేయాల్సిన అవసరం రాలేదు. 2017లో మిర్చి ధరలు పడిపోతే ప్రభుత్వం 55 వేల మంది రైతులకు క్వింటాకి రూ.1500/- చొప్పున 130 కోట్లు చెల్లించాము. అదే మీ ప్రభుత్వం హయాంలో 2020 సంవత్సరంలో మార్కెట్ ధర 12000/-లు ఉంటే మద్దతు ధర రూ.7000/-లు ప్రకటించి కొనడానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. ఒక కార్పొరేట్ సీఎంకి సామాన్యుని తాలూకా కష్టాలు , సామాన్యులు ఉపయోగించే వస్తువుల తాలూకా రేట్లు తెలియాలి అనుకోవడం హాస్యాస్పదం. ఉల్లి ధర పడిపోయింది బహిరంగ మార్కెట్లో కేజీ 34 రూపాయలు ఉందని, ధనవంతులు ఉపయోగించే బిగ్ బాస్కెట్ లో ధరలు కనిపిస్తున్నాయి గాని సామాన్యుడు వాడేటటువంటి రైతు బజార్లో ఈ రోజు ఉల్లి ధర ఎంత ఉందనేది మాట్లాడి ఉంటే ప్రజలు సంతోషించేవారు.

కేంద్ర ప్రభుత్వం యూరియా వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని చెప్పటం వలన పక్క రాష్ట్రాలలో యూరియా కొరత వలన పలు రాష్ట్రాలలో ఆందోళనలు చేయడం వలన ఏపీలో కూడా యూరియా దొరకదని భయంతో మూడు సీజన్లకు వాడాల్సిన యూరియాను ఒకే సారి రైతులు కొనుక్కోవాలి అన్న అభద్రతాభావం, యూరియా దొరకటం లేదని ఫేక్ ఫోటోలు పెట్టి రైతులు అదే నిజమనుకొని రబీ సీజన్ కు కావల్సిన యూరియాను ముందుగానే కొనుక్కొవాలని భయాన్ని వైసీపీ నేతలు సృష్టించారు. ఇటీవల ఒక నెల డ్రై స్పెల్ రావడం తరువాత విస్తారంగా ఒకే సారి వర్షాలు కురవడం వలన ఆగస్ట్ నెలలో ఒకే సారి రాష్ట్ర వ్యాప్తంగా వరి పంటను వేయడంతో ఒక 10 రోజులు రైతులు యూరియా దొరకదని భయభ్రాంతులకు గురయ్యేలా వైసీపీ వారు వాతావరణాన్ని సృష్టించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి రావలసిన కేటాయింపు యూరియా కంటే అధిక మొత్తంలో అదనంగా యూరియాను కేటాయించుకొని జిల్లాలకు సరఫరా చేసి రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాం. నేటికి యూరియా కొరత తీరిపోయింది. రబీ సీజన్ కు కావల్సిన 9.3 లక్షల మెట్రిక్ టన్నులను ముందస్తుగానే సిద్ధం చేసుకోవడం జరుగుతుంది. ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలించే ఉద్దేశం కూటమి ప్రభుత్వానికి లేదు, గతంలో వైసీపీ నేతలు బ్లాక్ మార్కెట్ కు యూరియాను తరలించడంతో అందరూ అదే విధంగా వ్యవహరిస్తారని భావించడం వారి అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. ఈ ప్రభుత్వ కాలంలో సహకార సంస్థలకు 70 % , ప్రైవేట్ వ్యాపారులకు 30 % యూరియాను కేటాయింపులు జరిపాం. గత ప్రభుత్వంలో 50-50 శాతం నిష్పత్తిలో యూరియాను పంపిణీ చేసి బ్లాక్ మార్కెట్ ను ప్రోత్సహించారని దుయ్యబట్టారు.

ఆర్ఎస్కేలు మీ ప్రభుత్వంలో ఉన్న దాని కంటే ఈ ప్రభుత్వంలోనే ఆర్ఎస్కేలు ద్వారా పిఎసిఎస్ ద్వారా అధికంగా ఎరువులు వీటి ద్వారా అమ్మకాలు చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో ప్రైవేట్ వ్యాపారుల దగ్గర లంచాలు తీసుకొని ఉంటారని, మీ సమయం లో కన్నా ఈ ప్రభుత్వ సమయంలోనే ఆర్ఎస్కే ల ద్వారా పిఎసిఎస్ ల ద్వారా అధికంగా ఎరువులు సప్లై చేసామన్న విషయాన్ని గ్రహించి మాట్లాడితే మాట్లాడితే మాజీ సీఎం జగన్ కు గౌరవం దక్కేది అని అన్నారు. పంట నష్టం వస్తే సీజన్ లోపే ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం ఇప్పించడం జరిగిందని మాట్లాడుతున్నారు ఈ రోజు క్రాప్ ఇన్సూరెన్స్ విషయంలో ఇన్ని అస్తవ్యస్తమైనటువంటి పరిస్థితులు వచ్చాయంటే మీరు తీసుకున్నటువంటి నిర్ణయాలే కారణం. అన్నదాత సుఖీభవ పథకానికి 7 లక్షల మందిని తగ్గించాం అని అంటున్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నదా సుఖీభవ ద్వారా నగదును అందచేశాం. మిగిలిన వారికి తిరిగి ఇచ్చేందుకు ప్రక్రియ కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి రాని కౌలు రైతులు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం 20 వేలు అందచేస్తుదన్న విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు. లాస్ట్ లో 2019 తరువాత ఏ ఒక్క సంవత్సరానికి రభి కి ఇన్స్యూరెన్స్ ఇవ్వలేదు . 2022 -23 ఖరీఫ్ తరువాత ఖరీఫ్ కి ప్రీమియం కట్టకుండా ఎగనామం పెట్టి రైతులని జగన్ మోసం చేశాడు.

రాష్ట్రంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా తరలిస్తున్న యూరియాను కట్టడి చేసి, నిందితులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేస్తున్నామని... ఆయా చిత్రాలను తన సొంత పత్రికలో వేసుకొని ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేయడం విచిత్రంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు పారదర్శకంగా ఎరువులు పంపిణీ జరిగేలా చర్యలు చేపడుతుంటే అబద్ధపు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవడం జగన్ వంకర బుద్ధికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు నిన్న చేపట్టిన అన్నదాత పోరులో రైతులే లేరని, రైతులు జగన్ ను, వైసీపీ ని మర్చిపోయారని అన్నారు. గత ప్రభత్వంలో ప్రజాస్వామ్యం ఎక్కడుందని, ఎవరైనా ఏ విషయంపైనా ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు బనాయించి జైల్లో వేయడం, లేదా విచక్షణారహితంగా దాడులు చేయడం ఆ కారణంచే ఎవరు బయటకు వచ్చి వారి గొంతును వినిపించుకునే వారు కాదని, నేడు స్వేచ్ఛగా ప్రజలు జీవిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు తూచా తప్పకుండా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వ పాలనను చూసి తట్టుకోలేక కుళ్లి కుళ్లి ఏడుస్తున్న జగన్ హంద్రీ-నీవా కాలువలో దూకితే వైపీపీ కి మోక్షం లభిస్తుందని అన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖ ఆర్ జె డి కస్తూరి చేతులమీదుగా ఎన్ యు జె జీవిత సాఫల్య పురస్కారం పొందిన వరదా నాగేశ్వరరావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

విజయవాడలో హెూటల్ ఐలాపురం శ్రీరామ ఫంక్షన్ హాలులో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సమా వేశాలు సంఘ అధ్యక్షుడు సురేష్ శర్మ అధ్యక్షతన సీనియర్ జర్నలిస్టు మరియు వివిధ రంగాల్లో సామాజిక సేవ చేస్తున్నందుకుగాను ఎన్ యు జె జీవిత సాఫల్య పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆర్ జె డి కస్తూరి తెల్లా చేతులమీదుగా సన్మానం పొందడం జరిగింది.

హెూటల్ ఐలాపురం శ్రీరామ ఫంక్షన్ ప్యాలెస్ లో జరిగిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సమా వేశాలు సంఘ అధ్యక్షుడు సురేష్ శర్మ అధ్యక్షతన రెండు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాల్లో 18 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. ముగింపు సమావేశాలకు ఆమె ముఖ్య అతిథిగా కస్తూరి తెల్లా పాల్గొని ప్రసంగించారు. సమాచార శాఖ అధి కారిణి గా ఇంకా పది సంవత్సరాల సర్వీస్ ఉందని, జర్నలిస్టులతో కలిసి పనిచేసే సదావకాశంగా భావిస్తానన్నారు. జర్నలిస్టుల సంక్షేమా నికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఆ శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అందజేయాలనే సంకల్పంతో ఉన్నారన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నేషనల్ మీడియా ప్రతినిధులను ఆమె చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఎన్ యు జె (ఇండియా) అధ్యక్షులు సురేష్ శర్మ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎన్ యు జె (ఇండియా) నిరంతర పోరాటం చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో విస్తరించిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) పాత్రికేయులకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ




స్థాయిలో సీనియర్ జర్నలిస్టులు, వివిధ రంగాల్లో సామాజిక సేవ చేస్తున్న ప్రముఖులకు ఎన్ యు జె జీవిత సాఫల్య పురస్కారాలు అందజేయడం జరిగింది. పురస్కారాలు అందు కున్న వారిలో కోసూరి మాధవ కృష్ణ, తోట భవన్నారాయణ, సమ్మెట్ నాగమల్లేశ్వరరావు, డాక్టర్ సిహెచ్ దుర్గానాథ్, తాడి రంగారావు, పెద్ది రాజులు, పారిశ్రామికవేత్త అశ్విన్, బాలగంగాధర్ తిలక్, శివ కేశవరావు, పాలవెల్లి మధు, సారంగపాణి అయ్యంగార్, జీవి రాజగోపాలరావు, చలసాని ఆంజనేయులు, వరద నాగేశ్వరరావు, సాయిబాబు తదితరులు ఉన్నారు. పలువురు మహిళా జర్నలిస్టుల ఉత్తమ సేవలకు గాను గౌరవ పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఎన్ యు జె (ఇండియా) అధ్యక్షులు సురేష్ శర్మ పెన్ సంఘ నేతలు, బడే ప్రభాకర్, సింహాద్రి కృష్ణ ప్రసాద్, గరికి పాటి శివ, బద్దం సుమలత, కృష్ణాజిల్లా అధ్యక్షులు గడ్డిపాటి సుధీర్, అప్పికట్ల శ్రీనివాస్, బీడీ ఆర్ ప్రసాద్, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, అన్నం శివరామకృష్ణ తదితరులు ఉన్నారు.

## బ్లూమ్‌బర్గ్ మేయర్స్ చాలెంజ్ 2025 లో జివిఎంసి. - జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్.

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ బ్లూమ్‌బర్గ్ మేయర్స్ చాలెంజ్ 2025 లో ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 50 ఫైనలిస్ట్ నగరాలలో ఒకటిగా నిలిచిందని, పట్టణ సమస్యలకు వినూత్నమైన పరిష్కారాలు కనుగొనడంలో అంతర్జాతీయ గుర్తింపుగా ఈ గౌరవం లభించిందని,ఈ కార్యక్రమంలో భాగంగా, జివిఎంసి వైజాగ్%-%ప్రజాముఖి అర్బన్ లివింగ్ ల్యాబ్ మోడల్‌ను పరీక్షిస్తూ, వార్డు 19 లో శివ గణేష్ నగర్‌లో వాతావరణ స్థితిస్థాపకతను బలోపేతం చేయడానికి ప్రజల ఆలోచనలు, సూచనలను ఆహ్వానించడం అయినదని మంగళవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తన చాంబర్లో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు.

ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ "99 దేశాల నుండి 600 కంటే ఎక్కువ నగరాల మధ్య, బ్లూమ్‌బర్గ్ మేయర్స్ చాలెంజ్ 2025 ఫైనలిస్ట్‌గా విశాఖ ఎంపిక కావడం విశాఖ నగరానికి గర్వకారణమన్నారు. ఇది ప్రజా-కేంద్రీకృత మరియు వినూత్నమైన పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో జివిఎంసి కట్టుబాటును ప్రతిబింబిస్తుందన్నారు.

%ఎ-్రాఖూా% వేదిక ద్వారా ప్రజలు, సంస్థలు, సాంకేతిక నిపుణులు కలిసి కో - క్రియేషన్ పద్ధతిలో పరిష్కారాలు కనుగొనేందుకు ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. గతంలో వార్డు 41లో నిర్వహించిన కో- క్రియేటివ్ వర్క్‌షాప్‌లు చిన్నవయినప్పటికీ ప్రభావవంతమైన పరిష్కారాలను అందించాయన్నారు. ఆ అనుభవంతో, ఇప్పుడు మేము ఈ ప్రోటోటైప్‌ను వార్డు 19కి విస్తరించి, ముఖ్యంగా వరదలు, తుఫానులు, ఉష్ణ తరంగాలతో అధికంగా ప్రభావితమయ్యే మత్స్యకార కుటుంబాల సమస్యలపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు.

ప్రతి పౌరుడు ముందుకు వచ్చి తమ ఆలోచనలు, సూచనలను పంచుకోవాలని,.ప్రతి ఆలోచన విలువైనదేనని, సమిష్టి జ్ఞానం, చర్యల ద్వారా బలహీన వర్గాలను రక్షించి, మరింత బలమైన, సురక్షితమైన, స్థితిస్థాపకమైన విశాఖపట్నం నిర్మించవచ్చునని కమిషనర్ తెలిపారు .

జివిఎంసి అధికారిక వెబ్‌సైట్, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు లేదా ప్రచార పోస్టర్‌లో ఇచ్చిన కోడ్ ద్వారా ప్రజలు భాగస్వామ్యంతో ఆలోచనలను, సూచనలను పంచుకొని సహకరించాలన్నారు.సెప్టెంబర్ నెలలో వార్డు 19లో జివిఎంసి కో క్రియేటివ్ వర్క్‌షాప్‌లు నిర్వహించనుందని,.వాటిలో ప్రజలు, వార్డు సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, సాంకేతిక నిపుణులు కలిసి సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను రూపుదిద్దుతారన్నారు. సంబంధిత వివరాల కోసం స్థానిక వార్డు సచివాలయాన్ని సంప్రదించవచ్చునని, యువత, సంఘాలు, %చీ+ూ%లు, వ్యాపార, విద్యాసంస్థలు సహా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి విశాఖ భవిష్యత్తు స్థితిస్థాపకతను నిర్మించడంలో భాగస్వామ్యం కావాలని జీవీఎంసీ కోరుకుంటుందని కమిషనర్ తెలిపారు.ఈ సమావేశంలో జీవీఎంసీ ఎస్ ఆర్ యు ప్రతినిధి స్వప్న, వి- ఫుల్ ప్రాజెక్ట్ మేనేజర్ ఇమ్మానుయేల్, జూనియర్ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ఆఫీసర్ జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

## సి రాయవరంలో వినాయకుడి నిమజ్జనం సందర్భంగా అన్న సమారాధన




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

వినాయక నిమజ్జనం సందర్భంగా ఏలేశ్వరం మండలం సి.రాయవరం గ్రామంలో అన్న సమారాధన కార్యక్రమం బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుండి కూడా ఈ కార్యక్రమానికి భక్తులు హాజరై అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులందరికీ ఆలయ కమిటీ శుభాకాంక్షలు తెలిపారు

## సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారాజు పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగారాజు మాట్లాడుతూ డిసెంబర్ 6 7 తారీఖులలో రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్రానికి చెందిన అధికార ప్రతిపక్ష పార్టీలు రెండు కూడా ఎన్డీఏ ప్రభుత్వం బలపరిచిన ఉపరాష్ట్రపతి అభ్యర్థికి ఓటు వేయడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు రాష్ట్రంలో ఎన్నో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అనంతపురంలో సూపర్ సిక్స్ అనే పేరు తో సంబరాలు జరుపుకోవడం ఎంతవరకు సమంజసం అని ఎద్దేవ చేశారు. సూపర్ సిక్స్ పథకాలు పాక్షికంగానే అమలు జరుగుతున్నాయని మహిళలకు ఫ్రీ బస్సు అని పేరుతో మహిళలను మోసం చేశారు సోషల్ మీడియాలో మహిళలు కోట్లాట చూస్తూనే ఉన్నారు మహిళలకు ఇబ్బందులేకుండా బస్సులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కక్ష సాధింపు రాజకీయలు విపరీతంగా పెరిగిపోయాయని రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష కార్యకర్తలను ప్రతిపక్ష నాయకుల్ని ఇళ్లల్లో బంధించి తప్పుడు కేసులు పెడుతున్నారని బుగతా బంగారాజు ధ్వజమెత్తారు.



# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

గురువారం , 11 సెప్టెంబర్, 2025


# రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలి

## అఖిల పక్ష పార్టీలు ఆద్వర్యంలో భారీ ప్రదర్శన




ప్రజాభూమి,రామచంద్రపురం.

అఖిల పక్ష జేఏసీ ఆధ్వర్యంలో రాజగోపాల్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు అఖండ ప్రజా సమీకరణతో భారీ ప్రదర్శన జరిగింది. “అమలాపురం వద్దు - కాకినాడ ముద్దు”కలిపే వరకు పోరాటం ఆగదు అంటూ నినాదాలతో ఆపరిసరాలు మార్మోగాయి. జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బత్తుల సిద్ధూ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవిల్లి గోపాల రావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ , రామచంద్రపురం టిడిపి సీనియర్ నాయకులు ఎన్. బలరాం, జనసేన పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, రామచంద్రపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కోట శ్రీనివాస్, సిపిఐ నాయకులు పి.రాము, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు తదితరులు ఈసంధర్బంగా మాట్లాడుతూ అమలాపురం కేంద్రాని చేరుకోవిలంటే రామచంద్రపురం నుంచి 60 కి.మీ. దూరంలో ఉండటంతో ప్రజలు పరిపాలనా సేవలు, జిల్లా కేంద్రానికి వెళ్ళడం కోసం నిత్యం అవస్థలు పడుతున్నారని, గోదావరి నది కారణంగా తుఫానులు, వరదల సమయంలో రవాణా పూర్తిగా ఆగిపోతుందని తెలిపారు. 2022-23లో కాజులూరు మండలాన్ని కాకినాడ జిల్లాలో పోరాట ఫలితంగా కలిపారని, గత ప్రభుత్వం రామచంద్రపురం, గంగవరం మండలాలను కోనసీమలో చేర్చడం ఘోర పరిపాలనా తప్పిదమని ఖండించారు. ఇప్పటికే మున్సిపాలిటీ, మండల పరిషత్‌లు, సర్పంచులు ఏకగ్రీవంగా కాకినాడలో విలీనం చేయాలని తీర్మానాలు చేసి కలెక్టర్లకు సమర్పించారని గుర్తు చేశారు.ముందుగా రాజు గోపాల్ సెంటర్ నందుగల కోట దగ్గర నుంచి ఆర్డీవో ఆఫీస్ కార్యాలయం వరకు సెయింట్ అన్ గ్లోరియా విద్యాసంస్థలు, వికాస్ విద్యా సంస్థలు, మోడరన్ విద్యాసంస్థలు, నారాయణ విద్యాసంస్థలు, శ్రీ చైతన్య విద్యా సంస్థలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, సిద్ధార్థ ఐ.టి.ఐ కాలేజీ, రవిచంద్ర పారామెడికల్ కాలేజీ, శ్రీ రామ ఆదిత్య నర్సింగ్ కాలేజీ, తదితర విద్యాసంస్థలు నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చారు. ఆర్డీవో కార్యాలయం ఏ.వో కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ నాయకురాలు శారద, కౌన్సిలర్లు అంకం శ్రీను, పి. మధు, రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమ శంకరం, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బుంగ రాజు, పీ.వై.ఎల్ నాయకులు వానపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలాపురం పార్లమెంటరీ బీసీ సంఘం కన్వీనర్ కె. రాంపండు,బిజెపి నాయకులు కె.హరిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు చందమామ వాసు, శిరిగినీడి దుర్గాప్రసాద్, జమతే ఇస్లాం హిందు అధ్యక్షులు ఫరీద్ అహ్మద్, రామచంద్రపురం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సత్తిబాబు, బీఎస్పీ పట్టణ అధ్యక్షులు ఆలీ, ఎమ్మార్పీఎస్ నాయకులు కె.సురేష్, మందపల్లి చిట్టిబాబు, ఆర్టీసీ యునైటెడ్ వర్కర్స్ యూనియన్ రాజు , పి.డి.ఎస్.యు డివిజన్ అధ్యక్షులు కరుపోతు నవీన్, ఐఎఫ్టియు నాయకులు చింతా రాజారెడ్డి, కొట్టు శివ, ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ దుర్గాప్రసాద్, మైనార్టీ నాయకులు జుల్ఫి, షేక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వసంతవాడలో తడి-పొడి చెత్త పై అవగాహనా కార్యక్రమం
### పాల్గొన్న మండల అధికారులు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి



ఆత్రేయపురం-బుధవారం ఉదయం డిఎల్డిఓ (డివిజనల్ డవలప్ మెంట్ అధికారి), టి.రాజేశ్వరరావు, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ వసంతవాడ గ్రామములో పర్యటించారు. ఈ సందర్బంగా గ్రామ ప్రజలకు తడి-పొడి చెత్తను వేరు చేయడం, సక్రమంగా నిర్వహించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఇంటి స్థాయిలోనే చెత్త వర్గీకరణ చేయడం వలన గ్రామం శుభ్రంగా, ఆరోగ్యంగా మారుతుందని, పరిశుభ్రతలో ప్రతి ఒక్కరి బాధ్యత అవసరమని వివరించారు. అలాగే గ్రామ అభివృద్ధిలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ స్వామిత్వ భావనతో ముందుకు వస్తేనే శాశ్వత పరిశుభ్రత సాధ్యమవుతుందని తెలిపారు. ఈ పర్యటన ద్వారా గ్రామస్తులలో అవగాహన పెంచి, పరిశుభ్రతపై చైతన్యం కలిగించారు. అదే విధంగా వసంతవాడ గ్రామములో జరుగుచున్న స్వమిత్వ సర్వేను పరిశీలించి పంచాయితీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బందికి తగు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమములో వసంతవాడ గ్రామ సర్పంచ్ గాదిరాజు రామకృష్ణం రాజు, పంచాయితీ కార్యదర్శి, ఎ.హరికృష్ణా రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ర్యాలిలో యూరియా నిల్వలు పరిశీలించిన అధికారులు
### అందుబాటులో 120 బస్తాలు (6టన్నులు) యూరియా ఉన్నట్లు వెల్లడి.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం - ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వైస్సార్సీపీ పార్టీ యూరియా పై చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ ఆర్ డి. రామచంద్రమూర్తి, అగ్రికల్చర్ ఆఫీసర్ కె. భార్గవ్ మహేష్ ఆధ్వర్యంలో ర్యాలి గ్రామ పంచాయతీ లో సమావేశం నిర్వహించి, రైతులు వద్దనుండి సమాచారం తెలుసుకొన్నారు. అనంతరం కోపరేటివ్ బ్యాంకులో గల యూరియా నిల్వలను పరిశీలించగా, 120 బస్తాలు (6టన్నులు) ఉండగా, మరో 220 బస్తాలు (10 టన్నులు) కి ఇండెంట్ పెట్టినట్టు తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బంది పడే అవకాశం లేదన్నారు. అదేవిధంగా కొత్తపేట నియోజకవర్గంలో యూరియా నిల్వలు ఉన్నాయని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనందరావు స్వయంగా తనిఖీలు చేసి మరీ రుజువు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ మెంబెర్ పాలింగి రవిచంద్ర, గార్లపాటి గోపాలకృష్ణ మూర్తి, రైతులు, సచివాలయ అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్. శిరీషా పాల్గొన్నారు.

## భీమేశ్వరుని సన్నిధిలో కోనసీమ జిల్లా కలెక్టర్ దంపతులు
### ఆలయ మర్యాదలతో స్వాగతం సత్కారాలు




ప్రజాభూమి ,రామచంద్రపురం.

దక్షిణ కాశీగా విరాజల్లుతున్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈమేరకు బుధవారం వీరికి ఆలయ సహ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారిని అల్లు వెంకట దుర్గ భవాని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు. వీరి వెంట సత్యం ఫౌండేషన్ అధినేత, మంత్రి సుభాష్ తండ్రి సత్యం, రామచంద్రపురం డివిజన్ ఆర్డిఓ దేవరకొండ.అఖిల ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ , జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు , పెంకే సాంబశివరావు తదితరులు ఉన్నారు.

## ఎరువుల నిల్వలపై రైతులకు అవగాహన సదస్సులు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - రావులపాలెం మండలంలో యూరియా ఎరువుల నిల్వలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం రావులపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల ప్రత్యేక అధికారి, ఆలమూరు ఎడిఇ సిహెచ్ కె వి చౌదరి మాట్లాడుతూ మండల పరిధిలో 4570 ఎకరాలలో వరి సాగు చేస్తున్నారన్నారు. అందుకు 698 మెట్రిక్ టన్నుల యూరియా కావాల్సి ఉందని ఇప్పటికే 668 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ అందిస్తుందని రైతులెవరూ లేనిపోని అపోహలకు గురికావద్దన్నారు. అలాగే అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవలసిన అవసరం కూడా లేదన్నారు. ఎవరికి ఎప్పుడు కావల్సినా ఎరువులు సిద్ధంగా ఉన్నాయని మండల పరిధిలో 16 రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారణి ఎస్. లావణ్య, డిప్యూటీ తాసిల్దార్ ఎన్.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్, సచివాలయ ఆర్టికల్చర్ అసిస్టెంట్ కొత్తపల్లి సత్య కళ్యాణి, రైతులు పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
### ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి



రావులపాలెం - రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం శెట్టిబలిజ రామాలయం వద్ద ప్రభుత్వం నూతనంగా రేషన్ లబ్ధిదారులకు అందిస్తున్న స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలువురికి స్మార్ట్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1.46 కోట్ల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని, ఒక్క కొత్తపేట నియోజకవర్గంలోనే 92,151 మందికి ఈ స్మార్ట్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రావులపాలెం మండలంలో 26,739 మందికి, ఆత్రేయపురం మండలంలో 21,306 మందికి, కొత్తపేట మండలంలో 23,888 మందికి, ఆలమూరు మండలంలో 20,056 మందికి ఈ స్మార్ట్ కార్డులు అందనున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ఇప్పుడు పంపిణీ చేసే ఏటీఎం కార్డు సైజులో ఉన్న కొత్త రేషన్ కార్డుల్లో క్యూఆర్ కోడ్ ఉండటం వల్ల మరింత భద్రత లభిస్తుందన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు ఈ కార్డులో ఉంటాయన్నారు. ప్రజలకు పంపిణీ చేస్తున్న స్మార్ట్ కార్డుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చిహ్నం తప్ప మరే ఇతర రాజకీయ నాయకుల ఫోటోలు లేవని వ్యాఖ్యానించారు. ఇదే గత ప్రభుత్వంలో అయితే ప్రతి దాని మీద వారి పార్టీ రంగులు పులిమి, చివరికి ప్రజల ఆస్తి అయిన టైటిల్ డీడ్లు మీద సైతం జగన్ బొమ్మలు వేసుకున్న దుస్థితి ఉండేదన్నారు. ఈ స్మార్ట్ కార్డులను సైతం పర్సులో పెట్టుకుని ఎక్కడికైనా తీసుకుని వెళ్లవచ్చని, రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా ఈ కార్డుతో రేషన్ సరుకులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సి వి ఏపీ ప్రత్యేక అధికారి బి.వి రమణ, కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, కొప్పిశెట్టి ప్రసాద్, కేతా శ్రీను, జక్కంపూడి వెంకటస్వామి, కొవ్వూరి కృష్ణారెడ్డి, పెచ్చేటి చిన్నారావు, చిన్నం శ్రీనివాసరెడ్డి, జక్కంపూడి బాలాజీ, కోట సోమేశ్, కొవ్వూరి అచ్చిరెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిప్పరాజుపాలెంలో తాటికిల్లు దగ్దం:పలువురు దాతలు సహాయం

ప్రజాభూమి,కాజులూరు.



తిప్పరాజుపాలెం శివారు దూడలగరువు ఎస్సీ కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఒక పూరి గుడిసె దగ్ధం కావడంతో ఆకుటుంబం కట్టుబట్టలతో మిగిలి నిరాశ్రయు లైయ్యారు. కాజులూరు మండలం తిప్పరాజుపాలెం దూడలు గురువు ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న గుదే బాలకృష్ణకు చెందిన తాటాకు ఇల్లు రాత్రి ఒంటిగంట ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా కుటుంబం నిరాశ్రయులయ్యారు.విషరయం తెలిసిన గ్రామ సర్పంచ్ రయాళ్ళ మాణిక్యాంబ అంజిబాబు, స్థానిక వీఆర్వో పంచాయతీ కార్యదర్శి , సంఘటనాస్థలానికి చేరుకుని పరిస్థిని గమనించారు.దీంతో సర్పంచ్ మాణిక్యాంబ అంజిబాబు వెంటనే స్పందించి నిరాశ్రయులైన ఆనా కుటుంబానికి తక్షణ సహాయంగా అలాగే ప్రభుత్వాన్ని నుంచి వచ్చిన ఏ రైసు కొంతసహాయం అయినా సరే చేస్తామని చెప్పి తక్షణసాయంగా రైసు కొంత అమౌంట్ అందజేసి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి తాము అండగా ఉంటామని అధైర్య పడవద్దు అని అంజిబాబు భరోసా ఇచ్చారు.

**పలువురు దాతలు సహాయం:** దూడల గురువులలో జరిగిన అగ్నిప్రమాదాన్ని స్థానిక సర్పంచ్ యాళ్ళ మాణిక్యంఅంజిబాబు బాధిత కుటుంబానికి జరిగిన విషయం సోషల్ మీడియాలో తెలియజేశారు.దీంతో విషయం తెలిసిన పలువురు దాతలు ఆ కుటుంబానికి తమవంతు సహాయసహకారాలు అందించారు.బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు,జనసేన పార్టీ యువ నాయనేత దేగల నాగేంద్ర ఆ కుటుంబానికి 5000రూపాయలు, కాజులూరు గ్రామానికి చెందిన టిడిపి నేత సలాది నానాజీ వంతుగా 2 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులు అందజేశారు. వీటిని బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆణిక్యంగా అంజిబాబు చేతులమీదుగా అందజేశారు.ఈసంర్బంగా ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చిన స్థానిక గ్రామ సర్పంచ్ యాళ్ళ మాణిక్యం ఆంజిబాబు ఈ సందర్భంగా దాతలనూ అభినందించారు.

## బిజెపి ఆధ్వర్యంలో సేవాపక్వాడ కార్యసాల



ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రాపురం పట్టణంలో పట్టణ బిజెపి అధ్యక్షులు దునే శ్రీనివాసు అధ్యక్షతన పట్టణ సేవాపక్వాడ కార్యసాల నిర్వహించారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మండల కమిటీ లతో వర్క్ షాప్ నిర్వహించారు.ఈ నెల 17 వ తేదీన ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవాపక్వాడ్ 2025 పక్షోత్సవాలు గురించి నిర్వహించిన ఈ వర్క్షాప్ కి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కో కన్వీనర్ సలాది శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ రానున్న ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ ద్వారా ప్రజలలో వారి జన్మదినాన్ని జరపాలని కార్యకర్తలకు సూచించారు. మోడీ ప్రవేశపెట్టిన వికసిత భారత్, ఆత్మ నిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాసు,పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి,మాజీ అధ్యక్షులు రాఘవేంద్రరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు,రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు గానాల కళ్యాణ్, సీనియర్ నాయకులు యండ్ర బుల్లబ్బులు, కుప్పెల సూర్యనారాయణ, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు గా కోణాల అంబేద్కర్
### 18 మంది సభ్యులతో కూడిన నియోజకవర్గ ఎస్సీసెల్ కమిటీ ని ప్రకటించిన అధిష్టానం.



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - కొత్తపేట నియోజకవర్గ ఎస్సీసెల్ 18 మందితో కూడిన జాబితాను పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ నియోజకవర్గ కమిటీ కి అధ్యక్షులు గా కోణాల అంబేద్కర్ ను ఎన్నిక చెయ్యగా, ప్రధాన కార్యదర్శి గా బుంగ శ్రీనివాస్ ను మిగిలిన సభ్యులను ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కోణాల అంబేద్కర్ ని పలువురు నాయకులు, అభిమానులు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతను అటు పార్టీకి, ఇటు తన సామాజిక వర్గానికి వన్నె తెచ్చేవిధంగా తనవంతు కృసి చేస్తానని చెప్పారు.

## యూరియా పేరుతో వైస్సార్సీపీ అసత్య ప్రచారాలు
### అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి



కొత్తపేట - మంగళవారం వైస్సార్సీపీ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి రైతు పోరు కార్యక్రమంలో ప్రభుత్వం పై చేసిన విమర్శలపై అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి అయన మాట్లాడుతూ, నియోజకవర్గం లో యూరియా అందుబాటులో ఉందని ఎక్కడెక్కడ ఎంత ఉంది అనేది ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వివరాలతో సహా పత్రికా ముఖంగానే అందించారన్నారు. స్వయంగా యూరియా గోడౌనులు తనిఖీ చేసి, రైతులతో మాట్లాడారన్నారు. వైసీపీ నేతలు ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గరెడ్డి కి నియోజకవర్గంలో యూరియా కనబడట్లేదని, మద్యం మాత్రమే కనపడుతుందని, అయన హయాంలో ఇసుక, మట్టి, మద్యంతోటే ఆయన పాలన అంతా నడిచింది కాబట్టి, కలలో కూడా ఆయనకి అవే కనపడుతుంటాయని ఏద్దేవా చేశారు. రైతులను ఇబ్బంది పెట్టే కార్యక్రమం చేస్తున్నారు కాబట్టే కొత్తపేట నియోజకవర్గంలో పశువులు ఎగిరి తన్నాయని జగ్గిరెడ్డి వ్యాఖ్యనించారాని, ప్రమాదంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తో సహా పలువురు టిడిపి నేతలు భగవంతుని దయవల్ల బయటపడ్డారని, వారికి ఏమీ జరగలేదనే బెంగ, చిర్ల వారు బయటపెట్టుకున్నట్టుందని విమర్శించారు. 200 రూపాయలు ఉండాల్సిన యూరియా బస్తా ఈరోజు 400 నుంచి 600 మధ్యలో కొనాల్సి వస్తుందని అంటున్న వైసీపీ వారి ప్రచారం సత్య దూరమని, అసత్య ప్రచారంలో చిర్ల దిట్టని మరోసారి నిరూపించుకున్నారన్నారు. యూరియా బస్తా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతులు కొనుగోలు చేస్తున్నారన్నారు. బీసీల ప్రయోజనాలకు టిడిపి ఎప్పుడు కట్టుబడి ఉంటుందని, బీసీల తోక కత్తిరిస్తాను, రైతులను బొక్కలో తోస్తాను అనేది మీ ఫేక్ ప్రచారంలో భాగమేనని, కూటమి ప్రభుత్వానికి రైతులు నుండి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారన్నారు. వైసీపీ ర్యాలీకి ప్రజాస్వామ్యబద్ధంగా పోలీసులు సహకరించారని గతంలో జగన్ ప్రభుత్వం అడుగడుగునా ఆంక్షలు విధించి, గృహనిర్బంధాలతో టిడిపి నాయకులను వేధించిన సంగతి ప్రజలందరికీ గుర్తుందని తెలిపారు. లిక్కర్ స్కామ్ పై దర్యాప్తు జరపాలని, మద్యం అక్రమ అమ్మకాలకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో కొత్తపేట నియోజవర్గాలలో చోటు చేసుకున్న అవినీతిపై ప్రభుత్వం విచారణ చేయాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొత్తపేట నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో అక్రమ మద్యం ఏరులై పారిందని, అప్పటి పాలకుల ఆధ్వర్యంలో లిక్కర్ సిండికేట్ నాసిరకం మద్యం అమ్మకాలతో ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుందని, జిల్లాలో పలు నియోజకవర్గాల్లో అక్రమ మద్యాన్ని వరదలా పారించిందని, సిట్ దర్యాప్తులో గతంలో ఇక్కడ జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేయాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశం లో కొత్తపేట మండల టీడీపీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, కొత్తపేట మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కదలి భీమేశ్వర రావు, కొత్తపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు పల్లి ఏసు పాల్గొన్నారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677